రౌడీ షీటర్లు సత్ప్రవర్తన కలిగి ఉండాలి : సీఐ

నవతెలంగాణ-పర్వతగిరి

రౌడీ షీటర్లు సత్ప్రవర్తనతో ఉండాలని, లేకుంటేకఠిన చర్యలు తప్పవని పర్వతగిరి సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ హెచ్చరించారు. సర్కిల్ పరిధిలోని పర్వతగిరి, సంగెం, అయినవోలు పోలీస్ స్టేషన్లల పరిధిలోని రౌడీ షీటర్లు, డెకాయిట్లు, సివియర్ క్రిమినల్ కేసులో ఉన్న ముద్దాయిలను పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇక నుంచి రౌడీ షీటర్లు సత్ప్రవర్తన కల్గి ఉండాలని హెచ్చరించారు. అసాంఘిక కార్యక్రమాల్లో గాని, శాంతిభద్రతలకు భంగం కల్గిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. రౌడీ షీటర్లు అల్లర్లు, అలజడులకు పాల్పడినా, చెడు నడత కలిగిన రౌడీ షీటర్లపై పోలీసు నిఘా ఉంటుందన్నారు. రౌడీ షీటర్లుగా నమోదైన ప్రతి ఒక్కరూ సంబంధిత స్టేషన్లలో సంతకాలు చేస్తూ ఉండాలన్నారు. బయట ప్రాంతాలకు వెళ్లే సమయంలో స్టేషన్ అధికారి అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. సెటిల్మెంట్లు, భూదందాలు, అనవసరమైన పంచాయతీలకు వెళ్లకూడదని హెచ్చరించారు. రౌడీ షీటర్ల కదలికలపై ఏదైనా అనుమానం వస్తే వెంటనే అదుపులోకి తీసుకుని బైండోవర్ చేస్తామని తెలిపారు. సత్ప్రవర్తన కలిగిన రౌడీ షీటర్లు ఏలాంటి కేసులు కాకుండా ఉంటే రౌడీషీట్ తీసివేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పర్వతగిరి ఎస్సై వెంకన్న, సంగెం ఎస్సై నరేష్, ఐనవోలు ఎస్సై శ్రీనివాస్,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మాతా శిశువులకు సంరక్షణ కల్పించాలి

-మాతా శిశు సంరక్షణ ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ పద్మశ్రీ

నవతెలంగాణ-ఖానాపురం

మాత శిశు సంరక్షణ కార్యక్రమంలో భాగంగా గర్భిణులు సురక్షితంగా ప్రసవించేలా తగు చర్యలు చేపట్టి మాతా శిశువులకు సంరక్షణ కల్పించాలని మాతా శిశు సంరక్షణ ప్రోగ్రాం అధికారి డాక్టర్ పద్మశ్రీ అన్నారు. ఈ సందర్భంగా వారు మండలంలోని ప్రాథమిక వైద్యశాలలో శుక్రవారం నిర్వహించిన మాతా శిశు సంరక్షణ కార్య క్రమంలో పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ.. మండలంలో పని చేస్తున్న ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు గర్భిణులకు అవగాహన కల్పించడంతో పాటు వారిని ప్రభుత్వ వైద్యశాలలో ప్రసవించేలా అవగాహన కల్పించాలన్నారు. ఆరోగ్య సమస్యలు ఎదుర్కొనే గర్భిణులను వైద్యాధికారులకు చూపించి పరీక్షలు నిర్వహించాలని సూచించారు. అనంతరం కార్యాలయంలో నిర్వహించే రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అరుణ్ కుమార్ ,హెల్త్ సూపర్వైజర్ దేవిక, ఏఎన్ఎంలు జ్యోతి ,రమ్య, హెల్త్ అసిస్టెంట్, భాస్కర్, రాంప్రసాద్ రెడ్డి, తదితర ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు పాల్గొన్నారు.



కేంద్ర బడ్జెట్లో తెలంగాణ అభివద్ధికి..

రూ.50వేల కోట్లు కేటాయించాలి

- ఎంసీపీఐ(యు) ఆధ్వర్యంలో నిరసన

నవతెలంగాణ-సంగెం

కేంద్ర బడ్జెట్లో తెలంగాణ అభివద్ధి కోసం నిధులు కేటాయించకుండా వివక్షత పాటించడం ఆందోళనకరమని, తక్షణమే రాష్ట్రానికి విభజన హామీలు అమలు చేయాలని, కనీసం రూ.50వేల కోట్లు కేటాయించాలని ఎంసిపిఐ(యు) మండల కార్యదర్శి మహమ్మద్ ఇస్మాయిల్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఎంసిపిఐ(యు) మండల కమిటీ ఆధ్వర్యంలో కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు నిధులు కేటాయించకపోవడానికి నిరసిస్తూ మండల కేంద్రంలోని అంబేద్కర్ బొమ్మ వద్ద ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఎండీ ఇస్మాయిల్ మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ మోడీ ప్రభుత్వం తెలంగాణ సమాజాన్ని అవమానపరిచిందనేందుకు కేంద్ర బడ్జెట్ తార్కాణమని, అధికారాన్ని కాపాడుకునేందుకు కార్పొరేట్ శక్తులకు దేశ సంపదను కట్టబెట్టేందుకు మాత్రమే కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టినట్లు కనబడుతున్నదని ఆరోపించారు. తెలంగాణ ప్రజలు గతం కంటే మెరుగైన స్థితిలో ఎనిమిది ఎంపీలను గెలిపించి బిజెపికి బలాన్ని చేకూర్చిన కనీస కనికరం కూడా చూపించకుండా కనీస కేటాయింపులు చేపట్టకపోవడం ఆందోళనకరమన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి కనీసం రూ.50వేల కోట్లను కేటాయించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు గోనె రామచందర్, సోమిడి రవి, అశోక్ పాల్గొన్నారు.



అంతరాలు లేని సమాజ నిర్మాణమే ధ్యేయం

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు

నెక్కొండలో ఆ పార్టీ రాజకీయ శిక్షణా తరగతులు ప్రారంభం

నవతెలంగాణ-నెక్కొండ

అంతరాలు లేని సమాజ నిర్మాణమే సీపీఐ ధ్యేయం అని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాస రావు అన్నారు. శుక్రవారం నర్సంపేట నియోజకవర్గ సీపీఐ రాజకీయ, సైద్ధాంతిక శిక్షణా తరగతులు నెక్కొండ మండల కేంద్రంలో ప్రారంభమయ్యాయి. ఈ శిక్షణా తరగతుల ప్రారంభ కార్యక్రమం మండల కార్యదర్శి కందిక చెన్న కేశవులు అధ్యక్షతన చేపట్టగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు తక్కలపల్లి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రస్తుత పెట్టుబడిదారీ దోపిడీ వ్యవస్థలో పేదలు, ధనికుల మధ్య తారతమ్యం పెరుగుతూ పోతున్నదని, అయినా పాలకులు పేదల అభివద్ధిని విస్మరించి కార్పొరేట్, పెట్టుబడిదారీ శక్తుల కోసమే పని చేస్తున్నారని అన్నారు. ఒకే దేశంలో ఒకేసారి స్వాతంత్ర్యం వచ్చిన ప్రజల మధ్య రోజూవారి ఆదాయం వ్యత్యాసం వేల రెట్లు ఎక్కువగా ఉందని, ఇది ప్రజాస్వామ్య వ్యవస్థకు మంచిది కాదన్నారు.రానున్న రోజులలో పార్టీ బలోపేతానికి సీపీఐ, ప్రజాసంఘాల నాయకులు కషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ వరంగల్ జిల్లా కార్యదర్శి మేకల రవి, రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్, జిల్లా సహాయ కార్యదర్శి షేక్ బాష్ మిషా, జిల్లా కార్యవర్గ సభ్యులు అక్కపెల్లి రమేష్, బుస్సా రవీందర్, జిల్లా సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



బ్యాంకులో రైతుల బారులు

నవతెలంగాణ-పర్వతగిరి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల రైతుల సంక్షేమం కోసం లక్ష రూపాయల వరకు వున్న రైతులకు రుణమాఫీ చేసింది. ఈ క్రమంలో వర్ధన్నపేట పట్టణంలోని ఎస్బిఐలో కొంతమంది లక్ష రూపాయలలోపు రుణం ఉన్నవారికి కూడా రుణమాఫీ జాబితాలో తమ పేరు లేక పోవడంతో బారులు తీరారు. దీంతో వారు ఏమీ చేయాలో దిక్కు తోచని స్థితిలో వుండి తీరని ఆవేదన చెందుతున్నారు. రుణమాఫీ కానివారు సంబంధిత బ్యాంకుల్లో ఫిర్యాదు చేయాలని వ్యవసాయ శాఖ అధికారులు, ప్రభుత్వం సూచనల మేరకు రైతులు తమ తమ వ్యవసాయ పనులను సైతం పక్కన పెట్టి బ్యాంకులకు చేరారు. దీంతో రైతులు బారులుగా వుండటం బ్యాంకుల్లో రోజువారీ పనులకు వెళ్లే ఖాతాదారులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వం కొంత సమయం నిర్ణయించి చివరి తేదీలను ఖరారు చేసి రైతులకు ఇబ్బందులు ఎదురవ్వకుండా ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



క్యాంటీన్ మరమ్మత్తు పనులు పూర్తి చేయాలి

జిడబ్ల్యూఎంసీ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే

నవతెలంగాణ-వరంగల్

క్యాంటీన్ మరమ్మతు పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిడబ్ల్యూఎంసీ కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖడే ఆదేశించారు. శనివారం వరంగల్ మహా నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయ ప్రాంగణంలో కొనసాగుతున్న క్యాంటీన్ మరమత్తు పనులను కమిషనర్ పరిశీలించి, ఇంకా చేయాల్సిన పెయింటింగ్ తదితర పనులను వేగవంతంగా పూర్తి చేసి నిర్వహణకు అందు బాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. కమిషనర్ వెంట ఇన్‌చార్జి అదనపు కమిషనర్ కష్ణారెడ్డి, సీఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, టీపీఆర్ఓ కోల రాజేష్, మెప్మా టీఎంసీ రమేష్, అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీకాంత్ ఉన్నారు.



కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా

33వసారి రక్తదానం చేసిన ఉపాధ్యాయులు

నవతెలంగాణ-ములుగు

కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా శుక్రవారం జిల్లా కలెక్టర్ ములుగు ఆధ్వర్యంలో ఎంపీడీవో ములుగు మీటింగ్ హాల్లో నిర్వహించిన రక్తదాన శిబిరంలో కొత్తపల్లి పోషన్న ఉపాధ్యాయులు (స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీష్ జెడ్పీహెచ్ఎస్ రాజుపేట, మండలం మంగపేట) 33వ సారి రక్తదానం చేశారు. తల సేమియా పిల్లల కోసం నిర్వహించిన ఈ రక్తదాన శిబిరంలో స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేశారు. ఆయనతో పాటు రక్తదానం చేసినఉపాధ్యాయులు నల్ల రాజిరెడ్డి, గొల్ల కుమార్, సుంకరి సందీప్, పోతు రాజ శేఖర్ కృతజ్ఞతలు తెలిపారు. రక్తదానం చేసినందుకు ఎంపీడీవో, జెడ్పి సీఈఓ ములుగు, ములుగు లయన్స్ క్లబ్ మెంబర్స్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ములుగు సభ్యులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సహజర ఉపాధ్యాయ బందం అభినందనలు, కతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా రక్తదానం చేసిన ఉపాధ్యాయులను ఎంపీడీవో రామకృష్ణ సర్టిఫికెట్ అందించి అభినందించారు.



అంతా ఆగమాగం..!

సహకార సంఘం సభ్యుల తిప్పలు వర్ణనాతీతం

రైతులన్నల గోస పట్టించుకునేవారే లేరా..?

పెద్ద దిక్కు లేని సొసైటీ

ఇబ్బందులు పట్టించుకోని సీఈవో

నవతెలంగాణ-గీసుకొండ



సహకార సంఘ భవనంలో గోదాములకు ఎరువుల కోసం వచ్చే రైతన్నలకు తిప్పలు తప్పడం లేదు. సహకార సంఘ భవనం ఆవరణ అంతా ఆగమాగం, గందరగోళంగా తయారైంది. దీన్ని పట్టించుకునే నాధుడే కరువయ్యాడని అక్కడకు వచ్చే రైతులు తీవ్ర విస్మయం వ్యక్తం చేస్తున్నారు. అయితే పట్టించుకోవాల్సిన చైర్మెన్ సొసైటీకి లేకపోవడంతో ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్నచందంలా తయారైంది మండలంలోని ఊకల్ క్రాస్ వద్ద గల సహకారం సంఘం కార్యాలయం పరిస్థితి. ఇక్కడకు గీసుగొండ, సంగెం మండలాలకు చెందిన రైతులు ఎరువుల కోసం నిత్యం వస్తుంటారు. కానీ ఇక్కడ సౌకర్యాలు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభం కావడంతో ఎరువుల బస్తాలు తీసుకెళ్లేందుకు రైతులు వాహనాలు తీసుకవస్తున్నారు. దీంతో సహకార సంఘం ఆవరణ మొత్తం వర్షానికి బురదమయమవడంతో వాహనాలు బురదలో దిగబడిపోతున్నాయి. దీంతో రైతులు తీవ్ర అవస్తలు పడుతున్నారు. ఒక్క రైతుకు సంబంధించిన వాహనం దిగబడితే ఆ రోజు మొత్తం ఇతర రైతులు ఎరువులు తీసుకెళ్లలేని పరిస్థితి నెలకొంది.

నిధులున్నా..సౌకర్యాల కల్పన శూన్యం

సంఘ సభ్యుల మూల ధన నిల్వల నుంచి సంఘానికి సంబంధించిన ఖాళీ స్థలానికి ప్రహరి గోడ నిర్మాణం కోసం దాదాపు రూ.అరకోటి వృథా చేశారు. కానీ కార్యాలయ ఆవరణలో మాత్రం ఎలాంటి వసతులు కల్పించకపోవడంతో రైతులు సంఘం బాధ్యులపై తీవ్ర విమర్శలు చేస్తున్నారు. గతంలో సంఘ కార్యాలయ ఆవరణంలో వే బ్రిడ్జి ఏర్పాటు చేశారు. కానీ సరైన ప్రమాణాలతో వే బ్రిడ్జిని నిర్మించకపోవడంతో కాంటా కోసం వచ్చిన వాహనాలు ఎక్కి దిగే క్రమంలో వాహనాలు తగిలి కాంపౌండ్ కూడా కూలిపోయింది. అయినప్పటికీ వే బ్రిడ్జిని మరమ్మత్తులు చేయించకుండా కూలిన కాంపౌండ్ తిరిగి నిర్మించకుండా తాత్కాలికంగా కట్టెలు, పరదాలతో కప్పి సంఘం బాధ్యులు చేతులు దులుపుకుంటున్నారని సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పట్టించుకోని సీఈవో

సహకార సంఘంలోకి ఎరువులను కొనుగోలు చేసేందుకు వచ్చిన రైతులు ఇబ్బంది పడుతున్నప్పటికీ సీఈఓ చూసీచూడనట్టు వెళ్లిపోతున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సహకార సంఘ ఆవరణలో ఉన్న గోదాములు కిరాయికి తీసుకున్న వారి వాహనాలు కూడా దిగబడి వారు కూడా ఇబ్బందులు పడుతున్నారు. సంఘానికి చైర్మన్ లేకపోవడంతోనే సీఈవో పెత్తనం నడుస్తుందని సంఘం సభ్యులు బాహాటంగా చర్చించుకోవడం గమనార్హం. సీఈవో పర్యవేక్షణ లోపం, నిర్లక్ష్యం చూస్తే కార్యాలయ పరిస్థితిని చూస్తే అర్థమవుతుంది.

చైర్మన్ లేకపోవడమే ప్రధాన సమస్య

సహకార సంఘ సభ్యులైన రైతుల బాగోగులు చూసే పెద్ద దిక్కు లేకపోవడం గమనార్హం. సంఘ చైర్మన్ లేకపోవడంతో రైతుల గోడు పట్టించుకునే నాధుడే కరువయ్యాడు. ఇందుకు ముందున్న చైర్మన్‌కు అవిశ్వాస నోటీసులు జారీ చేసి కాంగ్రెస్ పార్టీ వారి బలాన్ని నెగ్గించుకున్నారు. కానీ నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు కొత్త చైర్మన్ నియమించకపోవడంతో రైతుల పాలిట శాపంగా మారింది.

రైతులు ఇబ్బంది పడుతున్నారు

బొత్త సదానందం (సంఘం సభ్యుడు, మనుగొండ గ్రామం)



సొసైటీలో ఎరువుల బస్తాలు తక్కువ ధరకు వస్తాయని ఇక్కడకు వస్తున్నాం. కానీ తీరా ఇక్కడికి వచ్చి బస్తాలు తీసుకొని ఇంటికి పోవడానికి నరకం చూస్తున్నాం. సొసైటీ అవరణం మొత్తం బురద మయమై ఎరువుల బస్తాలు తీసుకుపోవడానికి తీసుకు వచ్చే ఆటోలు, ఎడ్ల బండ్లు, ట్రాక్టర్లు దిగబడి రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇప్పటికైన రైతులకు ఇబ్బందులు లేకుండా ఆవరణలో సీసీ ఏర్పాటు చేయాలి.

నా పెత్తనం ఏమీలేదు : ఉప్పల రమేష్ (సీఈవో)

నేను ఒక ఉద్యోగిని. నా పని నేను చేసుకుంటూ పోతున్నాను. వర్షాల కారణంగా అవరణంలో నీళ్లు నిలబడి ఉండతో బురదలో వాహనాలు దిగబడుతున్నాయి. ఈ విషయాన్ని డీసీవో దృష్టికి తీసుకెళ్లాం. ఆయన స్పందించి ఏఈతో ఎస్టిమేషన్ వేయించాం. త్వరలో కొత్త చైర్మన్ ఛార్జ్ తీసుకున్నాక పనులు మొదలు పెడతాం. ఎమ్మెల్యే స్పందించి త్వరగా చైర్మన్‌ను నియమించాలి.

అప్పుడు పట్టాలిచ్చి.. ఇప్పుడు నోటీసులా ?

ఎంహెచ్‌నగర్ వాసులకు

నోటీసులపై మంత్రి స్పందించాలి

సీపీఐ(ఎం)కాశిబుగ్గ

ఏరియా కార్యదర్శి బషీర్

నవతెలంగాణ-కాశిబుగ్గ



21ఏండ్లుగా ఎంహెచ్ నగర్‌లో నివాస ముంటున్న గుడిసెవాసులకు మున్సిపల్ అధికారులు నోటీసులు ఇవ్వడంపై జిల్లా మంత్రి కొండా సురేఖ స్పందించి తగిన న్యాయం చేయాలని సీపీఐ(ఎం) కాశిబుగ్గ ఏరియా కమిటీ కార్యదర్శి ఎండీ బషీర్ మహ్మద్ కోరారు. మున్సిపల్ అధికారులు నోటీసులు ఇవ్వడాన్ని నిరసిస్తూ శుక్రవారం ఎంహెచ్‌నగర్ కాలనీవాసులు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మహమ్మద్ బషీర్ అహ్మద్ మాట్లాడుతూ 21ఏండ్ల క్రితం దేశాయిపేట సమీపంలోని సర్వేనెంబర్ 308లో 650 కుటుంబాలు గుడిసెలు వేసుకుని నివసిస్తున్నట్లు తెలిపారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వ హయాంలో గుడిసెలు వేసుకుని నివసిస్తున్న 650కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్ల పట్టా పంపిణీ చేసినట్లు గుర్తు చేశారు. ఇప్పుడు మళ్లీ అదే కాంగ్రెస్ ప్రభుత్వం 21ఏండ్ల తరువాత గుడిసెవాసులకు నోటీసులు జారీ చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. 2007లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం బిపిఎల్ క్రింద సర్వే నెంబర్ 308లో 60 గజాల నివాస స్థలం పట్టా ఇవ్వడంతో పార్టీ స్థలంలో పేదలు అప్పులు చేసి ఇల్లు నిర్మించుకున్నారని ఇంటి నెంబర్, కరెంటు మీటర్ తీసుకొని అప్పటినుండి క్రమం తప్పకుండా ప్రభుత్వానికి పన్నులు చెల్లిస్తున్నట్లు తెలిపారు. ఇలాంటి సమయంలో నాలుగు రోజుల క్రితం వరంగల్ మున్సిపల్ అధికారులు నోటీసులు పంపడంతో గుడిసెవాసులు ఆందోళన చెందుతున్నారని బషీర్ అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఎంహెచ్‌నగర్ వాసులకు న్యాయం చేయాలని, లేనియెడల వారికి న్యాయం జరిగే వరకూ సీపీఐ(ఎం) అండగా పోరాడుతుందని హెచ్చరించారు.కార్యక్రమంలో దూడం సంపత్, పెండ్యాల బాబు, ఎండి సాబీర్, నాగరాజు, మహేందర్, నాగుల స్వరూప, కొడూరు రజీత, సాయినాష్, జి లక్ష్మి, కాలనీ వాసులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు మాజీ ఎంపీపీ రాజీనామా

పార్టీని వీడనున్న

మరికొంత మంది ముఖ్య నాయకులు

మండలంలో రహస్య సమావేశం

నవతెలంగాణ-చెన్నారావుపేట



సర్పంచ్ ఎన్నికలు సమీపిస్తున్న వేళ బీఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్ తగిలింది, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ప్రతినిత్యం వహిస్తున్న నర్సంపేట నియోజకవర్గంలోని చెన్నారావుపట మండల కేంద్రానికి చెందిన మండల కన్వీనర్, తాజా మాజీ ఎంపీపీ కంది కష్ణారెడ్డితో పాటు మరికొందరు సీనియర్ నాయకులు బీఆర్ఎస్‌కు రాజీనామా చేసినట్లు తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో కృష్ణారెడ్డి మాట్లాడుతూ పెద్ది సుదర్శన్‌రెడ్డి గెలుపు కోసం అహర్నిశలు కషి చేసినా పార్టీలో తగిన గుర్తింపు లేదని, అటు బీఆర్ఎస్ బలహీన పడడం సుదర్శన్‌రెడ్డి పై అసంతృప్తితో పార్టీని వీడుతున్నట్లు తెలిపారు.

కాంగ్రెస్‌లో చేరేందుకు మొగ్గు.. కుదరకపోతే బీజేపీలోకి ..

బీఆర్ఎస్ పార్టీని వీడనున్న నాయకులు ప్రత్యామ్నాయంగా కాంగ్రెస్‌లోకి చేరడానికి సుముఖంగా ఉన్నట్లు తెలుస్తుంది. కుదరకపోతే బీజేపీలో చేరేందుకు ఆయనతో పాటు మరికొందరు ముఖ్య నాయకులతో నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం. రాష్ట్రంలో సర్పంచ్ ఎన్నికల సమీపిస్తున్న వేళ అన్ని పార్టీలు వ్యూహాలు ప్రతి వ్యూహాలు రచిస్తున్నాయి. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రత్యేక దష్టి సారించారు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్‌ను వీడిన కీలక నాయకులు కాంగ్రెస్‌లోకి వెళ్తారా..? కుదరకపోతే బీజేపీలోకి వెళ్తారా అనేది మండలంలో చర్చ జరుగుతుంది.

రుణమాఫీ అయిన రైతులకు కొత్త రుణాలు ఇవ్వాలి

జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్

నవతెలంగాణ-ములుగు



నెలాఖరులోగా మొదటి విడత రుణమాఫీ పొందిన రైతులకు రెన్యువల్ చేసి తిరిగి రుణాలు అందించాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో బ్యాంకర్స్, సంబంధిత అధికారులతో డీసీసీ, డీఎల్ఆర్సి సమీక్ష సమావేశం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్. నిర్వహించారు.ఈ సమావేశంలో కలెక్టర్ రుణమాఫీపై బ్యాంకులవారీగా రుణమాఫీ నిధులు విడుదల, పంట రుణాల రెన్యువల్, పీఎంఈజీపీ పిఎంఎఫ్ఎంఈ , ఎంఎస్ఎం ఈ లోన్స్ పై సమీక్షా చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మండల వ్యవసాయ అధికారులు రైతులకు సమాచారం ఇచ్చి బ్యాంకులు దగ్గరకు వెళ్లి రెన్యువల్ చేసుకునేట్లు చూడాలన్నారు. బ్యాంకర్లు వారి వద్దకు వచ్చే ఫిర్యాదిదారుల వివరాలను ప్రతిరోజు కమిటీలకు పంపాలని సూచించారు. జిల్లా స్థాయిలో రోజు వారి ఫిర్యాదుల వివరాలను సమీక్షించాలని జిల్లా వ్యవసాయ అధికారిని ఆదేశించారు. రైతు రుణమాఫీ అమలులో వెనుకంజలో ఉన్న బ్యాంకుల వారీగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఏమైనా సాంకేతిక సమస్యలు ఉంటే సంబంధిత అధికారులు, తమ దష్టికి తీసుకురావాలని కలెక్టర్ బ్యాంకర్లను ఆదేశించారు. మిగిలిన రుణమాఫీ నిధులను రైతుల సేవింగ్ అకౌంట్‌లోకి త్వరగా విడుదల చేయాలని అందుకు బ్యాంకర్లు వ్యవసాయ సహకార శాఖ అధికారులతో కలిసి సమన్వయంతో పనిచేసే వెంట వెంటనే అమలు చేయాలన్నారు.ఈ సమవేశంలో ఎల్డిఎం టి. రాజ్‌కుమార్, ఎల్డిఓ ఆర్బిఐ, ఎస్బిఐ రీజినల్ మేనేజర్, షేక్ అబ్దుల్ రహీమ్, జిల్లా వ్యవసాయ అధికారి జయచంద్ర, జీఎం డిఐసి కే రమేష్, ఎస్సీ కార్పొరేషన్ ఈడి తుల రవి, డిసిఓ సర్దార్ సింగ్, బ్రాంచ్ మేనేజర్లు పాల్గొన్నారు.

ఘనంగా మంత్రి సీతక్క కుమారుడు సూర్య జన్మదిన వేడుకలు

సూర్య పుట్టిన రోజు సందర్భంగా

రక్త దాన శిబిరం

నవతెలంగాణ-ములుగు





మండలంలోని ఇంచేర్ల ఎంఆర్ గార్డెన్‌లో రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క కుమారుడు సూర్య జన్మ దిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 60మంది రక్త దానం చేశారు. అనంతరం కేక్‌కట్ చేసి కార్యకర్తల మధ్య సంబరాల్లో పాల్గొన్న సూర్య మాట్లాడారు. ములుగు నియోజక వర్గ ప్రజల రుణం తీర్చుకోలేనిది అని మమ్ముల్ని గుండెల్లో పెట్టుకొని అన్ని విధాలుగా అండగా ఉంటామని నన్ను ఆశీర్వదించిన ప్రతిఒక్కరికీ పేరుపేరున ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలుపుతూ మీకు ఎల్లవేళలా సేవ చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్య క్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడా కుల అశోక్ తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ములుగు జిల్లా యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో..

ములుగు మండలం ఇంచర్ల ఎమ్ఆర్ ఫంక్షన్ హాల్‌లో మంత్రి సీతక్క తనయుడు యువజన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధనసరి సూర్య జన్మదిన వేడుకలు ములుగు జిల్లా యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ జన్మదిన వేడుకల్లో సూర్యకు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బాదం ప్రవీణ్, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న టీమ్ రాష్ట్ర కమిటీ సభ్యుడు అచ్చునూరి కిషన్, యువజన కాంగ్రెస్ పార్టీ ములుగు మండల అధ్యక్షుడు కుక్కల నాగరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ బండి మధు, రమేష్, వినయ్, రాంబాబు హాజరై శుభాకాంక్షలు తెలిపారు.

మూడవ హెచ్చరికకు చేరువలో గోదావరి

నవతెలంగాణ-ఏటూరునాగారం (ఐటీడీఏ)

గోదావరి క్రమీణ పెరుగుతూ ప్రమాద గంటి కలను మోగిస్తుంది. మండలంలోని రామన్నగూడెం పుష్కర ఘాట్ వద్ద శుక్రవారం సాయంత్రం ఆరు గంటల సమయానికి 15. 9 10 మీటర్లకు చేరుకొని రెండో ప్రమాద హెచ్చరికను దాటింది. దానితో అధికార యంత్రాంగం అప్ర మత్తమైంది. గ్రామాల్లో గోదావరి రెండవ ప్రమాద హెచ్చరికను టామ్ టామ్ వేయించారు. అధికారులు ప్రజలను దాటించడానికి అప్రమత్తం చేస్తున్నారు. గోదావరి వరద 17. 360కి మీటర్లకు చేరితే మూడవ ప్రమాద హెచ్చరికను అధికారులు జారీ చేయనున్నారు. లోతట్టు ప్రాంతాలైన ఓడవాడ ,మానస పెల్లి, రామన్నగూడెం, రామ్‌నగర్ గ్రామాల్లోని ప్రజలు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని వరద ప్రవాహాన్ని చూసి ఉర్లు దాటి రావాలని అధికారులు సూచిస్తున్నారు. ఎన్‌డీఆర్ఎఫ్ బందాలు లోతట్టు ప్రాంతాల ప్రజలను దాటించడానికి మరపడవలతో గోదావరి వద్ద సిద్ధంగా ఉన్నారు. కాగా అధికారులు వరద ప్రవాహాన్ని ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ ఉన్నతాధికారులకు సమాచారం అందిస్తున్నారు.



31న పాఠశాల వంట కార్మికుల చలో హైదరాబాద్

జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో వినతి

నవతెలంగాణ-ములుగు

ఈ నెల 31న పాఠశాల వంట కార్మికుల చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు బండి నరసయ్య పిలుపునిచ్చారు. ఏఐటీయూసీ అనుబంధ తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గున్నాల రాజకుమారి మాట్లాడుతూ వంట కార్మికులకు సంబంధించిన అనేకమైన సమస్యలు పెండింగ్లో ఉన్నందున అవి పరిష్కరించాలనే లక్ష్యంతో ఈనెల 31వ తేదీన చలో హైదరాబాద్ కార్యక్రమం చేపట్టినట్టు తెలిపారు. 31న పాఠశాలల్లో వంటలు చేయడం జరగదని జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలోని సూపరింటెంట్‌కు వినతిపత్రం అందించినట్టు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో వంట కార్మికులకు రూపాయలు 10,000 వేతనం అందిస్తామన్న వాగ్దానాన్ని వెంటనే అమలు చేయాలని తదితర డిమాండ్ల పరిష్కారానికిగాను చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని చేపట్టినట్టు తెలిపారు. కార్యక్రమంలో వంట కార్మిక నాయకులు ఆసరి లక్ష్మి, మాల గాని కమల, పౌర రాధ, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు బండి నరసయ్య, ఏఐటీయూసీ జిల్లా నాయకులు ముత్యాల రాజు, ఇంజన్ కొమురయ్య, మాతంగి శ్యాంసుందర్, గుంజే శ్రీనివాస్, కొక్కుల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



వాడగూడెంలో వైద్య శిబిరం

నవతెలంగాణ-మంగపేట

మండలంలోని వాడగూడెం గ్రామంలో శుక్రవారం చుంచుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు యమునా ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చిన్నపాక యమున ఆసుపత్రి సిబ్బందితో గ్రామంలోనీ ఇంటింటికి తిరుగుతూ వైద్య పరీక్షలు చేయడమేగాక జ్వరాలపై సర్వే నిర్వహించారు. శుక్రవారం ఏర్పాటు చేసిన ఈ వైద్య శిబిరంలో గ్రామంలోని 32మందిని పరీక్షించి ఆరుగురు జ్వర పీడితులను గుర్తించి వైద్యం అందించడంతో పాటు ఉచితంగా మందులను పంపిణీ చేసినట్లు యమునా తెలిపారు.కార్యక్రమంలో పీహెచ్ఎన్ రాంబాయి హెచ్ వి పద్మ , భాగ్యలక్ష్మి రమాదేవి ఆశా వర్కర్లు పాల్గొన్నారు.




మావోయిస్టులకు ఎవరూ సహకరించొద్దు

సిఐ బండారి కుమార్

నవతెలంగాణ-వెంకటాపురం

ఈ నెల 28 నుంచి ఆగస్ట్ 3వరకు మావోయిస్టు అమరవీరుల వారోత్సవాల నేపథ్యంలో వెంకటాపురం సర్కిల్ పోలీసులు అప్రమత్తమయ్యారు. అందులో భాగంగా శుక్రవారం స్థానిక పోలీసు స్టేషన్‌లో సీఐ బండారి కుమార్, ఎస్సై కె.తిరుపతిరావుతో కలసి మండలంలోని మావోయిస్టు సాను భూతిపరులతో సమావేశం ఏర్పాటు చేశారు. మావోయిస్టులకు ఎవరూ సహకరించొద్దని, అసాంఘీకకార్యక్రమాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.గ్రామాల్లో నూతన వ్యక్తులు సంచరిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్సై కె.తిరుపతి రావు గిరిజనులకు తెలిపారు. శుక్రవారం గ్రామపంచాయతీలో పరిధిలోని ఆలుభాక పంచాయతీ ముత్తారం, బోధపురం, సీతారాంపురం గ్రామాలలో సీఆర్పీఎఫ్ సిబ్బందితో కలసి తనిఖీలు నిర్వహించారు.



రోడ్లపై నాటు వేసి సీపీఐ(ఎం) నిరసన



నవతెలంగాణ-ఐనవోలు

మండలంలోని పలు గ్రామాల్లో పదిరోజుల నుండి కురుస్తున్న జల్లుల కు రోడ్లు అధ్వానంగామారి బురదగుంటలుగా ఏర్పడి ప్రజల రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నా ప్రత్యేక అధికారులు, ప్రజా ప్రతినిధులు నిర్లక్ష్యంగా వ్యవహరించడాన్ని నిరసిస్తూ సీపీఐ (ఎం) ఆధ్వర్యంలో ఐనవోలు మండల కేంద్రంలో బురద రోడ్డుపై వరి నాటువేసి ప్రజలు నిరసన వ్యక్తం చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో సీపీఐ(ఎం) పార్టీ మండల కార్యదర్శి కాడబోయిన లింగయ్య ఆధ్వర్యంలో శుక్రవారం సర్వేనిర్వహించి. రోడ్డుపై నీరు నిలుచున్నగుంతల్లో నాట్లువేయడం జరిగింది. అనంతరం లింగయ్య మాట్లాడుతూ ప్రభుత్వం పాలకవర్గాలు గ్రామాల్లో రోడ్లు డ్రైనేజీ వేయించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిందని. గత ఆరునెల క్రితం శివాజీ విగ్రహం నుండి కొండపర్తి పోయేరోడ్డు మంజూరైనప్పటికీ పని చేయించడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించారన్నారు. గతంలో కూడా రోడ్డు మంజూరైనా వేయకపోవడంతో నిధులు మళ్లించారన్నారు. ప్రస్తుత ప్రభుత్వం కూడా అధికారంలోకి వచ్చి7 నెలలు గడుస్తున్నా గ్రామాల్లో ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయని వాటి పరిష్కారానికి ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు.

ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి గ్రామాల్లో సీసీరోడ్ల నిర్మాణం , డ్రైనేజీ చేపట్టాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మడిగి నాగరాజు, గ్రామ కార్యదర్శి కొంకాల నారాయణరెడ్డి, ధికొండ ఉప్పలయ్య, బొమ్మకంటి యాకయ్య, జక్కుల నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

ఛత్రపతి సాహూ మహారాజ్150వ జయంతి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



ఛత్రపతి సాహుమహారాజు 150వ జయంతి న్యూలయోలాస్కూల్‌లో నిర్వహించారు. మొదటగా స్కూల్ కరస్పాండెంట్ తాడిశెట్టి క్రాంతి కుమార్, ప్రిన్సిపాల్ చంద్రశేఖర్‌లు అనంతరం ఉపాధ్యాయులు సాహూ చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు. అనంతరం క్రాంతికుమార్ ఛత్రపతి సాహు మహారాజు జీవిత చరిత్రను విద్యార్థులకు వివరించారు. ముఖ్యంగా సాహుమహారాజుతన సంస్థానమైన కొల్హాపూర్‌లో మొదటిసారిగా వివక్షత లేకుండా అన్ని కులాలకు సమాన వాటా కల్పించే రిజర్వేషన్లను అమలు చేశారన్నారు. రిజర్వేషన్ల సృష్టికర్తగా సాహు మహారాజు పేరును చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించదగినదన్నారు. ఈ కార్యక్రమంలో న్యూలయోలా స్కూల్ యాజమాన్యం,ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

27న ఉపాధి కార్యాలయంలో జాబ్ మేళా

నవతెలంగాణ-సుబేదారి

ఉమ్మడి వరంగల్ జిల్లాలోని నిరుద్యోగ యువకులకు ఈ నెల27న ములుగురోడ్‌లోని ప్రభుత్వ ఐటిఐ క్యాంపస్ జిల్లా ఉపాధి కల్పన కార్యాలయంలో జాబ్ మేళా నిర్వహించనున్నట్లు హనుమకొండ జిల్లా ఉపాధికల్పన అధికారి ఎం.మల్లయ్య తెలిపారు. భారత్ ఫైనాన్స్ రంగారెడ్డి జిల్లా కంపెనీలో 150 ఉద్యోగాల ఎంపికకు ఇంటర్, ఆ పైనా చదివిన 18 ఏళ్ల నుండి 28 ఏళ్లలోపు నిరుద్యోగ యువతీ, యువకులు అర్హులన్నారు. ఎంపికైన వారు వరంగల్, తెలంగాణ జిల్లాలలో పని చేయాల్సి ఉంటుందని, డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. జీతం రూ.14500లు పైనా పొందుతారన్నారు. అర్హత ఆసక్తి గల యువతీయువకులు విద్యార్హతల సర్టిఫికెట్స్ జిరాక్స్ కాపీలతో ఈనెల 27న జిల్లా ఉపాధికల్పన కార్యాలయంలో ఉదయం 11 గంటలకు హాజరుకావాలని వివరాలకు నెంబర్ 7893394393 లో సంప్రదించాలన్నారు.

ఎస్సీ కమ్యూనిటీ భవనాన్ని పూర్తి చేయాలి

నవతెలంగాణ-శాయంపేట



శాయంపేట గ్రామంలోని అర్ధాంతరంగా నిలిచిపోయిన ఎస్సీ కమ్యూనిటీ భవనాన్ని వెంటనే పనులు చేపట్టి పూర్తి చేయాలని దళిత సంఘం నాయకులు మారపల్లి సుధాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన కమ్యూనిటీ భవనాన్ని సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ కమ్యూనిటీ భవనానికి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి నిధులు మంజూరు చేయగా, సంబంధిత కాంట్రాక్టర్ భవన నిర్మాణం చేపట్టి అర్ధాంతరంగా పనులు నిలిపివేశారన్నారు. దీంతో సమీపంలోని రైతులు వరిగడ్డి వేసి వినియోగించుకుంటున్నట్లు తెలిపారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు స్పందించి భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేసి పనులను పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని కోరారు. దళిత కాలనీవాసులకు కమ్యూనిటీ భవనం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు.

ఉపాధ్యాయులు, సిబ్బందికి ఘన సన్మానం

నవతెలంగాణ-వేలేరు



మండల కేంద్రంలోనిని జెడ్పీహెచ్ఎస్‌లో పనిచేసి పదోన్నతిపై, బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు తబిత, రాధిక, ప్రేమ్‌చంద్, కుమారస్వామి సిబ్బంది ఓంప్రకాష్, అంకుశావలీలను హెచ్ఎం జి.రాజన్న ఆధ్వర్యంలో ఉపాధ్యాయబృందం, విద్యార్థులు ఘనంగా సన్మానించారు. అదేవిధంగా నూతనంగా పదోన్నతిపై విచ్చేసిన ఉపాధ్యాయులు అబ్దుల్ సత్తార్, సదానందం, చక్రపాణి, వెంకటస్వామి, ఖమరున్నీసా బేగం, స్వర్ణలత,రవి, రమేశ్, సునిల్ కుమార్, ఉపాధ్యాయేతర సిబ్బంది రుద్రమదేవిలకు ఘనస్వాగతం పలికారు. బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు ప్రేమ్‌చంద్ 2024-25 సంవత్సరం 10వ తరగతి పరీక్షల్లో మొదటి స్థానంలో నిలిచిన విద్యార్థికి రూ.3వేలు, ద్వితీయస్థానంలో నిలిచిన విద్యార్థికి రూ.2 వేలు నగదు ప్రోత్సాహకం అందిస్తానన్నారు.

గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా సేవలందించాలి



నవతెలంగాణ-ధర్మసాగర్

గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా ఉత్తమ సేవలను అందించాలని ఎంపీడీవో అనిల్ కుమార్ అన్నారు. శుక్రవారం ధర్మసాగర్ మండలానికి బదిలీపై వచ్చి బాధ్యతలు చేపట్టిన ఎంపీఓ, పంచాయతీ కార్యదర్శులను ఉద్దేశించి మాట్లాడారు. నడికుడ మండలంలో ఎంపీఓగా విధులు నిర్వహించిన సయ్యద్ అఫ్జల్ బదిలీపై మండల ఎంపీఓగా శుక్రవారం చార్జ్ తీసుకున్నారని, అలాగే ఐదు గ్రామాల కార్యదర్శులు నూతనంగా విధుల్లో చేరారని తెలిపారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బంది వారిని పుష్ప గుచ్ఛాలతో సాధారణ ఆహ్వానించి సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ధర్మసాగర్ మేజర్ గ్రామపంచాయతీకి కొత్తగూడలో కార్యదర్శి విధులు నిర్వహించిన రమేష్, సాయిపేటకు నందనంలో విధుల నిర్వహించిన వెంకన్న, తాటికాయలకు అప్పన్నపల్లిలో విధులు నిర్వహించిన చామంతి, కరుణాపురంకు దామెర గ్రామంలో విధులు నిర్వహించిన పద్మ, ధర్మపురం గ్రామానికి వేలేర్ గ్రామంలో విధులు నిర్వహించిన భాస్కర్‌లు చార్జి తీసుకోవడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరు తమ వంతు సేవలను అందించి మండల అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. కార్యక్రమంలో ఏపీఓ సంపత్, సీనియర్ అసిస్టెంట్ గ్రామ పంచాయతీ ఆపరేటర్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గుంతల రోడ్డుపై ప్రయాణం నరక ప్రాయం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



హనుమకొండ బస్టాండ్ నుండి అశోక్ టాకీస్ వెళ్లే రోడ్డు మొత్తం గుంతలమయమైపోయి ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. ఆ రోడ్డుకు వెళ్లాలంటే నరక యాతనలా ఉంటుందని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత 20 రోజుల క్రితం గుంతలమైందని అధికారులకు విన్నవించుకోగా నామమాత్రంగా పనులు చేసి అధికారులు చేతులు దులుపుకున్నారని కానీ ఇప్పుడు ఆ గుంతలే మళ్లీ యథావిధిగా దర్శనమిస్తుండడంతో అధికారుల పనితీరుపట్ల ప్రజలు విమర్శిస్తున్నారు. ఆ రోడ్డు మరమ్మతులు చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని పశ్చిమ ఎమ్మెల్యే నాయినిరాజేందర్‌రెడ్డి, మేయర్, మున్సిపల్ అధికారులు, స్థానిక కార్పొరేటర్ ప్రత్యేక చొరవ తీసుకోవాలని స్థానికులు, వాహనదారులు, ప్రజలు కోరుతున్నారు.

అభివృద్ధి పనులు నెలాఖరులోపు పూర్తిచేయాలి

- **హనుమకొండ జిల్లా కలెక్టర్ పీ.ప్రావీణ్య**



నవతెలంగాణ-సుబేదారి

జిల్లాలో అమ్మ ఆదర్శ పాఠశాలల పథకంలో మొదటి దశలో పాఠశాలలకు మంజూరైన పనులను ఈ నెలాఖరులోపు పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో జరిగిన సమీక్షా సమావేశంలో ఆమె మాట్లాడుతూ మండల ప్రత్యేకఅధికారులు మొదటి దశలో ఏవైనా పనులు పెండింగ్‌లో ఉన్నది లేనిది తెలుసుకొని వాటిని పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. కలెక్టర్ మండలాల వారీగా ఇంజనీరింగ్ అధికారులు, ఎంఈఓలతో మంజూరైన పనులు ఎంతవరకు పూర్తయ్యాయని అడిగి తెలుసుకున్నారు. పూర్తయిన పనుల వివరాలు ఎంబీలో నమోదైనది లేనిది అధికారులను అడిగి తెలుసుకున్నారు. నమోదు కాకపోతే వెంటనే నమోదు చేయించాలన్నారు.ఎంఓ ఎంబి పాఠశాలలో మిగిలిపోయిన పనులకు అంచనాలు తయారుచేసి పంపించవలసిందిగా కోరారు.

ఇప్పటివరకు పూర్తయిన పనులకు సంబంధించిన బిల్లుల చెల్లింపులపై సమీక్షించి త్వరగా చెల్లించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రెండవ దశలో మంజూరైన పనులను ఏ మేరకు పూర్తయ్యాయని అధికారులను అడిగి తెలుసుకొని వాటిని కూడా త్వరగా పూర్తి చేయాలన్నారు. మూడవ దశ పనుల కొరకు అంచనాలను తయారుచేసి పంపించాలని అన్నారు. రాష్ట్రప్రభుత్వం నిర్ణయం మేరకు జిల్లాలోని 162 అంగన్వాడీలను ఉన్నతీకరించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఉన్నతీకరించిన అంగన్‌వాడీ భవనాలకు రంగులు వేయుటకు, టాయిలెట్స్, చిన్న చిన్న రిపేర్ల కొరకు రూ.1.50 లక్షలు మంజూరైనట్లు తెలిపారు. పెయింట్స్ కొరకు స్థానికంగా ఉన్న పెయింటర్లను ఉపయోగించుకొని త్వరగా పూర్తి చేయాలన్నారు. అంగన్వాడీలకు వెంటనే బోర్డులు తయారు చేయించి ముందు భాగంలో ఏర్పాటు చేయాలన్నారు. గ్రామీణ ప్రాంతాలలో పంచాయతీరాజ్ పట్టణ ప్రాంతంలో జిడబ్ల్యుఎంసి ఇంజనీరింగ్ విభాగాలతో పనులు చేయించాలని సూచించారు.

ఈ పనులను అధికారులు, అంగన్వాడీ టీచర్లు మానిటరింగ్ చేయాలని, త్వరగా పూర్తయ్యేట్లు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఓ సత్యనారాయణరెడ్డి, డిడబ్ల్యుఓ మధురిమ, డీఈఓ డాక్టర్ అబ్దుల్‌హై, జిల్లా అధికారులు, ఎంఈఓ లు, వివిధ శాఖల ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఇన్‌స్పైర్ మనక్‌లో పాల్గొనాలి

జిల్లాలోని అన్ని పాఠశాలల విద్యార్థులు ఇన్‌స్పైర్‌మనక్‌లో పాల్గొనాలని కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. ఇన్‌స్పైర్ మనక్ 2024-25 పోస్టర్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇన్‌స్పైర్‌మనక్ పథకంలో నమోదైన ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలన్నీ తమ విద్యార్థులచే నూతన ఆవిష్కరణలను నమోదు చేయించి జిల్లాను 100శాతం నామినేషన్లతో ముందుస్థానంలో ఉంచాలని కోరారు. జులై 1న ప్రారంభమైన ఇన్స్పైర్ నామినేషన్ల గడువు చివరి తేదీ సెప్టెంబర్ 15 గా పేర్కొన్నారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

సఖీ కేంద్రాల సేవలపై మహిళలకు అవగాహన కల్పించాలి

నవతెలంగాణ- నయీంనగర్

సఖి వన్ స్టాప్ కేంద్రాల ద్వారా అందించే సేవలపై విస్తృతంగా మహిళలలో అవగాహన కల్పించడానికి ప్రతీ ఒక్కరు కృషిచేయాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. శుక్రవారం ఎక్సైజ్ కాలనీలోని హనుమకొండ జిల్లా సఖి కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి అక్కడ సిబ్బందితో మాట్లాడుతూ సోషల్ మీడియా ద్వారా సఖి కేంద్రాలు అందిస్తున్న సేవలకు ప్రచారంకల్పించి మహిళల్లో అవగాహన కల్పించాలని సూచించారు. సఖి-వన్‌స్టాప్ కేంద్రం ద్వారా బాధిత మహిళలకు తక్షణ సహాయంగా కౌన్సిలింగ్, వైద్యసహాయం, తాత్కాలిక వసతి, న్యాయసహాయం,పోలీస్ సహాయం అదేలా చర్యలు తీసుకోవాలన్నారు. తాత్కాలిక వసతి పొందిన వారికి కిట్లను కూడా ఇవ్వటం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ప్రస్తుత సమాజంలో మహిళలు, బాలికలుఎదుర్కొంటున్న వివిధ వేధింపులు, హింసల నుండి రక్షణ కల్పించడానికి వారికి అవసరమైన అన్ని రకాల సహాయాన్ని అందించడానికి వన్ స్టాప్ సెంటర్ కృషి చేస్తుందన్నారు. ఈ సఖి కేంద్రాన్ని సంప్రదించడానికి మహిళా హెల్ప్‌లైన్, ఆడపిల్లల హెల్ప్‌లైన్లు ఉన్నాయని అన్నారు. సఖి కేంద్రాన్ని సంప్రదించుటకు 0870-2452112 నెంబర్ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని తెలిపారు. జిల్లాలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాలను పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొని బాధితులకు వీడియో కౌన్సిలింగ్‌కు ఏర్పాట్లు చేయాలన్నారు.

బహిరంగ ప్రదేశాల్లో సఖి కేంద్రాల ద్వారా అందిస్తున్న సేవలు వివరిస్తూ గోడపత్రికలు అంటించాలని సూచించారు. సాధ్యమైనంత వరకు స్థానిక ఛానల్స్ లో వీడియోల ద్వారా సఖికేంద్రం అందిస్తున్న సేవలపై ప్రచారం చేసి మహిళలకు, బాలికలలో అవగాహన పెంపొందించాలని సూచించారు. అనంతరం సఖి కేంద్రం కొరకు నిర్మిస్తున్న నూతన భవనాన్ని సందర్శించి మిగిలి ఉన్న పనులు త్వరగా పూర్తిచేసి అందుబాటులోకి తేవలసిందిగా అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిడబ్ల్యుఓ మధురిమ, సఖిసెంటర్ ఆర్గనైజర్ హైమావతి, రహదారులు భవనాలు శాఖ ఈఈ సురేష్ ఇతర అధికారులు పాల్గొన్నారు.



గొల్ల కురుమలను విస్మరించిన కాంగ్రెస్ : జీఎంపీఎస్

నవతెలంగాణ-నయీంనగర్



గొల్ల కురుమల సంక్షేమానికి బడ్జెట్లో నిధులు కేటాయించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం గొర్రెల పెంపకం దారులకు, గొల్ల కురుమలకు మొండి చేయి చూపుతుందని జిఎంపిఎస్ జిల్లా కమిటీ విమర్శించింది. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జీఎంపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కాడబోయిన లింగయ్య మాట్లాడుతూ గురువారం అసెంబ్లీలో ఆర్థికశాఖమంత్రి భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన రూ.2,91,191 కోట్ల బడ్జెట్‌లో గొల్ల కురుమలకు గొర్రెల పెంపకం దారులకు నయాపైసా నిధులు కేటాయించలేదు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లో గొల్ల కురుమలకు రెండో విడత గొర్రెల పంపిణీ పూర్తి చేస్తామని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో హామీ ఇచ్చిందని, ఆరు నెలలు పూర్తయినప్పటికీ గొర్రెల పంపిణీ ప్రారంభించలేదు. బడ్జెట్లోనిధులు కేటాయించి ప్రారంభిస్తారని ఆశతో ఎదురుచూస్తున్న గొల్ల కురుమలకు కాంగ్రెస్ పార్టీ మొండి చేయి చూపిందన్నారు. యాదవ కార్పొరేషన్‌కు రూ.50కోట్లు కేటాయించినట్లు చూపుతున్నప్పటికీ ఈ నిధులు ఎలా ఖర్చు చేస్తారనే వివరణ లేదని. ప్రస్తుతం పశుసంవర్ధక శాఖకు రూ.1980 కోట్లు కేటాయించినట్లు చూపెట్టారు, ఈ డబ్బులు ఆ శాఖల ఉద్యోగులు మరియు సిబ్బంది వేతనాలకే పోతాయని, మిగిలిన వాటిలో వెటర్నరీ యూనివర్సిటీకి, శాఖలోని సాధారణ నిర్వహణ ఖర్చులకు, పశువుల మందుల కొనుగోలుకు కూడా ఈ నిధులు సరిపోయే పరిస్థితి లేదని, కొత్త పశువుల దావఖానాల నిర్మాణానికి నిధులు కేటాయించలేదు. ఇక పశువులను ఏ విధంగా సంరక్షిస్తారో చెప్పాలన్నారు.

ఇప్పటికైనా ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపులకు సవరణలు చేసి గొల్ల కురుమల సంక్షేమానికి పశుసంవర్ధక శాఖకు సరిపడా నిధులు కేటాయించాలని అన్నారు. గొర్రెల పంపిణీ పథకానికి కావలసిన నిధులు ఇచ్చి, ఎప్పటినుండి ప్రారంభిస్తారో ఈ సమావేశాల్లోనే స్పష్టతనివ్వాలని. లేకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేస్తామని లింగయ్య హెచ్చరించారు.

విద్యారంగాన్ని విస్మరించిన రాష్ట్ర ప్రభుత్వం : యూఎస్ఎఫ్ఐ



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ సమావేశాల్లో విద్యారంగాన్నికి రాష్ట్ర ప్రభుత్వం తగిన బడ్జెట్ కేటాయించకపోవడం నిరసిస్తూ శుక్రవారం యుఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలో హనుమకొండ చౌరస్తా, పబ్లిక్ గార్డెన్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ చేసి అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు. అనంతరం రాష్ట్ర కార్యదర్శి మాద తిరుపతి మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసిన నిర్లక్ష్యమే విద్యారంగం పట్ల ఈ ప్రభుత్వం చేయడం సిగ్గుచేటన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో విద్యారంగానికి 15శాతం నిధులు కేటాయిస్తామని గొప్పలుచెప్పిన ప్రభుత్వం ఈ బడ్జెట్లో కేవలం 7.3శాతం నిధుల కేటాయించడం బాధాకరమన్నారు. ఈ కేటాయించిన బడ్జెట్‌తో విద్యారంగాన్ని ఎలా అభివృద్ధి చేస్తారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అసెంబ్లీలో విద్యారంగంపై సమగ్ర విచారణ జరిపి బడ్జెట్ లు పెంచాలని డిమాండ్ చేశారు తక్షణమే బడ్జెట్ సమావేశాలలో విద్యారంగానికి 30శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో దశల వారిఆందోళన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మాలోత్ రాజేష్ నాయక్, నగర కార్యదర్శి రాకేష్ నగరనాయకులు రాజేష్ శ్రీకాంత్, హరీష్ సంపత్, శ్రీనాథ్, హరీష్ లక్ష్మణ్, లలిత, అనూష, స్వాతి, విద్యార్థులు పాల్గొన్నారు.

పోలీస్‌స్టేషన్‌లో పురుగులమందు తాగేందుకు మహిళా యత్నం

అడ్డుకున్న పోలీసులు : న్యాయం చేస్తామని సీఐ హామీ

నవతెలంగాణ-శాయంపేట

అన్నదమ్ముల మధ్య భూతగాదాలో భర్తను పోలీసులు పోలీస్ స్టేషన్‌కు తీసుకురాగా, వెనుకనే వచ్చిన భార్య తమకు న్యాయం చేయాలని పురుగులమందు తాగేందుకు యత్నించిన ఘటన శుక్రవారం శాయంపేట పోలీస్ స్టేషన్ ఆవరణలో చోటుచేసుకుంది. బాధితుల కథనం ప్రకారం మండలంలోని తహరాపూర్ గ్రామానికి చెందిన కొమ్ములఆనందం, అతని సోదరుడు బాబుల మధ్య గత కొంతకాలంగా భూతగాదాలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో బాబు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీస్ కానిస్టేబుల్‌తో ఆనందంను పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లారు. అతని వెనుకనే ఆనందం భార్య అనసూర్య పురుగుల మందు డబ్బాతో పోలీస్‌స్టేషన్‌కు చేరుకొని భూతగాదాలో తమకు న్యాయం చేయాలని పురుగుల మందు తాగేందుకు యత్నించగా, అక్కడే ఉన్న పోలీసులు పురుగుల మందు డబ్బా లాక్కున్నారు. గత నాలుగేళ్ల క్రితం కొమ్ముల బాబు అతని కుమారులు తమపై దాడి చేసి గాయపరిచారని, ఇటీవల బెదిరిస్తూ తమపైనే కక్షపూరితంగా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారని తెలిపారు. ఈ విషయంలో పోలీసులు వేధిస్తున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు.



విషయం తెలుసుకున్న సీఐ రంజిత్‌రావు బాధితులతో మాట్లాడి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఇదే విషయమై ఎస్ఐ ప్రమోద్‌కుమార్‌ను వివరణ కోరగా కొమ్ముల బాబు ఫిర్యాదు మేరకు ఆనందంను విచారించేందుకు పిలిపించానని, అతన్ని ఏమీ అనలేదని తెలిపారు. బాధితులకే న్యాయం చేస్తామని అన్నారు.

సేంద్రియ ఎరువులతో నాణ్యమైన దిగుబడులు

- **అపెక్స్‌బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు**

నవతెలంగాణ-నయీంనగర్




సహజ వనరులైనసేంద్రీయ ఎరువులను ఉపయోగించి పర్యావరణాన్ని సంరక్షిస్తూ, నాణ్యమైన, అధిక దిగుబడులను రైతులు పొందాలని అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు అన్నారు. సేంద్రియ ఎరువుల ఉత్పత్తులపై హంటర్ రోడ్డులోని డిఎల్‌కే ఫంక్షన్ హాల్ లో స్పిక్ ఫర్టిలైజర్స్ కంపెనీ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ పంటల దిగుబడి పెంచడానికి, అధిక మోతాదులో కృత్రిమ వనరులైన ఎరువులు, క్రిమి సంహారక మందులు వాడటం పరిపాటి అయ్యింది. పైర్లకు పోషకాలు అందించడంలో సమతుల్యత పాటించకపోవడం వల్ల నేల ఆరోగ్యం, ఉత్పాదకత తగ్గిపోవడం జరుగుతుంది. అంతే కాక రైతులు పురుగులను, తెగుళ్లను, పోషక మూలకాల లోప లక్షణాలను గుర్తించడంలో సరైన అవగాహన లేక సస్యరక్షణ మందులను విచక్షణారహితంగా వాడటం వల్ల పండించిన పంటల్లో అధిక మోతాదులో రసాయన అవశేషాలు ఉండటం, పర్యావరణ కాలుష్యం వంటివి వాటిల్లడం జరుగుతోందన్నారు. అంతేకాకుండా ఆరోగ్యం, పర్యావరణ రక్షణపై పెరుగుతున్న శ్రద్ధ కారణంగా సేంద్రీయ ఎరువులకు ప్రాముఖ్యత పెరుగుతోందన్నారు. సేంద్రియ ఎరువులపై పెద్దఎత్తున అవగాహన కల్పిస్తున్న స్పిక్ ఫర్టిలైజర్ కంపేనీ వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో స్పిక్ మార్కెటింగ్ మేనేజర్ సత్యనారాయణ, మార్క్ఫెడ్ డీఎం శ్యామ్,రీజినల్ మేనేజర్ సుభాన్, డెవలప్మెంట్ మేనేజర్ సురేష్, సహకర సంఘల సీఈఓలు,మార్క్ఫెడ్, ఒడిసెమ్మేస్ సిబ్బంది పాల్గొన్నారు.

నిలిచిపోయిన సీసీరోడ్ల పనులను పునరుద్ధరించాలి

నవతెలంగాణ-పరకాల



పరకాల మున్సిపాలిటీ పరిధిలోని 21 వార్డులో ఆగిన సిసి రోడ్ల అభివృద్ధి పనులను పునరుద్ధరించాలని శుక్రవారం జిల్లా కలెక్టర్ ప్రావీణ్యకు వార్డు కౌన్సిలర్ ఆర్పీ జయంతిలాల్ వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పట్టణంలోని 21 వార్డులో టియుఎఫ్ఐడిసి ఫేస్ -2 లో భాగంగా పరకాల మున్సిపాలిటీ అభివృద్ధికి రూ.25 కోట్లు గత ప్రభుత్వం నిధులు కేటాయించగా స్థానిక 21వ వార్డులో సీసీరోడ్ల నిర్మాణానికి నిధులు కేటాయించి పనులు ప్రారంభించిన కాంట్రాక్టర్ పనులు చేపట్టకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. వార్డు అభివృద్ధిలో భాగంగా సంబంధిత కాంట్రాక్టర్‌చే సిసి రోడ్ల నిర్మాణ పనులను చేపట్టేలా చర్యలు తీసుకుని వార్డు అభివద్ధికి సహకరించాలని కలెక్టర్‌ను కోరారు.

విశ్వవిద్యాలయానికి నిధుల పెంపుపై హర్షం

నవతెలంగాణ-సుబేదారి



రాష్ట్ర బడ్జెట్‌లో కాకతీయ విశ్వవిద్యాలయానికి నిధులు పెంచడం పట్ల కేయూ పార్ట్‌టైం అధ్యాపకుల సంఘం అధ్యక్షుడు డాక్టర్ వై.రాంబాబు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఆర్ట్స్అండ్‌సైన్స్ కళాశాలలో జరిగిన సమావేశంలో రాంబాబు మాట్లాడుతూ గత బడ్జెట్‌లో కాకతీయ విశ్వవిద్యాలయానికి రూ.96 కోట్లు కేటాయిస్తే ఈ బడ్జెట్‌లో రూ.135 కోట్లు కేటాయించారన్నారు. విశ్వవిద్యాలయానికి గ్రాంట్స్ పెంచటానికి కృషి చేసిన పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్‌రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.కాకతీయ విశ్వవిద్యాలయానికి నిధులుపెరిగిన నేపథ్యంలో పార్ట్‌టైం అధ్యాపకులని కాంట్రాక్టువల్ అధ్యాపకులుగా అప్‌గ్రేడ్ చేయాలని విశ్వవిద్యాల అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ నరేందర్ నాయక్, డాక్టర్ తిరునహరిశేషు, డాక్టర్ లక్ష్మీనారాయణ, డాక్టర్ బండిశీను, డాక్టర్ సదానందం తదితరులు పాల్గొన్నారు.

ఆర్ట్స్ కళాశాలలో ఎయిడ్స్‌పై అవగాహన సదస్సు

నవతెలంగాణ-సుబేదారి



యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో రెడ్‌రిబ్బన్ క్లబ్ వారి సహకారంతో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఎయిడ్స్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేయూ ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ ప్రొఫెసర్ ఈస్ ఆర్.నారాయణ హాజరై మాట్లాడుతూ ఈ రోజుల్లో హెచ్ఐవి, ఎయిడ్స్ గురించి విద్యార్థులు తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ముఖ్యంగా 16 ఏళ్ల పైబడిన యువత జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. అసిస్టెంట్ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ ఎస్.శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు అనాలోచితమైన వ్యసనాలకు బానిస కాకుండా దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పుల్ల రమేష్,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ ఎస్.శ్రీదేవి, డాక్టర్ మాదాసి కనకయ్య, డాక్టర్ డి. శ్రీనివాస్, డాక్టర్ జె.చందులాల్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో సామాగ్రి దగ్ధం

నవతెలంగాణ-శాయంపేట



మండలంలోని జోగంపల్లిలో నిరుపేద కుటుంబానికి చెందిన మార్క భద్రయ్య ఇంట్లో ప్రమాదవశాత్తు విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో భారీగా అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. శుక్రవారం ఉదయం దేవుని పూజ చేసుకొని పనిచేయడానికి కుటుంబ సభ్యులు ఇంటికి తాళం వేసి వెళ్లారు. ఇంట్లో నుండి పొగలు రావడంతో చుట్టుపక్కల వారు కుటుంబ సభ్యులకు, విద్యుత్‌శాఖ అధికారులకు సమాచారం అందించడంతో విద్యుత్ సరఫరా నిలిపివేశారు. కుటుంబ సభ్యులు చేరుకొని వెళ్లి చూడగా టీవీ, ఫ్రిడ్జ్, పుస్తకాలు, నిత్యావసర వస్తువులు, 2 క్వింటాళ్ల బియ్యం, దుస్తులు, అగ్నికి ఆహుతి అయ్యాయి. చుట్టుపక్కల వారు మంటలను చల్లార్చి అదుపులోకి తీసుకువచ్చారు.

విషయం తెలుసుకున్న ఎంఆర్ఐ శరత్‌కుమార్ సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. ఒకే గదిలో భద్రయ్య కుటుంబం నివసిస్తుండడం, ప్రమాదవశాత్తు విద్యుత్తు షార్ట్ సర్క్యూట్‌తో సామాగ్రి అగ్నికి ఆహుతైనట్లు నిర్ధారించారు. సుమారు రూ.50 వేల వరకు ఆస్తి నష్టం సంభవించినట్లు తెలిపారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

ఎస్‌డీఎల్‌సీఈ ఎమ్మెస్‌డబ్ల్యు పరీక్ష టైం టేబుల్ విడుదల

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

కాకతీయ విశ్వవిద్యాలయ దూరవిద్య ఎమ్మెస్‌డబ్ల్యూ చివరి సంవత్సరం పరీక్షా టైం టేబుల్‌ను పరిక్షల నియంత్రణ అధికారి ఆచార్య ఎస్.నరసింహ చారి, అదనపు పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ ఎ.నరేందర్‌లు విడుదల చేశారు. పరీక్షలు ఆగస్టు 17 నుండి మొదటి పేపర్, 20న రెండవ పేపర్, 22న మూడవ పేపర్, 24న నాల్గవ పేపర్, సెప్టెంబర్ 2న ఐదవ పేపర్, 4న ఆరవ పేపర్ ఉంటాయని, పరీక్షలు మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరుగుతాయన్నారు.

గంజాయిపై ఉక్కు పాదం...

ఒక కోటి 59 లక్షల విలువైన ఎండు గంజాయి దహనం
వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే



నవతెలంగాణ-భూపాలపల్లి

'జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో అక్రమ గంజాయి రవాణాపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. గంజాయి నిర్మూలనకు నిరంతర నిఘా పెడుతూ, వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో 2020 నుంచి 25 కేసుల్లో రూ.కోటి59లక్షల విలువైన 636 కిలోల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. డ్రగ్ డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో కోర్టు ఉత్తర్వుల ప్రకారం హన్మకొండ సుబేదారీలోని కాకతీయ మెడిక్లిన్ వద్ద సైంటిఫిక్ పద్ధతిలో దహనం చేశాం.' అని జిల్లా డ్రగ్ డిస్పోజల్ కమిటీ చైర్మన్, జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే శుక్రవారం తెలిపారు. యువత చెడు వ్యసనాలకు అలవాటు పడి జీవితాలు నాశనం చేసుకోవద్దని అన్నారు. అక్రమ గంజాయి రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. జిల్లాలో గంజాయి, డ్రగ్స్ పై నిరంతరం నిఘా ఉంటుందన్నారు. జిల్లాలో అక్రమంగా మాదకద్రవ్యాలు రవాణా చేసినా, వినియోగించిన, విక్రయించిన, కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో డీఎస్పీలు సంపత్‌రావు, రామ్మోహన్‌రెడ్డి, నారాయణ నాయక్, భూపాలపల్లి సిఐ నరేష్ కుమార్, మరియు జిల్లా పరిధిలోని రిజర్వు ఇన్‌స్పెక్టర్‌లు, ఎస్‌ఐలు, పాల్గొన్నారు.

సురక్షితమైన ప్రాంతానికి తరలించాలి

బొగ్గు తవ్వకాలు అడ్డుకుంటాం : తాడిచెర్ల భూ నిర్వాసితులు



నవతెలంగాణ- మల్హర్‌రావు

నెల రోజుల్లో తమ ఇండ్లకు తిరిగి ప్రిలిమినరీ నోటి ఫికేషన్ కాల పరిమితి పెంచి డ్రాఫ్ట్ నోటిఫికేషన్ ఇవ్వాలని, లేకుంటే తాడి చెర్ల ఓసీపీ బొగ్గు తవ్వకాలు అడ్డుకుంటామని తాడిచెర్ల భూ నిర్వాసి తులు హెచ్చరించారు. శుక్రవారం భూ నిర్వాసితుల సంఘం ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన చేపట్టారు. సంఘం ప్రధాన కార్యదర్శి అక్కపాక సమ్మయ్య మాట్లాడుతూ తాడిచెర్ల ఓసీపీ-1 గనికి 500 మీటర్ల డేంజర్ జోన్లో ఉన్న 2,800 ఇండ్లను తీసుకొని పరిహారం, ఆర్అండ్ఆర్ ప్యాకేజీ ఇస్తూ సురక్షిత ప్రాంతానికి తరలించాలని గత ఫిబ్రవరిలో చేపట్టిన ధర్నాకు కేటీపీఎస్ చీఫ్ ఇంజినీరు సిద్ధయ్య నాలుగు నెలల్లో పరిహారం ఇవ్వడంతో పాటు పునరావాసానికి తరలిస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఇప్పటి వరకు ఎలాంటి పురోగతి లేదని, పైగా ఓసీపీలో బాంబు పేలుళ్లతో ఇండ్లు కూలిపోవడమే కాకుండా ఫ్యాక్టరీ నుంచి వచ్చే రసాయనాలతో అనారోగ్యాల బారిన పడుతున్నామన్నారు. ఈ విషయమై జెన్కో అధికా రులు, ప్రజాప్రతినిధులకు చెప్పినా పట్టించుకోవడంలేదని ఆరోపించారు.ఆగస్టు 31లోగా ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని, లేదంటే జాతీయ రహదారి-364 దిగ్బంధించడంతో పాటు కలెక్టరేట్ ముట్టడిస్తామని హెచ్చరించారు. అప్పటికీ న్యాయం జరగక పోతే ఓసీపీని ముట్టడించి ఉత్పత్తిని నిలిపివేస్తామన్నారు. కార్యక్రమంలో తాండ్ర మల్లేశ్, రావుల ఆంజనేయులు,కోట రాజయ్య, సారంగు, సందీప్, పీరయ్య పాల్గొన్నారు.

మల్లారంలో గ్రామసభ

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని మల్లారం గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో శుక్రవారం గ్రామ ప్రత్యేక అధికారి అత్తే సుధాకర్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించినట్టు పంచాయతీ కార్యదర్శి చెలుకల రాజు తెలిపారు. ఈ సందర్భంగా స్పెషల్ అధికారి మాట్లాడారు. వర్షాకాలం నేపథ్యంలో పారిశుధ్య నిర్వహణ, అన్ని ప్రభుత్వ సంస్థల సానిటేషన్ , డ్రైనేజీల పూడికతీత,, దోమల మందు స్ప్రే చేయించడం, బ్లీచింగ్ పౌడర్ వేదజల్లించడం, నూతన విద్యుత్ బల్బుల ఫిట్టింగ్ చేయించడం, తాడిచెర్ల గ్రామానికి చెందిన పందులను ఆగస్టు ఒకటో తారీకు లోపు సంబంధిత ఎరుకల కులస్తులు తీసుకొని వెళ్లాలని సూచించారు. పశువులను రోడ్లమీద కట్టేయవద్దని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల ఆవరణలో రాత్రి సమయాల్లో మద్యం సేవించడం అక్కడ ఉన్న ఫర్నిచర్‌ను ధ్వంసం చేయడం చట్టరీత్యా నేరం అన్నారు. ప్రభుత్వ ఆస్తులను కాపాడుకునే బాధ్యత గ్రామస్తులపై ఉందన్నారు. రాత్రి సమయంలో ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. ఇంటి పన్ను పన్ను సకాలంలో చెల్లించి గ్రామపంచాయతీకి అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, అంగన్ వాడి టీచర్లు, వైద్య సిబ్బంది, ఉపాది సిబ్బంది, గ్రామపంచాయతీ సిబ్బంది,ప్రజలు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో కాళేశ్వరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. 43 మందిని పరీక్షించి, ఇద్దరికి రక్త నమూనాలు సేకరించారు. మలేరియా రాపిడ్ టెస్ట్ లు చేసి వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి మందులు పంపిణీ చేశారు. పరిసరాల పరిశుభ్రత పాటించి నీటి నిల్వలు లేకుండా చూడాలని సూచించారు. అనంతరం డబుల్ బెడు రూమ్స్ ఏరియాలో ఇంటింటికి తిరిగి డ్రై డే నిర్వహించారు. నాన్ కమ్యూనికేబుల్ డిసిసెస్ ప్రోగ్రాం లో భాగంగా బీపీ, డ యాబెటిక్ పరీక్షలు చేసి మందులు పంపిణీ చేసినట్లు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుస్మిత తెలిపారు. వైద్యసి బ్బంది, పిహెచ్ యన్ నీరజ, హెల్త్ అసిస్టెంట్ అడప రాజరమణయ్య, ఏఎన్ఎం హేమలత, వెంకటమ్మ, ,ఆశ వర్కర్స్ శైలజ, మాధవి, రుద్ర, ప్రేమలత, మల్లేశ్వరి పాల్గొన్నారు.

వర్షంలో వంట కష్టాలు

వంట కార్మికులకు తప్పని తిప్పలు




నవతెలంగాణ-గణపురం

వర్షాకాలం ప్రారంభం కావడంతో ప్రభుత్వ పాఠశాలల్లోని వంట మనుషులకు వంట కష్టాలు తప్పడం లేదు. వర్షం వస్తే చాలు వంట మనుషులు వానలో తడుచుకుంటూ వంట చేయాల్సిందే. పాఠశాలలో పిల్లలకు మధ్యాహ్న భోజనం కొరకు వంట తయారు చేయడానికి మధ్యాహ్న భోజన వంట కార్మికులు నానా ఇబ్బందులు పడుతున్నారు. మండలకేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో వంట చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికురాలు వరలక్ష్మి మాట్లాడుతూ వంట చేసుకోవడానికి షెడ్లు వేశారు కానీ చుట్టుపక్కల ఎలాంటి భద్రత ఏర్పాటు చేయలేదు. తద్వారా వర్షం వస్తే నలువైపుల నుండి వర్షం నీరు వంట పొయ్యిలోకి చేరడం ద్వారా పొయ్యిలు సరిగా మండక వంట చేయడం ఇబ్బందిగా మారింది. తప్పనిసరి పరిస్థితుల్లో వానలోనే తడుచుకుంటూ పాఠశాల విద్యార్థులకు వంట చేయాల్సి వస్తుంది. తద్వారా వానలో తడవడం ద్వారా అనారోగ్యం పాలవుతున్నామని, ప్రభుత్వం తమ బాధలను అర్థం చేసుకుని తమ బాధలు తీర్చాలని కోరారు.

మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజ్‌కి పెరిగిన వరద ఉధృతి

నవతెలంగాణ-మహదేవపూర్



తెలంగాణ, మహారాష్ట్రలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు కాళేశ్వరం ప్రాజెక్టుకు భారీగా వరద ప్రవాహం వచ్చి చేరుతోంది. దీంతో గోదావరి ప్రాణహిత నదులకు వరద ప్రవాహం పోటెత్తి శుక్రవారం మేడిగడ్డ బ్యారేజ్‌కి 9లక్షల89వేల600 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. దీంతో అధికారులు 85 గేట్లు ఎత్తి అదే స్థాయిలో నీటిని దిగువకు వదులుతున్నారు. అన్నారం బ్యారేజీకి 19600 నీటి ప్రవాహం రావడంతో 66 గేట్లు ఎత్తి అదే స్థాయిలో పదులుతున్నారు. భారీ వర్షాల కారణంగా వరద ప్రవాహం మరింత పెరిగే అవకాశం ఉండడంతో పరిసర ప్రాంతాల ప్రజలను అధికారులు అప్రమత్తం చేస్తున్నారు. కాళేశ్వరం త్రివేణి సంగమం వద్ద 12.100 మీటర్ల నీటి ప్రవాహం సాగుతోందని అధికారులు తెలిపారు.

వనమహోత్సవం.. తాత్సారం ?



- వానాకాలం ప్రారంభమై 2 నెలలు
- నాటింది 30శాతం మొక్కలే..
- ఈ ఏడాది లక్ష్యం 62,250
- 19 ప్రభుత్వ శాఖలకు బాధ్యతలు..
- ఉపాధిశాఖ తప్ప మిగతా శాఖలు దూరం

నవతెలంగాణ-మల్హర్‌రావు

జయశంకర్-భూపాలపల్లి జిల్లా మల్హర్‌రావు మండలంలో వనమహోత్సవం కార్యక్రమం నత్తను తలపిస్తోంది. గత ప్రభుత్వం హరిత హారం పేరుతో నిర్వహించిన కార్యక్రమాన్ని ప్రస్తుత ప్రభుత్వం వనమహోత్సవం పేరుతో నిర్వహిస్తోంది. వానాకాలం ప్రారంభమై రెండు నెలలు కావస్తున్నా 30శాతం లోపే మొక్కలే నాటారు. ఉపాధిహామీ శాఖ 30శాతం లక్ష్యాన్ని పూర్తి చేయగా మిగతా 18 శాఖలు ఇంకా ప్రారంభించలేదు. ఈ ఏడాది 62,250 మొక్కలు నాటాలని లక్ష్యం పెట్టుకున్నారు. మొదట్లో వర్షాలు పడక కార్యక్రమం ముందుకు సాగలేదు. ప్రస్తుతం వర్షాలు కురుస్తున్నా మొక్కలు నాటే ప్రక్రియ నత్తనడకన సాగుతోంది. వన మహోత్సవ కార్యక్రమం విజయవంతం కోసం 19 ప్రభుత్వ శాఖలను భాగస్వాములు చేశారు. శాఖల వారీగా లక్ష్యాలను నిర్దేశించారు. అటవీ, గ్రామీణాభివృద్ధి శాఖల పర్యవేక్షణలో ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తున్నారు. మండలంలో గత ఏడాది నాటిన వాటిలో 80శాతం వరకు మొక్కలు బతికాయని అధికారుల లెక్కలు చెబుతున్నా వాస్తవ పరిస్థితి, క్షేత్రస్థాయిలో పరిశీలిస్తే మాత్రం 20శాతం మొక్కలు కనిపించడం లేదు.

మండలం లోని 15 గ్రామపంచాయతీల్లో గ్రామానికి 15వేల చొప్పున 1.50 లక్షల మొక్కలు నర్సరీలలో మొక్కలు పెంచారు. ఇందులో హోమ్ డెలివరీ ఇంటింటా 6 మొక్కల చొప్పున 49,992 మొక్కలు ఇవ్వాలి. ఈ ఏడాది 62,250 మొక్కలకు గాను ఇప్పటి వరకు 19,010 మొక్కలు మాత్రమే నాటారు. పశు సంవర్ధక శాఖ, మైనింగ్, సివిల్ సప్లయ్, పోలీసు, ఆర్అండ్ బి,ఆర్ డబ్ల్యూ, పంచాయతీ తదితర ప్రభుత్వ శాఖలు ఇంకా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించకపోవడం వారి నిర్లక్ష్యానికి అద్దం పడుతోంది.

సిద్ధంగా మొక్కలు..

మండల వ్యాప్తంగా ఉపాధిహామీ పథకం ఆధ్వర్యంలో 15 గ్రామపంచాయతీల్లో 15 నర్సరీల్లో ఒక్కొక్క నర్సరీలో 10 వేల మొక్కల చొప్పున 1.50 లక్షల మొక్కలను పెంచుతున్నారు. టేకు,నారెప మొక్కల పెంపకానికి అధిక ప్రాధాన్యమిస్తున్నారు. గ్రామ పంచాయతీలు 30 వేల మొక్కలను నాటాల్సి ఉంది. అటవీశాఖ 20 వేల మొక్కలు, విద్యాశాఖ 5 వేలు, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ 15 వేలు, ఉద్యానవన శాఖకు 5వేలు వ్యవసాయ శాఖ 5 వేలు మొక్కలు నాటాల్సి ఉంది. అయితే ఇప్పటి వరకు 39 శాతం మొక్కలు కూడా నాటక పోవడం గమనార్హం. లక్ష్యం మొక్కలు 62,250, ఇంటింటా 49,992 మొత్తం కలిసి మొత్తం 1,12,242 మొక్కలు నాటే లక్ష్యం ఈ సంవత్సరంలో చేరడం గగణమేనని పలువురు పేర్కొంటున్నారు.

కాళేశ్వరంపై కాంగ్రెస్ రాజకీయం



- తెలంగాణకు కల్పతరువు కాళేశ్వరం
- మాజీ మంత్రి కేటీఆర్

నవతెలంగాణ-మహాదేవపూర్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని కాళేశ్వరం ప్రాజెక్టుపై రాష్ట్ర ప్రభుత్వం రాజకీయం చేస్తూ రాష్ట్ర రైతులకు అన్యాయం చేస్తుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. శుక్రవారం మహాదేవపూర్ మండల పరిధి కాళేశ్వరం ప్రాజెక్టు సందర్శనలో భాగంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిసి కేటీఆర్ కాళేశ్వరం సందర్శించారు. ఆయనకు బీఆర్ఎస్ నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం కాళేశ్వరం ముక్తేశ్వర అలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి గోదారి మాతకు హారతి ఇచ్చారు. అనంతరం కన్నెపల్లి పంప్‌హౌస్‌ను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఇంజనీర్లతో పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అక్కడినుండి మెడిగడ్డ బ్యారేజీని సందర్శించి గోదావరి వరద ప్రవాహాన్ని పరిశీలించారు అనంతరం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాళేశ్వరం లో నీళ్లు ఉన్నా ప్రభుత్వం భేషజాలకు పోయి రైతులకు నిరందించడం లేదని అన్నారు. కాంగ్రెస్, బీజేపీలు కేసీఆర్‌ను బదనాం చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నాయని అన్నారు. తెలంగాణకు కల్పతరువు కాళేశ్వరం అని, దాదాపు 18లక్షల నుంచి 19 లక్షల ఎకరాలకు సాగునీరు అందించడానికి కృషి చేశామని అన్నారు. శ్రీరాంసాగర్, సింగూరు రిజర్వాయర్లలో నీటిని స్థిరీకరించడానికి ఈ ప్రాజెక్టు నిర్మించారని అన్నారు. రాష్ట్ర రైతుల కోసం కలిసి కట్టుగా పనిచేస్తామని అన్నారు. కన్నెపల్లి పంప్ హౌస్ ప్రారంభించి నీటిని ఎత్తిపోయాలని ఎండుతున్న పంటలను కాపాడాలని డిసెంబర్ జనవరి లో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశామని అన్నారు. కన్నెపల్లి పంప్ హౌస్ లో 17 పంప్ హౌస్ లో 20 మెగావాట్ల కెపాసిటీతో సిద్ధంగా ఉన్నాయని ప్రభుత్వ నిర్లక్ష్యంతో నీటిని ఎత్తిపోయడం లేదని అన్నారు. కన్నెపల్లి ద్వారా రోజుకు మూడు టీఎంసీల నీటిని ఎత్తిపోసి సామర్థ్యం ఉందని కేవలం రాజకీయపరమైన నిర్ణయం చేయకపోవడంతో నీరు వృధాగా పోతుందని అన్నారు. ఇప్పటికైనా పంప్ హౌస్‌ను ప్రారంభించి రైతులకు తాగునీరు సాగునీరు అందించాలని కోరారు. ఇందుకు అసెంబ్లీ సమావేశాలు ముగిసే వరకు గడువు ఇస్తున్నామని, లేదంటే కన్నెపల్లి పంప్ హౌస్ను ప్రారంభించే కార్యక్రమాన్ని తామే చేపడతామని అన్నారు. ఆయనవెంట సబితా ఇంద్రారెడ్డి బాల్క సుమన్, గంద్ర వెంకటరమణారెడ్డి, జగదీశ్ రెడ్డి, కౌశిక్ రెడ్డి, గంగుల కమలాకర్, మల్లారెడ్డి సత్యవతి రాథోడ్, కొప్పుల ఈశ్వర్, మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు, స్థానిక మండల అధ్యక్షులు లింగంపల్లి శ్రీనివాసరావు, నాయకులు ఉన్నారు.



కేటీఆర్ బృందం ప్రత్యేక పూజలు

మహాదేవపూర్ మండలంలోని శ్రీ కాళేశ్వరం ముక్తేశ్వర దేవాలయంలో శుక్రవారం మాజీ మంత్రి కేటీఆర్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ప్రత్యేక పూజలు చేశారు. ముందుగా వారిని దేవస్థానం వేద పండితులు ఘనంగా సన్మానించారు. కాళేశ్వరం మాజీ సర్పంచ్ వసంత మోహన్ రెడ్డి తదితరులు ఉన్నారు



బీఆర్ఎస్ నాయకుల ఘనస్వగతం

మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు శుక్రవారం కన్నెపల్లి మేడిగడ్డ బ్యారేజీలను సందర్శించడానికి రాగా కాళేశ్వరంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు లింగంపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. మహాదేవపూర్ మాజీ సర్పంచ్ శ్రీపతి బాబు, మండల యూత్ అధ్యక్షులు అలీమ్ ఖాన్, నాయకులు ప్రకాష్, మనోహర్, మహిళా నియోజవర్గ బీసీ నాయకురాలు గీతా బాయ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జాతీయ మహానంది పురస్కారానికి

రెన్ స్టార్ డ్యాన్స్ అకాడమీ విద్యార్థులు ఎంపిక



నవతెలంగాణ - భూపాలపల్లి టౌన్

జాతీయ మహానంది పురస్కారానికి రెన్ స్టార్ డ్యాన్స్ అకాడమి విద్యార్థులు ఎంపిక అయినట్లు రెన్ స్టార్ డ్యాన్స్ అకాడమి డాన్స్ మాస్టర్ టి నాని తెలిపారు. రెన్ స్టార్ డ్యాన్స్ అకాడమి డాన్స్ మాస్టర్ టి నాని శుక్రవారం విలేకర్లతో మాట్లాడుతూ.. ఈనెల 28వ తేదీన విశ్వ విఖ్యాత ఆర్ట్ అండ్ కల్చరల్ అకాడమి సంస్థ పలు ఆధ్యాత్మిక సేవా రంగాలలో రాష్ట్ర కళా ఉత్సవాలలో పలు నృత్య ప్రదర్శనలు చేసేందుకు గుర్తించిందన్నారు. ఇందులో నృత్య విద్యార్థులు త్రిపుర, స్నాల్డియ, అద్విక, హర్షిని, మేఘన, శ్రీ హర్షిని, నిహారా, దేవర్షిని, భవ్య శ్రీ, ఆధ్యా, వినీషా, భవిష్య, రియాన్షి, ఆరోహిలకు జాతీయ మహానంది అవార్డు పురస్కారం లభించింది. హైదరాబాద్‌లోని త్యాగ రాజ గానసభలో మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు చేతుల మీదుగా పురస్కారాన్ని అందుకుంటారని తెలిపారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని మంజూర్ నగర్‌లో గత 8 సంవత్సరాలుగా విశిష్ట సేవలు అందిస్తూ ఎందరో విద్యార్థులను నృత్య కళాకారులుగా తీర్చి దిద్దుతున్న డాన్స్ మాస్టర్ శ్రీ నానిని వారి విద్యార్థులకు మహామంది పురస్కారం రావడం పట్ల పలువురు అభినందిస్తున్నారు.

మహాదేవపూర్ సీఐగా కే రామచంద్రరావు

నవతెలంగాణ-మహాదేవపూర్



మహాదేవపూర్ సీఐగా కే రామచంద్రరావు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. కాళేశ్వరం ఎస్సై మహిళా కానిస్టేబుల్‌పై అఘాయిత్యం చేసిన ప్పటికీ పై అధికారులకు రిపోర్ట్ చేయకపోవడం, మహాదేవపూర్ పోలీస్‌స్టేషన్ లో ఒక రాజకీయ నాయకుడు డాన్స్ చేయడం వైరల్ అయి కాళేశ్వరం ఎస్ఐ సస్పెండ్ అయిన విషయం విదితమే. మహాదేవపూర్ ఎస్సై బదిలీ కావడం హెడ్ కానిస్టేబుల్ సస్పెండ్ అవ్వడం తదితర వివరాలు పై అధికారులకు రిపోర్ట్ చేయకుండా విధుల పట్ల నిర్లక్ష్యంగా ఉన్నాడని గత సీఐని వీఆర్‌ఓ కు బదిలీ చేసి మహాదేవపూర్ సీఐగా రామచంద్రరావును నియమించారు. ఆయనకు ఎస్ఐ, పోలీసులు స్వాగతం పలికారు.

గణపురం ఎస్ఐగా రేఖ అశోక్

నవతెలంగాణ-గణపురం



గణపురం మండలం నూతన ఎస్ఐగా రేఖ అశోక్ శుక్రవారం బాధ్య తలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేసిన ఎస్ఐ సాంబమూర్తి భూపాల పల్లి సిసియస్‌కు బదిలీపై వెళ్లారు. ములుగు వీఆర్‌లో ఉన్న అశోక్‌ను అధి కారులు ఇక్కడికి నియమించారు. ఈ సందర్భంగా ఎస్ఐ అశోక్ మాట్లా డుతూ... మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు నిరంతరం శ్రమిస్తానని అన్నారు. గ్రామాల్లో ఎలాంటి సమస్యలు నెలకొన్న ప్రజలు నేరుగా సంప్రదిం చాలని సూచించారు. గ్రామాల్లో నిషేధిత గుట్కా, గుడుంబా, గంజాయి వంటి తదితర వాటిని అమ్మిన, కొన్న చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరిం చారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాల పట్ల మండల ప్రజలు అప్రమత్తం గా ఉండాలని అన్నారు. అనంతరం ఎస్ఐ అశోక్ పోలీస్ స్టేషన్ పరిశీలించి విధులపట్ల అప్రమత్తంగా ఉండాలని సిబ్బందికి సూచించారు.

పిక్‌నిక్ టూర్‌లా కేటీఆర్ బృందం పర్యటన

- కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా జిల్లాలో ఎకరానికి నీరు ఇవ్వలే
- ప్రజలను మభ్యపెడితే నమ్మే పరిస్థితిలో లేరు
- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు



నవతెలంగాణ-భూపాలపల్లి

బీఆర్ఎస్ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల కాళేశ్వరం పర్యటన ఒక పిక్‌నిక్ టూర్‌లా ఉందని, సుమారు లక్ష కోట్లు ప్రజాధనం వృధా చేశారని, ప్రజలు నిశితంగా గమనిస్తున్నారని, కాళేశ్వరం పర్యటన పేరిట ప్రజలను మభ్యపెడితే మిమ్మల్ని నమ్మే పరిస్థితిలో లేరని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ఎద్దేవా చేశారు. శుక్రవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు మాట్లాడారు. నిజాయితీగా పని చేసేది కాంగ్రెస్ పార్టీయేనని ప్రజలందరికీ తెలుసని అన్నారు. కేసీఆర్ కుటుంబానికి వచ్చిన మాటలు ఎవరికీ రావని, వారి మాటలన్నీ పచ్చి అబద్ధాలని అన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో మాయ మాటలు చెప్పి ప్రజల్ని మోసం చేశారని, ఇంకా మీ మాటలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని అన్నారు. కాళేశ్వరం మేడిగడ్డ పర్యటనల పేరిట వచ్చే లోకల్ బాడీ ఎన్నికల్లో లబ్ది పొందాలని బీఆర్ఎస్ పార్టీ చూస్తుందని ఈ విషయాన్ని ప్రజలు గమనించాలని కోరారు. వరంగల్ డిక్లరేషన్‌లో రాహుల్‌గాంధీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలను అమలు చేస్తున్నామన్నారు. బడ్జెట్ లో ఆరు గ్యారెంటీ పథకాలకు డబ్బులను కేటాయించి ప్రజలకు ఇచ్చే మాటలను నిలబెట్టుకునే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. తమకు అధికారం కట్టబెట్టిన రాష్ట్ర ప్రజలకు జవాబుదారి తనంగా నిస్వార్థంగా పని చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు బీజేపీ నేతలకు చిట్టీలు రాసిస్తున్నారంటే వారి మధ్య బంధం ఏంటో అర్థం చేసుకోవచ్చని అన్నారు. రైతు రుణాలు మాఫీ చేసి తీరుతామని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ ద్వారా భూపాలపల్లికి ఒక ఎకరానికి నీరు అందలేదన్నారు. నిజాయితీగా పని చేసే ప్రభుత్వాన్ని ప్రజలు అర్థం చేసుకున్నారని తెలిపారు. రానున్న లోకల్ బాడీ ఎన్నికలలో పార్లమెంటు ఎన్నికల వలె తెలంగాణ ప్రజలు బీఆర్ఎస్‌కు గుణపాఠం చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు చల్లూరి మధు, జిల్లా నాయకులు బుర్ర కొమురయ్య, అంబాల శ్రీనివాస్, అప్పం కిషన్, సాంబమూర్తి, చల్లూరి సమ్మయ్య, భూపాలపల్లి పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ పిప్పాల రాజేందర్, కాంగ్రెస్ కౌన్సిలర్లు ముంజల రవీందర్, చల్ల రేణుక, మహిళా నాయకురాలు పద్మ పుష్ప, కమల, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

సింగరేణి పరిరక్షణకు సీపీఐ(ఎం) బస్సు యాత్ర

ఆగస్టు 2న భూపాలపల్లిలో జయప్రదం చేయాలి

జిల్లా కార్యదర్శి బందు సాయిలు



నవతెలంగాణ -కోల్‌బెల్ట్

'కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలోని బొగ్గు బ్లాకులను వేలం వేస్తున్న నేపథ్యంలో సింగరేణి పరి రక్షణకు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో బస్సు యాత్ర చేప ట్టింది. పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ప్రారంభించే బస్సు యాత్ర ఈనెల 29 నుండి మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ఏరియాలో ప్రారంభమై కొత్తగూడెం ఏరియాలో ముగుస్తుంది. 8 రోజుల పాటు సాగే యాత్రలో భాగంగా ఆగస్టు 2న భూపా లపల్లికి చేరుకుంటుంది. ఈ బస్సు యాత్రను జయప్రదం చేయాలి.' అని పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి బందు సాయిలు పిలుపునిచ్చారు. శుక్రవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని శ్రామిక భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో ఆయన మాట్లాడారు. ఈ యాత్రకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్ వీరయ్య నాయ కత్వం వహిస్తారని, రాష్ట్ర కమిటీ సభ్యులు భూపాల్, జే వెంకటేష్, పి ఆశయ్య సభ్యులుగా ఉంటారని తెలిపారు. తెలంగాణలోని బొగ్గు బ్లాకులను సిం గరేణికే నేరుగా కేటాయించాలనీ, వేలం నిలిపి వే యాలని డిమాండ్ చేశారు. మంచిర్యాల జిల్లా సింగరేణి ప్రాంతంలోని శ్రావణపల్లి బొగ్గుబ్లాకుకు కేం ద్రంలోని బీజేపీ ప్రభుత్వం వేలం నిర్వహిస్తున్నదని, కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి దాన్ని ప్రారంభించారని ఆక్షేపించారు. ప్రయివేటు సంస్థలకు బొగ్గుబ్లాకులను కేటాయిస్తే సింగరేణి నిర్వీర్య మవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. శ్రావణపల్లి బొగ్గు బ్లాకును నేరుగా సింగరేణికే కేటాయించాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ హయాంలో రెండు బొగ్గు బ్లాకులను ప్రయివేటువారికి అప్పగించారని చెప్పారు. కార్మికులు, ప్రజలను చైతన్యవంతం చేయడానికే సింగరేణి పరిరక్షణ యాత్రను చేపడు తున్నామని వివరించారు. అలాగే శ్రావణపల్లి బొగ్గుబ్లాకును సింగరేణికి కేటాయించాలంటూ సీఎం రేవంత్ రెడ్డి కేంద్రాన్ని కోరుతు న్నారని, మరోవైపు వేలంలో రాష్ట్ర ప్రభుత్వం పాల్గొంటు న్నదని, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క హాజరైన తీరును ఎండగట్టారు. ఈ తప్పుడు వైఖరిని రాష్ట్ర ప్రభుత్వం సరిది ద్దుకుని కేంద్రంపై మరింత ఒత్తిడి పెంచేందుకు అసెం బ్లీలో తీర్మానం చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు కే రాజయ్య, సిహెచ్ రమేష్, పి రాజేందర్, వెలిశెట్టి రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

పక్కా ప్రణాళికతో ముందుకుసాగాలి

పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రం సందర్శించిన అదనపు కలెక్టర్

నవతెలంగాణ-లింగాలఘనపురం



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న అమ్మ ఆదర్శ పాఠశాలల్లో మిగిలిపోయిన పనులు పూర్తి చేసేందుకు పక్కా ప్రణాళికతో ముందుకు సాగాలని జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని జీడికల్ ప్రభుత్వ పాఠశాల, అంగన్‌వాడీకేంద్రాలను అదన పు కలెక్టర్ శుక్రవారం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ జీడికల్ గ్రామంలో పాఠశాల ప్రహారి నిర్మాణానికి, మరుగుదొడ్లకు రూ.2 లక్షలు మంజూరయ్యాయని పక్కా ప్రణాళిక తయారు చేసుకుని ముం దుకు సాగాలని పీఆర్‌ఏఈని ఆదేశించారు. పాఠశాలకు నీటి వసతి ఉందా ? అని ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈని అడిగి మిషన్ భగీరథ వాటర్‌ని సప్లై చేయమని పై ప్‌లైన్ వేయాలన్నారు. రూ.25వేలతో పిల్లలకు టేబుల్ ఫర్నీచర్ తీసుకురావాలని సిడిపిఓను ఆదేశించారు. ఈ కార్యక్రమానికి ఎంపీడీవో జలెందర్‌రెడ్డి, సిడిపిఓ రమాదేవి, అంగన్వాడీ టీచర్లు, పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం

నవతెలంగాణ-తరిగొప్పుల



పార్లమెంట్ బడ్జెట్లో తెలంగాణకు నిధులు కేటాయించకపోవడం వల్ల జరిగిన అన్యాయానికి నిరసనగా జనగామ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కొమ్మూరు ప్రతాపరెడ్డి ఆదేశానుసారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పగలబోయిన యాదగిరి గౌడ్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను శుక్రవారం దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్ష లు, ఉపాధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సేవాలాల్ సేన రాష్ట్ర మహాసభను జయప్రదం చేయండి

నవతెలంగాణ-తరిగొప్పుల



సేవాలాల్ సేన రాష్ట్ర మహాసభను విజయవంతం చేయాలని సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మూడవత్ రాజునాయక్, మండల అధ్యక్షుడు సభావాత్ అలపతినాయక్‌లు అన్నారు. శుక్రవారం సేవాలాల్ సేన మండలం కమిటీ ఆధ్వర్యంలో చౌరస్తాలో కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం మాట్లాడుతూ సేవాలాల్ సేన త్రి సభ్య కమిటీ ఆదేశానుసారం ఆగస్టు 9న సరూర్‌నగర్‌లోని బాబు జగ్జీవన్ రామ్ భవన్ జరిగే ప్రపంచ ఆదివాసి గిరిజన దినోత్సవం పురస్కరించుకొని రాష్ట్ర మహాసభను జయప్రదం చేయాలని సేవాలాల్ సేన సైనికులకు, అనుబంధ సంఘ నాయకులకు, మేధావులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తరిగొప్పుల మండల ఉపాధ్యక్షుడు బానోతు రమేష్ మండల నాయకులు భూక్య శ్రీకాంత్ బానోత్ అనిల్ గుగులోత్ అనిల్ జబర్‌లాల్ పాల్గొన్నారు.

ప్రజల భాగస్వామ్యంతోనే సంక్షేమం, అభివృద్ధి

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



ప్రజల భాగస్వామ్యంతోనే వార్డులోని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచు కోవచ్చని, వారి సహకారంతోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమవుతాయని 16వ వార్డు కౌన్సిలర్, కాంగ్రెస్ మున్సిపాలిటీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గాదెపాక రాంచంద్రం అన్నారు. శుక్రవారం 16వ వార్డు పరిధిలో వార్డు ప్రజలతో కలిసి ఆయన డ్రై డే ను నిర్వహించారు. ప్రజారోగ్యం పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలను వివరిస్తూ పూలతొట్లలో, కొబ్బరి చిప్పలలో, పాత టైర్లలో, విరిగిపోయిన గోళాలలో, కూలర్లలో నీటిని నిలువ లేకుండా చూడాలని కోరారు. ప్రతి ఒక్కరూ సహకరించి వార్డుఓ మలేరియా, డెంగ్యూ తదితర వ్యాధులు ప్రబలకుండా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపాల్ సిబ్బంది ఉడుముల సురేందర్, ఆర్పి ప్రశాంతి, ఆర్.జయ, గొంగళ్ల సుజాత, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

రైతు బీమా నమోదు చేసుకోవాలి

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



జూన్ 28వరకు పట్టాదార్ పాస్ పుస్తకం కలిగిన ప్రతీ ఒక్క రైతు, బీమా పథకంలో నమోదు చేసుకోవాలని మల్కాపూర్ ఎఈఓ నర్సింహులు సూచించారు.శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. 18నుంచి 59 ఏళ్ల వయస్సు కలిగిన ప్రతీ రైతు బీమా పథకంలో నమోదు చేసుకోవాలని, గత ఏడాది నమోదు చేసుకోని రైతులు, ఆధార్ కార్డులో మార్పులు చేసుకున్న రైతులు, నామిని చనిపోయిన వారు ఎవరైనా ఉన్నట్లయితే ఏఈఓలని సంప్రదించాలని కోరారు. భూమి పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, నామిని ఆధార్ కార్డు, దరఖాస్తు ఫారం తో స్వయంగా సంప్రదించాలని పేర్కొన్నారు.

ఫిజియోథెరపిపై ఉపాధ్యాయులకు అవగాహన

నవతెలంగాణ-దేవరుప్పుల



మండల విద్యావనరుల కేంద్రంలో ప్రధానోపాధ్యాయులకు ఫిజియోథెరపిపై అవగాహన సదస్సును నిజాం ఫిజియోథెరపీ ఇనిస్టిట్యూట్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఎంఎస్ఓ కళావతి అధ్యక్షత నిర్వహించగా డాక్టర్ రమేష్ ఫిజియోథెరపీ వ్యాయామ పద్ధతులను ప్రధానోపాధ్యాయులకు వివరించినారు.బీపీ షుగర్ కీళ్లవాతం మోకాళ్ళ నొప్పులు మెడ నొప్పులు నడుము నొప్పి వెన్నుపూస సమస్యలు తదితర సమస్యలపై ఫిజియోథెరపీ చేయు పద్ధతులను వివరించినారు. ఈ కార్యక్రమంలో ఫిజియోథెరపీ డాక్టర్ వెంకటరమణ, కాంప్లెక్స్ హెచ్‌ఎం రాజేంద్రకుమార్, హైస్కూల్ హెచ్‌ఎం శ్రీనివాస్, శివాజీ, సుచిత్ర ఆనంద్, ఎమ్మార్సీ సిబ్బంది పాల్గొన్నారు.

తహశీల్దార్‌కు డీలర్ల సంఘం సన్మానం

నవతెలంగాణ-కొడకండ్ల



తహశీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన కోల చంద్రమోహన్‌ను కొడకండ్ల డీలర్ల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా పంపిణీ విషయంలో ఎలాంటిఇబ్బందులు లేకుండా ప్రజలకు సకాలంలో పంపిణీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డీలర్ల సంఘం అధ్యక్షుడు ఇంద్రారెడ్డి సభ్యులు సోమన్న, సోనా బాబుయాదవ్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభావంతులను ప్రోత్సహించాలి

ఇన్నోవేటివ్ జిల్లా కో-ఆర్డినేటర్ కళ్యాణి

నవతెలంగాణ-పాలకుర్తి



గ్రామీణ ప్రాంతాల్లో వివిధ రంగాల్లో కొత్త అంశాలను కనుగొనే ప్రతిభావంతులను గుర్తించి ప్రోత్సహించాలని ఇన్నోవేటివ్ జిల్లాకో-ఆ ర్డినేటర్ కళ్యాణి సూచించారు.శుక్రవారం మండల కేంద్రంలో గల ఎంపీడీవో కార్యాలయంలో ఇన్నోవేటివ్ పై ఎంపీడీవో రాములుతో కలిసి పంచాయతీ కార్యదర్శులకు అవగాహన కల్పించి పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యువకులు కొత్త విషయాలు కనుక్కోవడానికి ప్రయత్నాలు చేస్తున్నారని తెలిపారు. వ్యవసాయ రంగంలో వరి నాట్లతో పాటు, పత్తిపంటలు కలుపు తీసేందుకు కూలీల కొరత ఎక్కువగా ఉండటంతో కూలీల కొరతను నివారించేందుకు అధునాతన పద్ధతిలో కొత్త అంశాలను కనుక్కోవడానికి ప్రయత్నాలు చేస్తున్నారని తెలిపారు. విద్య ఉన్న లేకున్నా కొత్త అంశాలను పక్కనే వారిని గుర్తిం చాలని, వారిని ప్రోత్సహించేందుకు ఆగస్టు 15న సత్కారాలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ రవికుమార్, పంచాయతీ కార్యదర్శులు సిహెచ్ లింగయ్య, చంద్రశేఖర్, కిషోర్, లింగయ్య, శిరీష, జయ శ్రీ, విద్యసాగర్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన లబ్ధిదారులకే రెండు పడక గదుల ఇళ్లు : కడియం

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



అర్హులైన లబ్ధిదారులకే రెండు పడక గదుల ఇళ్ల మంజూరు చేయాలని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణాలపై జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అధ్యక్షతన సంబంధిత రెవెన్యూ, ఇంజనీరింగ్, జిల్లా గృహ నిర్మాణశాఖ అధికారులతో శాసనసభ్యులు సమీక్షించారు. ఈ సందర్భంగా కడియం శ్రీహరి మాట్లాడుతూ తన నియోజక వర్గంలోని 5మండలాల్లో మంజూరైన 1145 ఇండ్లలో 615 టెండర్ దశలో ఉన్నాయని, పూర్తయిన ఇండ్లకు అర్హులైన లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను త్వరితగతిన చేపట్టాలన్నారు. ఈ సమీక్ష సమావేశం లో అదనపు కలెక్టర్ లు పింకేశ్ కుమార్, రోహిత్ సింగ్, జనగామ, స్టేషన్ ఘన్‌పూర్ ఆర్డీవోలు కొమరయ్య, వెంకన్న, గృహనిర్మాణ శాఖ నోడల్ అధికారి దామోదర్, టిజిడబ్ల్యుఐడిసి. ఈఈ నరేందర్ రెడ్డి, డిఈ కృష్ణకుమార్, ఏఈలు రమేష్, వెంకట నర్సు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాలు సాధించేలా ప్రణాళికలు : కలెక్టర్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



ఉత్తమ ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు ప్రణాళికలను రచించుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్లోని తన కార్యాలయం నుండి జిల్లాలోని ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత, కేజీబీవీ, మోడల్ స్కూల్స్, వెల్ఫేర్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు, స్పెషల్ ఆఫీసర్లతో నిర్వహించిన రివ్యూ మీటింగ్‌లో ఆయన పలు సూచనలు చేశారు. నేషనల్ అచీవ్మెంట్ సర్వే నవంబర్ 2024 లో ఉంటుందని సర్వేలో జనగామ జిల్లా ఉత్తమ ఫలితాలు సాధించే విధంగా ప్రణాళికలు రచించుకోవాలని కోరారు నేషనల్ యావరేజ్‌తో పోటీపడాలని అలాగే స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలకు ఉపాధ్యా యుల హాజరు పూర్తిశాతం ఉండేలా తమ సామర్థ్యాలను ప్రతి ఉపాధ్యాయుడు తెలుసుకొనే కృషి చేయాలన్నారు. మండల నోడల్ అధికారులు, స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్లు వారి పరిధిలోని పాఠశాలలను వారానికి రెండు పాఠశాలలో విధిగా పర్యవేక్షించి భవిష్యత్తులో జరగబోయే నేషనల్ అచీవ్మెంట్ సర్వేలో ఉత్తమ ఫలితాలు సాధించే విధంగా బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. పాఠశాల పర్యవేక్షణ సమయంలో ఉపాధ్యాయుల యొక్క హాజరు అలాగే విద్యార్థుల హాజరును పరిశీలించి ఎవరైతే విద్యార్థులు పాఠశాలకు మూడు నాలుగు రోజులు పైబడి రానటువంటి వారి తల్లిదండ్రులతో మాట్లాడి ఆ విద్యార్థులు పాఠశాలకు వచ్చే విధంగా కృషి చేయాలన్నారు.

ప్రతి ఉపాధ్యాయుడు పాఠశాలలో విద్యాబోధన సమయంలో పాఠ్యప్రణాళికలను ఉపయోగించాలని అలాగే నేషనల్ అచీవ్మెంట్ సర్వే కు సంబంధించిన ప్రశ్నల నిధిని తయారుచేసుకుని ఉంచుకోవాలన్నారు. నేషనల్ అచీవ్మెంట్ సర్వే సన్నద్ధతలో భాగంగా ప్రతి వారం స్లిప్ టెస్ట్ లను నిర్వహించుకోవాలని, ఈ ఫలితాల ఆధారంగా విద్యార్థులను ఏ బి సి గ్రూపులుగా విభజించుకోవాలని సూచించారు. ఏబిసి గ్రూప్ విద్యార్థులను తరగతి గదిలో ఒక ప్రత్యేకమైన పద్ధతిలో వెనుకబడిన విద్యార్థులను, ప్రతిభావంతులను కలిపిగ్రూపులుగా చేసుకొని వెనుకబడిన విద్యార్థుల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. జిల్లాలో తయారు చేసు కున్న ఆకాడమిక్ యాక్షన్‌ప్లాన్‌ను తప్పనిసరిగా ప్రతి నెల మానిటర్ చేయాలని ప్రణాళిక విజయవంతంగా అమలు చూసే బాధ్యత పర్యవేక్షణ అధికారుల మీద ఉంటుందని ఉద్ఘాటించారు. ఈ సమావేశంలో డీఈఓ రాము మాట్లాడుతూ సమావేశాల్లో చర్చించిన విషయాలు పక్కగా అమలు చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో ప్రధానోపాధ్యాయులు, వెల్ఫేర్, టీజీ ఎంఎస్ ప్రిన్సిపాల్ లు, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్స్, జిల్లా కార్యాలయ సెక్టోరియల్ అధికారులు పాల్గొన్నారు.

నిరుపేద పిల్లలు, గర్భిణీలకు మెరుగైన సేవలందాలి

- **స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి**



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

నియోజక వర్గంలో ప్రతి అంగన్వాడీ కేంద్రంలో నిరుపేద పిల్లలు, గర్భిణీలకు మెరుగైన సేవలందాలని స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో నియోజకవర్గస్థాయి అంగన్వాడీ కేంద్రాల నిర్వహణలపై ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్, అదనపు కలెక్టర్లు పింకిష్ కుమార్, రోహిత్‌సింగ్‌లతో కలసి పాల్గొని సమీక్షించారు. ఈ సందర్భంగా కడియం శ్రీహరి మాట్లాడుతూ ప్రతికేంద్రంలో ప్రభుత్వ లక్ష్యాన్ని ఐసీడీఎస్ అధికారులు, సిబ్బంది నిబద్ధతతో పూర్తి చేయాలని సూచించారు. ముఖ్యంగా ఈ నియోజక వర్గంలో మారుమూల ఎస్సీ, ఎస్టీ ప్రాంతాలలో గల కేంద్రాల్లో నిరంతర పర్యటనలు చేస్తూ పిల్లలకు నాణ్యమైన పౌష్టికాహారం అందేలా చూడాలన్నారు. 349 అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రభుత్వ మెనూ తప్పక అమలు చేయాలన్నారు. ఐసిడిఎస్ ద్వారా పిల్లలకు పూర్వ ప్రాథమిక విద్య,ఆరోగ్య పరీక్షలు, వ్యాధి నిరోధక టీకాలు, రెఫరల్ సేవలు అందాలని సూచించారు. నియోజకవర్గంలో గల కేంద్రాలను తనిఖీలు తప్పక చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు.

పూర్వ ప్రాథమిక విద్యకు అధిక ప్రాధాన్యత

జిల్లాలో పూర్వ ప్రాథమిక విద్యకు అధిక ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు. ప్రతి అంగన్వాడీ కేంద్రం ద్వారా పిల్లలకు నాణ్యమైన పౌష్టికాహారం అందిస్తున్నామన్నారు. నియోజక వర్గంలో గర్భిణీ లు, బాలింతలు 2212 మంది, ఏడూ నెలల పిల్లల నుండి మూడేళ్ల పిల్లలు 17673 మంది అలాగే 3 ఏళ్ల నుండి 6 ఏళ్ల పిల్లలు 14040 మంది ఉన్నారని పేర్కొన్నారు. స్వంత అంగన్వాడీ కేంద్రాల్లో రూ.36 వేలచొప్పున త్వరలో మరుగుదొడ్ల నిర్మాణాలు చేపట్టనున్నట్లు తెలిపారు.

పిల్లల పోషణ స్థాయిని గ్రోత్ కార్డుతో గుర్తించి పిల్లల తల్లిదండ్రులకు అందిస్తున్నామనిన్నారు. సఖి కేంద్రం ద్వారా 960 వివిధ రకాల కేసులకు గాను 887 కేసులు పరిష్కరించామని అలాగే 73 కేసులు త్వరలో పరిశీలన తదుపరి పరి ష్కరించను న్నట్లు తెలిపారు. పిల్లలదత్తత, ఆపరే షన్ ముస్కాన్, బాల్య వయస్సు పిల్లల పెళ్లిళ్ల నిలిపి వే యడంలో పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో డిడబ్ల్యూఓ జయంతి, ఆర్‌డిఓ కొమురయ్య, సిడిపిఓలు, సూపర్ వైజర్లు, పిఆర్, ఏఈ లు తదితరులు పాల్గొన్నారు.

రైతులందరికీ రుణమాఫీకి చర్యలు

స్టేషన్‌ఘన్‌పూర్ : అర్హులందరికీ రైతు రుణమాఫీ నిధులు అందే విధంగా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రుణమాఫీ చిల్పూర్ మండలం మల్కాపూర్ గ్రామంలోని ఇండియన్ బ్యాంకు ద్వారా రైతులకు ఆలస్యమవుతుందనే తెలిసి శుక్రవారం కడియం స్పందించి బ్యాంకును సందర్శించి బ్యాంకు, వ్యవసాయ అధికారులతో మాట్లాడారు. ఖాతాదారుల పట్టికను పరిశీలించి, సిబ్బంది నిర్లక్ష్యం వల్లే నగదు రైతుల ఖాతాల్లో జమ కాలేదని గుర్తించారు. వ్యవసాయశాఖ ముఖ్య కార్యదర్శి రఘునందన్ రావుతో ఫోన్ లో మాట్లాడి రైతుల సమస్యను పరిష్కరించాలని అన్నారు. రైతుల ఖాతాల లిస్టును రాష్ట్ర ప్రభుత్వానికి, వ్యవసాయ శాఖ అధికారులకు పంపించామని పేర్కొన్నారు. బ్యాంకు పొరపాటు వల్లే రైతులకు నష్టం జరిగిందని, నిర్లక్ష్యంగా వ్యవహరించిన బ్యాంకు సిబ్బందిపై చర్యలు తీసుకుంటామన్నారు. మండలంలో 3,625 మంది రైతులకు ప్రభుత్వం ప్రకటించిన రైతు రుణమాఫీ వర్తించబోతుందని స్పష్టం చేశారు. త్వరలోనే రూ.2లక్షల రుణమాఫీ అమలు కానున్నట్లు పేర్కొన్నారు.

రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా వారికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. అర్హులైన వారికి రుణమాఫీ కాకుంటే స్థానిక వ్యవసాయ అధికారులకు వారి ఆధార్ కార్డు సంబధిత పత్రాలు అందజేయాలని రైతులకు సూచించారు. అలాగే నియోజక వర్గ కేంద్రంలో రెవెన్యూ డివిజనల్ కార్యాలయ సముదాయం ఏర్పాటుకు స్థల పరిశీలన చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్, జిల్లా వ్యవసాయ అధికారివినోద్ కుమార్, ఆర్డీఓ డీఎస్ వెంకన్న, తహశీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ మధు సూదన్, తదితరులు పాల్గొన్నారు.

ఏసీ రెడ్డి నరసింహారెడ్డి వర్ధంతి జయప్రదం చేయండి

సీపీఎం పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్

నవతెలంగాణ-జనగామ



వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటయోధుడు,జనగామ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, సీపీఐ (ఎం) జనగామ ప్రాంత ఉద్యమనిర్మాత అమరజీవి కామ్రేడ్ ఏసీరెడ్డి నరసింహారెడ్డి 33వ వర్ధంతి సభను జయప్రదం చేయాలని సీపీఐ (ఎం) పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ పిలుపునిచ్చారు. శుక్రవారం సీపీఐ(ఎం) కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమా వేశం జనగామ పట్టణకమిటీ సభ్యులు కళ్యాణం లింగం అధ్యక్షత నిర్వహించగా ప్రకాష్ మాట్లాడుతూ ఈ నెల 28 ఆదివారం నెహ్రూ పార్కు సమీపంలోనే కామాక్షి ఫంక్షన్‌హాల్‌లో భారీ బహిరంగ సభ నిర్వ హించనున్నట్లు తెలిపారు. వర్ధంతి సభ సందర్భంగా ప్రెసిడెంట్ బంగ్లా నుండి చౌరస్తా మీదిగా నెహ్రూ పార్క్ కామాక్షిఫంక్షన్‌హాల్ వరకు ర్యాలీ నిర్వహించనున్న ట్లు తెలిపారు. ఈ ర్యాలీలో పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం సాగిన వీర తెలంగాణ సాయుధ పోరాటంలో ఏసిరెడ్డి నరసింహారెడ్డి ముఖ్య భూమిక పోషించిన నాయకుడు అన్నారు. ఏసీరెడ్డిని ఆదర్శంగా తీసుకొని ప్రజా ఉద్యమాలు నిర్మించాలని ఆయన పిలుపునిచ్చారు. వర్ధంతి సభకు పార్టీ శ్రేణులు ప్రజాసంఘాలు మేధావులు విద్యార్థులు అధికసంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు.

ఈ సమావేశంలో సీపీఐ (ఎం) జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి, సీనియర్ నాయకులు బొట్ల శ్రీనివాస్, పట్టణ కమిటీసభ్యులు పందిళ్ళ కళ్యాణి, పల్లెల లలిత, బాల్నే వెంకట మల్లయ్య బోట్ల శ్రావణ్, ఎండి.గౌసియా, నాజియా, శాంత, బండ సౌందర్య, కొమ్ము గళ్ళ మనీ, దూసరి అండాలు, బండ రమాదేవి, దామెర అబ్రహం లింకన్, గుజ్జాద్రి వెంకటేష్, కచ్చ గళ్ళ వెంకటేష్, సుధాకర్ పాల్గొన్నారు.

బడ్జెట్‌లో విద్యారంగానికి తీవ్ర అన్యాయం





- **ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో బడ్జెట్ నకలు ప్రతుల దగ్ధం**

నవతెలంగాణ-జనగామ

రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి తీవ్ర అన్యాయం జరిగిందని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ధర్మ బిక్షం విమర్శించారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో విద్యారంగానికి తగిన ప్రాధాన్యత ఇవ్వలేదని నిరసిస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కేంద్రంలో బడ్జెట్ నకలు ప్రతులను దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా దర్శం బిక్షం మాట్లాడుతూ గత ప్రభుత్వ ఆనవాయితినే కొనసాగిస్తుందన్నారు. ఫీజు రీయంబర్స్ మెంట్స్, మెస్ ఛార్జీలు పై స్పష్టత కరువైందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో విద్యారంగానికి కేవలం 21,292 కోట్లు కేటాయించాన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో చెప్పినట్లు ప్రతి మండలంలో తెలంగాణ మోడల్ ఇంటర్నేషనల్ పాఠశాలలు ఏర్పాటు విషయం ప్రస్తావనలో లేదన్నారు. పాఠశాల విద్యారంగ లో ఖాళీలు భర్తీ ,మధ్యాహ్న భోజనం నిధులు, ఏకోపాధ్యాయ పాఠశాలలు, నూతన భవనాలు, లైబ్రరీ, మూత్రశాలలు, మౌళిక సదుపాయాలు కోసం ఈ నిధులు సరిపోవని ఎస్ఎఫ్ఐ భావిస్తోందన్నారు.

ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐజిల్లా అధ్యక్షుడు దడిగే సందీప్ కుమార్, జిల్లా నాయకులు ఆర్యా , రాజేష్, రాజు, అరుణ్ , శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేట్ తరహాలో ప్రభుత్వ విద్య

- **పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి**
- **బాలికల గురుకులంలో వాటర్‌ప్లాంట్ ప్రారంభం**

నవతెలంగాణ-పాలకుర్తి



ప్రభుత్వ పాఠశాలలు, గురుకుల పాఠశాలల్లో ప్రైవేట్‌కు ధీటుగా కార్పోరేట్ తరహాలో ప్రభుత్వ విద్య అందించేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి పెట్టారని ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో గల సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, కళాశాలలో ఎస్‌డిఎఫ్ నిధులు రూ.2 లక్షలు, ఎంపీటీసీ నిధులు రూ.2 లక్షలతో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను ఎమ్మెల్యే యశస్విని రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొని ఉన్న మౌలిక సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు చేపడుతుందన్నారు. ప్రతి పాఠశాలలో త్రాగునీటి సమస్య తలెత్తకుండా నివారణ చర్యలు చేపడతామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలతో పాటు గురుకులాల్లో చదివే విద్యార్థిని విద్యార్థులు విద్యలో రాణించి ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ పాఠశాలలను పటిష్టం చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి అమ్మఆదర్శ పాఠశాలల పటిష్టానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని, లక్ష్య సాధన కోసం విద్యార్థిని, విద్యార్థులు ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

అనంతరం బాలికల గురుకుల పాఠశాలలో రికార్డులను పరిశీలించారు. ఉపాధ్యాయుల విద్యాబోధన పట్ల విద్యార్థినీలను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సందరాజ స్వరూప, తహశీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో రాములు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామిగౌడ్, కొడకండ్ల ఏఎంసీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, ఆర్డబ్ల్యూఎస్ డీఈ సంధ్య, ఏఈ ప్రశాంతి, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ఎస్టీ విద్యార్థులకు సీట్లు కల్పించాలి

నవతెలంగాణ-స్టేషన్ ఘన్‌పూర్



డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ ఎస్సీ, బిసి బాలుర, బిసి బాలికల కళాశాల, పోస్ట్ మెట్రిక్ హాస్టళ్లలో గిరిజన విద్యార్థులకు అనుగుణంగా సీట్లసంఖ్య పెంచాలని కోరుతూ శుక్రవారం ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఆర్‌డీఓకు బీఆర్‌ఎస్వీ నియోజకవర్గ ఇంచార్జి లకావత్ చిరంజీవి ఆధ్వర్యంలో గిరిజన వి ద్యార్థులతో కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం లకావత్ చిరంజీవి మాట్లాడుతూ డివిజన్ కేంద్రంగా ప్రభుత్వ, ప్రైవేట్ జూనియర్, డిగ్రీ , పాలిటెక్నిక్ కళాశాలలో చదువుతున్న డివిజన్ పరిధిలోని ఎస్టీ కళాశాల (పోస్ట్ మెట్రిక్) హాస్టల్‌లేకపోవడంతో ఎస్సీ, బీసీ కళాశాల హాస్టల్లో ఎస్టీ విద్యార్థులకు రిజర్వేషన్ కోటాపెంచి సీటుకల్పించేవిధంగా తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్వీ మండల అధ్యక్షులు బొంకూరి మహేష్, బానోత్ తిరుపతి, మహేందర్, నవీన్, అశోక్,తిరుపతి, వేణు, కుమార్, దినేష్, హరికృష్ణ, గోపి, ప్రవీన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

పొగాకు ఉత్పత్తుల స్వాధీనం

నవతెలంగాణ-లింగాలఘనపురం



మండలంలోని చీటూరు గ్రామానికి చెందిన మల్కాపురం రవి తన కిరాణం షాపులో గుట్కాలు, తాంబాకు ప్యాకెట్లు అమ్ముతున్నారనే పక్కా సమాచారం మేరకు శుక్రవారం పోలీసులు తనిఖీచేసి అతని వద్ద గుట్కా,తంబాకు ఉత్ప త్తులను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ రాజు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ రవి సమాచారం మేరకు జనగామకు చెందిన విక్రమ్ సింగ్‌ను అరెస్ట్‌చేసి ఇద్దరి నుండి రూ.25వేల విలువైన గుట్కా, తంబాకు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి చట్టపరంగా దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.

క్యాంపు కార్యాలయం పనులను త్వరితగతిన పూర్తి చేయాలి : ఎమ్మెల్యే

నవతెలంగాణ-పాలకుర్తి




డబ్బు కార్యాలయం పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి అధికారులను ఆదేశించారు. మండల కేంద్రంలో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చేపడుతున్న మరమ్మతు పనులను శుక్రవారం కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి తో కలిసి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి సందర్శించి పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ ఆధునిక హంగులతో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మరమ్మతు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. యుద్ధ ప్రాతిపదికన పనులను వెంటనే పూర్తి చేయాలని అధికారులను, గుత్తేదారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల ఇన్చార్జి హనుమాండ్ల తిరుపతి రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరిగాని కుమారస్వామి గౌడ్, కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, ఆర్అండ్‌బిఅధికారులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ఎస్సైని కలిసిన బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-దేవరుప్పుల



మండల నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై సజన్ కుమార్‌ను బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్ శుక్రవారం పోలీస్ స్టేషన్ లో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. వారివెంట బీఆర్ఎస్ నాయకులు అలకుంట్ల యాదగిరి, గేమా నాయక్, దేవానాయక్, దశరథ, అబ్బసాయిలు తదితరులున్నారు.

బీఆర్ఎస్‌కు ఈజీఎస్ డైరెక్టర్ యాకయ్య రాజీనామా

నవతెలంగాణ-కొడకండ్ల

మండల కేంద్రం చెందిన మాజీఎంపీటీసీ దళితరత్న స్టేట్ డైరెక్టర్ అందే యాకయ్య తన పదవికి శుక్రవారం రాజీనామా చేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ తనకుపార్టీలో సరైనగుర్తింపు దక్కక పోవడంపై మన స్థాపానికి గురై కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరుగుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితలై టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేశారు. టిఆర్ఎస్ పార్టీలో భూకబ్జా చేసే వాళ్లకు కాంట్రాక్టర్లకు తొత్తులుగా పనిచేసే వారిని ఆ పార్టీ గుర్తించడం జరుగుతుందని పార్టీ కోసం కష్టపడ్డ నాయకులకు కార్యకర్తలకు సరైన గుర్తింపు లేదన్నారు. త్వరలో కాంగ్రెస్‌లో చేరబోతున్నట్లు ఆయన అన్నారు.

సంక్షిప్త వార్తలు...

ఆగస్టు 3న ధర్నా : యూటీఎఫ్

నవతెలంగాణ-మహబూబాబాద్

జిల్లా విద్యాశాఖలో కొనసాగుతున్న అక్రమ డిప్యూటేషన్ లను రద్దు చేసి పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని, ఆగస్టు 3న డీఈఓ కార్యాలయం ముందు చేపట్టే ధర్నాను విజయవంతం చేయాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఏ మురళీకృష్ణ, ఎస్కే యాకూబ్ తెలిపారు. శుక్రవారం మహబూబాబాద్‌లో జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌కు వినతిపత్రం ఇచ్చి వారు మాట్లాడారు. బోధనేతర పనులకు బోధనా సిబ్బందిని ఉపయోగిం చొద్దని జిల్లా విద్యాశాఖ అధికారికి అనేకమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకో వట్లేదని అన్నారు. ఇప్పటికైనా సమస్య పరిష్కరించకుంటే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు.

29న జిల్లా విస్తృతస్థాయి సమావేశం : సీపీఐ(ఎం)

నవతెలంగాణ-మహబూబాబాద్

ప్రజా సమస్యలు చర్చించేందుకు ఈనెల 29న జరిగే సీపీఐ(ఎం)శాఖ కార్యదర్శిల జిల్లా విస్తృతస్థాయి సమావేశాన్ని జయప్రదం చేయాలని పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సుర్జపు సోమయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణంలోని 29వ వార్డులో పార్టీ గుమ్ముడూరు-1,2,3శాఖ సమావేశాలు శాఖ కార్యదర్శి మట్టి నరేష్ అధ్యక్షతన జరిగాయి. స్థానిక వార్డు కౌన్సిలర్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ సూర్జపు సోమయ్య పాల్గొని మాట్లాడారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం దేశంలో శాంతిభద్రతలు లేకుండా మత ఘర్షణలు సృష్టి స్తుందని విమర్శించారు. కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తూ ప్రభుత్వ సంస్థలను ప్రైవేటుపరం చేస్తుందని అన్నారు. మణిపూర్‌లో జరిగిన సంఘటనలు పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. స్థానిక శాఖ నిర్మాణ బాధ్యులు అల్లి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు మంజూరు చేయాలని కోరారు. ఇంటి స్థలాలు లేని పేదలకు ఇంటి స్థలం ఇచ్చి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరారు.

బడ్జెట్‌లో గొల్లకుర్మలకు మొండిచేయి : జీఎంపీఎస్

నవతెలంగాణ-తొర్రూరు

గొల్ల కురుమల సంక్షేమానికి బడ్జెట్‌లో నిధులు కేటాయించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మొండి చేయి చూపుతోందని జీఎంపీఎస్ జిల్లా కార్యదర్శి బొల్లం అశోక్ విమర్శించారు. శుక్రవారం స్థానిక కార్యాలయంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లో గొల్ల కురుమలకు రెండో విడత గొర్రెల పంపిణీ పూర్తి చేస్తామని హామీ ఇచ్చి విస్మరించిందని అన్నారు. యాదవ కార్పొరేషన్‌కు రూ.50 కోట్లు కేటాయించినట్లు చూపుతున్నప్పటికీ ఈ నిధులు ఎలా ఖర్చు చేస్తారనే వివరణ లేదని అన్నారు. ప్రస్తుతం పశుసంవర్ధక శాఖకు (పశుపోషణ, మత్స్యశాఖకు కలిపి) 1,980 కోట్లు కేటాయించినట్లు చూపెట్టారన్నారు. ఈ డబ్బులు ఆ శాఖల ఉద్యోగులు, సిబ్బంది వేతనాలకే పోతాయని అన్నారు. మిగిలిన వాటి పరిస్తితి ఏంటన్నారు. ఇప్పటికైనా గొల్ల కురుమల సంక్షేమానికి, పశుసంవర్ధక శాఖకు సరిపడా నిధులు కేటాయించాలని కోరారు. లేదంటే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

మేలు చేయని కేంద్ర బడ్జెట్ : సీపీఐ(ఎం)

నవతెలంగాణ- ఇనుగుర్తి

కేంద్ర బడ్జెట్‌తో తెలంగాణ రాష్ట్రానికే మేలు చేకూరదని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు మార్తినేని పాపారావు అన్నారు. ఇనుగుర్తి మండల కేంద్రంలోని సీపీఐ(ఎం) గ్రామ శాఖ సమావేశం గంజి సంజీవరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్ర, ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తెలంగాణతోపాటు కర్నాటక, కేరళ, తమిళనాడు నిధులు కేటాయింపులో అన్యాయం చేసిందని అన్నారు. ఎన్‌డిఏలో భాగస్వాములైన ఆంధ్రప్రదేశ్, బీహార్ రాష్ట్రాలకు అధిక మొత్తంలో నిధులు కేటాయించి, తెలంగాణ రాష్ట్రాన్ని విస్మరించిందని అన్నారు. తెలంగాణలో కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ, మహబూబాబాద్ లోని బయ్యారం ఉక్కు పరిశ్రమ ఊసే లేదని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 8 మాసాలు కావస్తున్న ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడిందని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని అన్నారు. ఆవుల వెంకన్న, కావటి నరసయ్య, తోట యాకమ్మ, బూర సాయిలు, ఉప్పలయ్య,జన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

రైతుల కల సాకారం : కాంగ్రెస్

నవతెలంగాణ-గూడూరు

రైతుల కలను సాకారం చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారానే సాధ్యమైందని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి వాంకుడు కొమ్మాల నాయక్ అన్నారు శుక్రవారం గూడూరు గ్రామపంచాయతీ పరిధిలో నాట్లు వేస్తున్న మహిళా రైతు సోదరులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , సహచర మంత్రులు, మహబూబాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ భుక్య మురళినాయక్ సహకారంతో రైతు రుణమాఫీ చేసిన సందర్భంగా రైతులకు రైతు కూలీలకు రుణమాఫీ సందేశాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి, జిల్లా యూత్ వైస్ ప్రెసిడెంట్ చంటి స్వామిలి, గూడూరు టౌన్ ప్రెసిడెంట్ రాసమల్ల యాకయ్య మండల కార్యదర్శి సూర శీను, సునీల్ వెంకట్ రెడ్డి, మాజీ వార్డు మెంబర్ వాంకుడోత్ శ్రీను తదితులు పాల్గొన్నారు.

'స్మిత సభర్వాల్'ను అరెస్ట్ చేయాలి : ఎన్పీఆర్డీ

నవతెలంగాణ-మహబూబాబాద్

వికలాంగులను కించపరిచిన ఐఏఎస్ స్మిత సభర్వాల్‌ను అనర్హురాలిగా ప్రకటించాలని, తక్షణమే కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని ఎన్పీఆర్డీ డిమాండ్ చేసింది. శుక్రవారం మహబూబాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఎన్పీఆర్డీ ఆధ్వర్యంలో ఫిర్యాదు చేసి జిల్లా అధ్యక్షులు వర్రె బాలకృష్ణ మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ఆర్థికశాఖ కార్యదర్శిగా పని చేస్తున్న సీనియర్ ఐఏఎస్ అధికారి స్మిత సభర్వాల్ వికలాంగులను కించపరిచే విధంగా ట్విట్టర్‌లో పోస్ట్ పెట్టడం సరికాదని అన్నారు. తన వైఖరి మార్చుకోకుంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాదాసు నరేష్, పి నాగరాజు, సరిత తదితరులు పాల్గొన్నారు.

ఎడ్జెర్లలో పిచ్చి కుక్కకాటుకు మహిళ మృతి

నవతెలంగాణ- మరిపెడ

మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం ఎడ్జెర్ల గ్రామంలో పిచ్చి కుక్క కాటుకు గురైన మహిళ జంగం పులమ్మా(50) చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన కథనం ప్రకారం జంగం పూలమ్మ జులై 5వ తేదీన పిచ్చికుక్క కాటుకు గురైంది. మహబూబాబాద్ ఆస్పత్రిలో చికిత్స చేయించుకుంది. 15 రోజుల తర్వాత మళ్ళీ పరిస్థితి విష మంగా మారడంతో ఆమెను వరంగల్ ఎంజిఎంకు తీసుకెళ్లారు. అక్కడ పరిస్థితి విషమించి గురువారం రాత్రి మృతిచెందింది. కాగా ఆమె మృతి పట్ల గ్రామస్తులు ఆందోళనకు గురవుతున్నారు.

ప్రజల ప్రాణాలు కాపాడాలి : సీపీఐ(ఎం)

నవతెలంగాణ మహబూబాబాద్

కుక్కల దాడి నుండి ప్రజల ప్రాణాలను కాపాడాలని సీపీఐ(ఎం) మహబూ బాబాద్ పట్టణ కార్యదర్శి భానోత్ సీతారాం నాయక్ కోరారు. శుక్రవారం పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక మున్సిపాలిటీ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం పట్టణ కార్యదర్శివర్గ సభ్యులు చీపిరి యాకయ్య అధ్యక్ష తన జరిగిన కార్యక్రమంలో సీతారాంనాయక్ మాట్లాడారు. పట్టణంలో కుక్కలు, కోతుల దాడుల్లో చాలామందికి గాయాలవుతున్నాయని, కొందరు చనిపోయిన ఘటనలున్నాయని అన్నారు. తక్షణమే అధికారులు నివారణ చర్యలు తీసుకోకుంటే ఆందోళనలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శివర్గ సభ్యు లు అల్లి శ్రీనివాస్ రెడ్డి, రావుల రాజు, హేమనాయక్, పట్టణ కమిటీ సభ్యులు కుమ్మరి కుంట్ల నాగన్న, బానోతు వెంకన్న, తోట శ్రీనివాస్, ఎర్ర శ్రీనివాస్, బుర్గుల లక్ష్మణ్, గడిపల్లి శ్యామ్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.26బిఆర్ఎమ్-1: చైర్మన్ ను సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు

నాయుడు సత్యంను కలిసిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-బయ్యారం

తెలంగాణ రాష్ట్ర హస్తకళల అభివద్ధి కార్పొరేషన్ చైర్మన్ నాయుడు సత్యంను శుక్రవారం మండల కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బయ్యారం సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి, ఖమ్మం కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు జావిద్, కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి భూక్య ప్రవీణ్ నాయక్, మాజీ మండల అధ్యక్షులు వేల్పుల శ్రీనివాస్, తమ్మిశెట్టి వెంకటపతి తదితరులు పాల్గొన్నారు.

బయ్యారం మండల కేంద్ర వాసి ప్రమోద్‌కుమార్‌కు పీహెచ్‌డీ



నవతెలంగాణ-బయ్యారం

మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండల కేంద్రానికి చెందిన ఉమ్మగాని ప్రమోద్‌కుమార్ వృక్షశాస్త్రంలో బీయూ యూనివర్సిటీ నుంచి పీహెచ్‌డీ పట్టా పొందాడు. ఫిటోకెమికల్ అనాలసిస్, ఫార్మాకోలాజికల్ ఎవల్యూషన్ ఆఫ్ మెడిసినల్ ప్లాంట్స్ పై చేసిన రీసెర్చ్‌కు గాను బీయూ యూనివర్సిటీ నుంచి పీహెచ్‌డీ పట్టా పొందారు. ఉమ్మగాని ప్రమోద్‌కుమార్ బయ్యారం గ్రామానికి చెందిన విద్యార్థి. కష్టపడి చదువుకొని ప్రైవేటు జాబ్ చేసుకుంటూ పీహెచ్‌డీ పట్టా పొందాడు. ఈ సందర్భంగా నారాయణ సెంట్రల్ ఆఫీస్ ఓక్యూబీ టీం సభ్యులు, స్నేహితులు, కుటుంబ సభ్యులు ఆయనను అభినందించారు.

చెరువు నిండలే.. వాగు పారలే !

నవతెలంగాణ- తొర్రూర్ రూరల్

ఇప్పుడు భారీ వర్షాలు కురిసే సమయం. చెరువులు, కుంటల్లో సమృద్ధిగా నీరు చేరి నిండుకుండలా కనిపించాలి కానీ, ఈ వర్షాకాలంలో జూన్ నుండి ఇప్పటివరకు భారీ వర్షం పడకుండానే ముసురు మాత్రమే పడుతోంది. ఇందుకు మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ డివిజన్ నిదర్శనం. డివిజన్ పరిధి చెరువులు ఖాళీగా దర్శనమిస్తున్నాయి ఒక్క చెరువు కూడా 100 శాతం నిండలేదు.

తొర్రూర్ మండలంలో 58 చెరువులు ఉండగా దాని కింద 6,121 ఎకరాల ఆయకట్టు ఉంది. 100 ఎకరాల పైన ఆయకట్టుకు నీరు అందించే 15 చెరువులకు ఒక చెరువు కూడా పూర్తిస్థాయిలో నిండలేదు. 15 చెక్‌డ్యామ్‌లు ఉండగా



పూర్తిస్థాయిలో నిండలేదు. 20 చెరువులు 50 శాతం నిండాయి. భారీ వర్షాలు కొడితే తప్ప ఒక చెరువు కూడా ఈ పరిస్థితుల్లో నిండే అవకాశం లేదని రైతులు పేర్కొంటున్నారు. ప్రతి దినం మోస్తరు వానలు పడినా చెరువులు కుంటలు, వాగుల్లో నీరు కరువైంది. భారీ వర్షాలు పడకపోవడంతో ఈ వానాకాలంలో వరి సాగు ఏ విధంగా చేయాలంటూ రైతులు తలలు పట్టుకుంటున్నారు. కేవలం బావులు, బోర్ల కింద మాత్రమే వరి నాట్లు వేస్తున్నారు. పత్తి మొక్కజొన్న ఇతర పంటలకు ఈ వానలు సరిపోతాయి. కానీ, చెరువులు, కట్టు కాలువలు, ఆకెరువాగు, పాలేరు వాగు కింద వరి సాగు చేసే రైతన్నకు తిప్పలు తప్పడం లేదు ఎప్పుడు భారీ వర్షాలు పడతాయా చెరువులు ఎప్పుడు నిండుతాయా అని ఆకాశానికి ఎదురుచూస్తూ రైతన్న దిగాలు పడుతున్నాడు.

రైతులను ఆదుకోవాలి..

ఈ వర్షాకాలంలో ఎన్నడూ లేని విధంగా ముసురు మాత్రమే నెలకొంది. వర్షాకాలంలో బోరుబావుల కింద కొంతమంది రైతులు నాట్లు వేసుకున్నారు. కానీ వాగులు చెరువుల మీద ఆధారపడి సాగు చేసే రైతన్న నష్టపోవాల్సి వస్తుంది. ప్రభుత్వం చెరువులు, కుంటలను నింపి రైతులను ఆదుకోవాలి. ఇప్పటికే వర్షాకాలం ప్రారంభమై ఈ నెలాఖరు వరకే వరి నాట్లు పూర్తి చేయాలని వ్యవసాయ అధికారులు చెబుతున్నారు. ఆలస్యమైతే దిగుబడి త గ్గుతుందని అధికారులు సూచిస్తున్నా రు. పంటలు పండించడానికి నీరు లేక పోవడంతో రైతులు ఆందోళన చెందు తున్నారు. రైతు భరోసా నిధులు వెంట నే విడుదల చేసి అన్నదాతలను ఆదుకోవాలి.



-ఎండీ యాకూబ్, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి

పేదలను అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే యశస్విని -ఝాన్సిరెడ్డి



నవతెలంగాణ-తొర్రూరు

రాష్ట్రంలో ఉన్న పేదలను ఆర్థికంగా అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని-ఝాన్సీరెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేసారు. పాలకుర్తి నియోజకవర్గ పరిధి వివిధ మండలాలకు చెందిన అనారోగ్యానికి గురైన వివిధ గ్రామాలకు చెందిన 51మంది బాధితులకు మంజురైన రూ.11లక్షల81వేల500 విలువైన చెక్కులను అందజేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆరోగ్య శ్రీ పథకం ద్వారానే కాకుండా ఆరోగ్య శ్రీ పథకం వర్తించని వ్యాధులకు, పేదలను ఆదుకోవడం కోసం సీఎం రేవంత్ రెడ్డి లక్షల రూపాయలను మంజూరు చేస్తున్నారని తెలిపారు. ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం రూపొందించిన పథకాలను ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో ప్రజాకర్షక పథకాల రూపకల్పన చేసిన సీఎం ప్రజా సంక్షేమం, బంగారు తెలంగాణ లక్ష్యంగా ముందుకు సాగుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ రామచంద్రయ్య, వైస్ చైర్మెన్ సురేందర్ రెడ్డి, బ్లాక్ అధ్యక్షులు అమ్యా నాయక్, రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షులు సుంచు సంతోష్, పట్టణ అధ్యక్షులు రాజశేఖర్, రవీందర్‌రెడ్డి, సురేష్‌నాయక్, గిరగాని కుమార స్వామి, ముద్దసాని సురేష్, నల్ల శ్రీరామ్, పట్టణ వార్డు కౌన్సిలర్లు, పార్టీ గ్రామఅధ్యక్షులు, తాజా మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ సీనియర్ నాయకులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



'మాదాపురం రోడ్లన్నీ బురదమయం'

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ మండలం మాదాపురం గ్రామంలో రోడ్ల నిర్మాణం అస్తవ్యస్తంగా ఉందని, చిన్నపాటి వర్షానికే బురదమయమై నడవలేని పరిస్థితి ఉందని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి దుడ్డెల రామ్మూర్తి విమర్శించారు. కేవీపీఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామాన్ని సందర్శించి ఆయన మాట్లాడారు. దళిత వాడలో రోడ్లన్నీ బురదమయం కావడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రోడ్లకు ఇరువైపులా చెత్తాచెదారం పేరకపోవడంతో దోమలు వృద్ధి చెంది రోగాలు ప్రబలే అవకాశం ఉందన్నారు. వెంటనే రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆరూరి శ్రీనివాస్, సమ్మయ్య ఎలేందర్, యాకన్న, వెంకన్న, తిరుపతయ్య పాల్గొన్నారు.

ఆర్టీసీ పరిరక్షణ ఉద్యమ కేసులు భేషరతుగా ఎత్తివేయాలి

- రద్దు చేసిన కార్మిక సంఘాలను పునరుద్ధరించాలి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్
- సీపీఐ జిల్లా కార్యదర్శి బి విజయసారథి



నవతెలంగాణ-మహబూబాబాద్

ఆర్టీసీ పరిరక్షణ ఉద్యమ కేసులను ప్రభుత్వం భేషరతుగా ఎత్తివేయాలని, రద్దు చేసిన కార్మిక సంఘాలను పునరుద్ధరించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, సీపీఐ జిల్లా కార్యదర్శి బి విజయ సారథి కోరారు. గతంలో మహబూబాబాద్ లో ఆర్టీసీ పరిరక్షణ కోసం జరిగిన ఉద్యమంలో 50 మంది వామపక్ష పార్టీల నాయకులపై నమోదైన కేసుల్లో భాగంగా శుక్రవారం మానుకోట కోర్టుకు హాజరయ్యారు. ఈ సదర్భంగా వారు మాట్లాడుతూ ఆర్టీసీ పరిరక్షణకు శాంతియుతంగా ఆర్టీసీ కార్మికులు సీపీఐ, సీపీఐ(ఎం) వామపక్ష పార్టీలతో కలిసి ఆందోళన చేస్తున్న క్రమంలో నాటి కేసీఆర్ ప్రభుత్వం ఉక్కు పాదం మోపి అక్రమంగా కేసులు పెట్టి జైలలో పెట్టిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అనేకమంది ఆర్టీసీ ఉద్యోగులు ఆత్మహత్యలు చేసుకుని మరణించినా నిరంకుశంగా వ్యవహరించారని అన్నారు. నాడు ఆర్టీసీ కార్మికులను వామపక్ష నేతలు అన్ని విధాల ఆదుకున్నట్లు చెప్పారు.ఆర్టీసీలో గుర్తింపు కార్మిక సంఘాలను కూడా రద్దుచేసి ప్రశ్నించే గొంతులను నొక్కారన్నారు. అయినా కూడా ఆర్టీసీ కార్మికులు వామపక్ష పార్టీల నేతలు భయపడకుండా ఉద్యమించి ఆర్టీసీని కాపాడుకున్నారని అన్నారు. దాని ఫలితమే నేడు కేసీఆర్ గద్దె దిగాడని అన్నారు. నాడు కెసిఆర్ పెట్టిన అక్రమ కేసులన్నింటిని కాంగ్రెస్ ప్రభుత్వం బేషరతుగా ఎత్తివేయాలని, ఆర్టీసీలో గుర్తింపు కార్మిక సంఘాలను మళ్ళీ కొనసాగించాలని డిమాండ్ చేశారు. కోర్టుకు హాజరైన వారిలో సీపీఐ, సీపీఐ(ఎం) నాయకులు బి అజయ్ సారధి రెడ్డి, పెరుగు కుమార్ రేషపల్లి నవీన్, చింతకుంట్ల వెంకన్న, మామిండ్ల సాంబలక్ష్మి, సమ్మెట రాజమౌళి, ఆర్టీసీ ఉద్యోగులు నాగయ్య, రమాదేవి,తదితరులు హాజరయ్యారు.

బస్టాండ్ ప్రాంగణం బురదమయం

ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు



నవతెలంగాణ-గూడూరు

మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణం బురదమయంగా మారింది. గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలతో బస్టాండ్ ప్రాంగణం అంతా వచ్చిపోయే బస్సుల ద్వారా బురదగా మారింది. దీంతో బస్టాండ్‌లోకి ప్రయాణికులు వెళ్లాలన్నా... బయటకు రావాలన్నా ఇబ్బందులకు గురవుతున్నారు. గత సంవత్సరం మరమతులు చేపట్టి బస్టాండ్‌లోకి బస్సులు వెళ్లే విధంగా చర్యలు తీసుకున్నప్పటికీ వర్షాకాలంలో బురదమయమైన బస్టాండ్ ప్రాంగణాన్ని పట్టించుకోకపోవడం గమనార్హం. ఆర్టీసీ ప్రయాణ ప్రాంగణమంతా తక్షణమే క్రషర్ డస్ట్‌తో చదును చేసి సమస్యను పరిష్కరించాలని పలువురు ప్రయాణికులు కోరుతున్నారు.






నూతన కార్యవర్గం ఎన్నిక : యూటీఎఫ్

నవతెలంగాణ-తొర్రూరు

టీఎస్ యూటీఎఫ్ తొర్రూరు మండల నూతన కార్యవర్గ ఎన్నిక స్థానిక యుటిఎఫ్ భవనంలో శుక్రవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా యుటి ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఏ మురళీకృష్ణ పాల్గొని ఏకగ్రీవంగా ఎన్నుకున్న మం డల కమిటీని ప్రకటించారు. అధ్యక్షులుగా కొండా నాగమల్లయ్య, ఉపాధ్య క్షులుగా ఈ మల్లయ్య, ఓ చైతన్య, కోశాధికారిగా పియాకేందర్, ప్రధాన కార్య దర్శిగా ఎండి రఫీ, కార్యదర్శులుగా జీ.వనజ, సిహెచ్ శంకర్, టి రాములు, పర్వీన్ బేగం లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పూర్వ ప్రధాన కార్యదర్శి యాకోబు, ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ కన్వీనర్ రంజిత్ కుమార్, బంధు యాకయ్య, బంధు నారాయణ తదితరులు పాల్గొన్నారు.

రెడ్డి జాగృతి జిల్లా ప్రధాన కార్యదర్శిగా విక్రంరెడ్డి

నవతెలంగాణ- తొర్రూర్ రూరల్



రెడ్డి జాగృతి మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా మండలంలోని అమ్మాపురం గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ ముద్దం విక్రమ్ రెడ్డి నియమితులయ్యారు. తొర్రూరు రెడ్డి సంఘం అధ్యక్షులు, రెడ్డి జాగృతి ప్రధాన కార్యదర్శిగా విక్రం రెడ్డి.. రెడ్డి సంక్షేమం కోసం పాటుపడ్డాడని రాష్ట్ర నాయకత్వం గ్రహించి జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించినట్టు ఆ సంఘం జిల్లా అధ్య క్షుడు సురేందర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ పేద రెడ్డి కులస్తుల సంక్షేమం కోసం పాటుపడతానని, రెడ్డి కులస్తులకు ప్రభుత్వం నుం డి వచ్చే సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేస్తానన్నారు. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర, జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-నెల్లికుదురు

పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ అరిగకూటి శ్రీనివాస రెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మర్సకట్ల అనిల్ కుమార్ అన్నారు. శుక్రవారం కళాశాల ఆవరణలో స్వచ్ఛ భారత్ నిర్వహించి పిచ్చి మొక్కలను, ముళ్ళ పొదలను తొలగించే కార్యక్ర మాన్ని చేపట్టారు. ఇంటి పరిసర ప్రాంతంలో నీటి నిల్వలు లేకుండా చూసు కోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు బంటు కవి రాజు, రఘురాం, భుక్యా నాగేశ్వర రావు, పెద్దూరి వెంకటేశ్వర్లు, ఎనమాల సుధాకర్, లడే మహేందర్, కందికొండ బాబు, దేశెట్టి యాకన్న, సుభాష్, కూన సతీష్, అధ్యాపకేతరులు లక్ష్మణ్, ప్రదీప్, రమ, వెన్నెల పాల్గొన్నారు.

కార్యకర్తలే పార్టీకి పట్టుకొమ్మలు : కాంగ్రెస్

నవతెలంగాణ-పెద్దవంగర

కార్యకర్తలే పార్టీకి పట్టుకొమ్మలని, ఆపదలో వారిని అన్ని విధాల కంటికి రెప్పలా కాపాడుకుంటామని పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి హనుమండ్ల ఝాన్సీ రాజేందర్‌రెడ్డి అన్నారు. గంట్లకుంట గ్రామానికి చెందిన కాంగ్రెస్ సోషల్ మీడియా మండల ఇన్‌చార్జి ఎరుకలి సమ్మయ్య తండ్రి చంద్రమౌళి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. బాధిత కుటుంబాన్ని శుక్రవారం ఆమె పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు. అనంతరం మృతుడి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఆమె వెంట కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్, కాంగ్రెస్ మండల ఇంచార్జ్ విజయ్ పాల్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హమ్య నాయక్, నాయకులు రంగు మురళిగౌడ్, సైదులుగౌడ్, శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి పూర్ణచందర్, తదితరులు ఉన్నారు.

రోడ్డుపై పడిన చెట్టు... తొలగించిన పోలీసులు

నవతెలంగాణ-నెల్లికుదురు



ఇటీవల వీచిన గాలికి తొర్రూర్ వెళ్లే ప్రధాన రహదారిపై చెట్టు పడిపోవడంతో అడ్డంగా ఉండి ప్రయాణీలకు ఇబ్బందిగా ఉండడంతో వెంటనే నెల్లికుదురు పోలీస్ సిబ్బంది తొలగించినట్లు ఎస్సై సిహెచ్ రమేష్ బాబు తెలిపారు. శుక్రవారం ఏఎస్ఐ యాకన్న తన సిబ్బందితో కలిసి చెట్టును తొలగించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొర్రూరు వెళ్లే ప్రధాన రహదారిపై గాలి దుమారానికి విరిగి అడ్డంగా పడి ఉండడంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారని , గమనించి చెట్టును తొలగించామన్నారు. ఈ కార్యక్రమంలో యాకస్వామి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

యువత స్వయం ఉపాధి వైపు పయనించాలి

కాంగ్రెస్ సీనియర్ నాయకులు శ్రీనివాస్

నవతెలంగాణ-పెద్దవంగర



యువత స్వయం ఉపాధి వైపు పయనించాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు తోటకూరి శ్రీనివాస్ అన్నారు. మండలంలోని అవుతాపురం గ్రామంలో శుక్రవారం బిస్మిల్లా చికెన్ సెంటర్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ.. నేటి పోటీ ప్రపంచంలో యువత ప్రభుత్వ ఉద్యోగాలతో పాటుగా, స్వయం ఉపాధి అవకాశాలను సృష్టించుకోవాలన్నారు. కార్యక్రమంలో గ్రామ మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండీ హెూలిమియా, షరీఫ్, శాలివాహన సంఘం అధ్యక్షుడు పాలబిందెల సంపత్, ఉపాధ్యక్షుడు పగిడిపాల గోపాల్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ కాసోజు సోమా చారి తదితరులు పాల్గొన్నారు.

వరి నాట్లు వేసి మహిళల నిరసన



నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూరు మున్సిపాలిటీ పరిధి 9వ వార్డు గోశాల ముందు సీసీ రోడ్డు ఏర్పాటు చేయాలని కోరుతూ స్థానికులు శుక్రవారం బురద మయంగా ఉన్న రోడ్డుపై వరి నాట్లు వేసి వినూత్న నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిసి రోడ్డు కోసం మున్సిపల్ కమిషనర్,స్థానిక కౌన్సిలర్ కు పలుమార్లు చెప్పినప్పటికీ పట్టించుకోలేదని వాపోయారు. దీంతో తేలికపాటి వర్షాలకే రహదారి చిత్తడిగా మారి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. తమ ప్రాంతంలో సదరు కాంట్రాక్టర్ సీసీ రోడ్ల నిర్మాణానికి ప్లాంట్ ఏర్పాటు చేయడంతో వాహనాల రాకపోకల్లతో రోడ్డంతా గుంతలమయంగా మారిందని అన్నారు. ఇండ్లు ఉన్న దగ్గర సీసీ రోడ్డు వేయకుండా ఖాళీ ప్లాట్లు ఉన్న ప్రాంతంలో రోడ్లు వేస్తున్నారని ఆరోపించారు. సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి గృహాలు ఉన్నచోట సీసీ రోడ్లు వేయాలని కోరారు. స్థానికులు గూడెల్లి ప్రేమలత, మోటం శివ, మోటం లక్ష్మి, దండే అరుణ, ప్రవీణ రాణి, జీలకర పూలమ్మ, లింగమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీఓకు శుభాకాంక్షలు : మల్టీపర్పస్ వర్కర్లు



నవతెలంగాణ - మరిపెడ

మహబూబాద్ జిల్లా మరిపెడ మండలానికి కొత్తగా బదిలీపై వచ్చిన ఎంపీడీవో పి విజయ, అట్లాగే ఎంపీ ఓ సోమ్లనాయక్ లను శుక్రవారం మల్టీపర్పస్ వర్కర్స్ మార్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారికి పుష్ప గుచ్ఛంతో శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) మండల అధ్యక్షులు ఎస్కే జానీమియా , కార్యదర్శి అలవాల యాదగిరి, నాయకులు వేణుగోపాల చారి, నరేష్,, గంగుల మహేష్,, వివిధ గ్రామాల నుండి హాజరైన మల్టీపర్పస్ వర్కర్లు పాల్గొన్నారు.

నవతెలంగాణ
6
వరంగల్-ములుగు
శనివారం జులై 27, 2024 www.navatelangana.com

నరక ప్రాయంగా మారిన జాతీయ రహదారి

పట్టించుకోని ఆర్అండ్బీ అధికారులు

నవతెలంగాణ-పర్వతగిరి

వరంగల్-ఖమ్మం జాతీయ రహదారి వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలో గుంతల మయమై మత్యు రహదారిగా మారుతోంది. ఈ ప్రాంతంలో అను నిత్యం ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. సంబంధిత అధికారులు మాత్రం ఏ మాత్రం పాటించుకోవడం లేదని విమర్శలు వస్తున్నాయి. ఈ జాతీయ రహదారిపై నిరంతరం పలు వాహనాల రాకపోకలు సాగించే ఈ నేపథ్యం ప్రయాణికులకు నిత్యం నరకం చూడాల్సిన దుస్థితి దాపురించింది. వర్షాకాలం కావడంతో నీటి గుంతలు సైతం కనిపించడం లేదని వాహన చోదకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే ఈ రోడ్డుపై ఎన్నో ప్రమాదాలు జరిగి ఎంతో మంది ప్రాణాలు కోల్పోయారు. అయినప్పటికీ అధికారులు పట్టించుకోకపోవడంపై ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు నిద్ర మత్తును వీడి వెంటనే స్పందించి మరమ్మతులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.



'నిమ్మగడ్డ'కు పలువురి పరామర్శ

నవతెలంగాణ-సంగెం

బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, వరంగల్ జిల్లా రెడ్‌క్రాస్ చైర్మన్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్‌రావు తండ్రి నిమ్మగడ్డ సుబ్బారావు ఇటీవల మరణించగా స్వగ్రామం గుంటూరుపల్లి గ్రామంలో దశ దినకర్మ కార్యక్రమానికి పలువురు మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, చైర్మన్లు హాజరై వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు చల్లా ధర్మారెడ్డి, అరూరి రమేష్, దాస్యం వినయ్‌భాస్కర్, బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు గరికపాటి మోహన్‌రావు, ఎమ్మెల్సీలు పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, బస్వరాజు సారయ్య, వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్‌రావు, నాగుర్ల వెంకటేశ్వరరావు, మర్రి యాదవరెడ్డి, కర్ర వాసుదేవరెడ్డి, స్థానిక కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ-సంగెం

ఇటీవల మృతి చెందిన మెట్టుపల్లి భాస్కర్ కుటుంబానికి రూ.7,1730 రూపాయల ఆర్థిక సాయాన్ని సంగెం గ్రామస్తులు అందజేశారు. క్యాన్సర్‌తో బాధపడుతూ హాస్పటల్లో అనేక ఖర్చుల పాలైన కుటుంబానికి, వాట్సాప్ గ్రూప్‌ల ద్వారా సహాయం చేయాలని స్థానిక యువకుడు పులి రాజశేఖర్ విన్నవించుకోక దాతల సహకారంతో ఆ కుటుంబానికి విరాళాలు సేకరించారు. తద్వారా వచ్చిన డబ్బులు, మొత్తం రూపాయలు 7,1730 అందులోనుండి 5,0000 రూపాయలు యూనియన్ బ్యాంకులో డిపాజిట్ చేసి, మిగతా డబ్బులు 21,730 మృతుడి తల్లి, కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కందకట్లనరహరి, మెట్టుపల్లి రమేష్, కోడూరి సదయ్య, ఆగపాటి రాజు, ఏలియా, మునుకుంట్ల మోహన్, ప్రవీణ్, గుండేటి వాసు, తదితరులు పాల్గొన్నారు.



కనకయ్యకు కాంగ్రెస్ నాయకుల పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని జమాల్‌పురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల ఎస్సీ సెల్ నాయకుడు జిల్లా కనకయ్యకు ఇటీవల ఎడమ కాలుకు గాయమై చికిత్స పొంది ఇంటికి వచ్చిన క్రమంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి దబ్బెట నరసయ్య, మండల కన్వీనర్ నరుకుడు రవీందర్ పరామర్శించి ఆయనకు మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు దండంపల్లి సైదులు, నాయకులు బొట్ల కనకరాజు, తాళ్ల రమేష్, కందికట్ల స్కైలాబ్, తక్కెలపల్లి జంపయ్య, జిల్లా కుమార్, గడ్డం బాబు, రేషన్ డీలర్, మైనార్టీ సెల్ నాయకురాలు ఎస్కే సుల్తానా పాల్గొన్నారు.



అరుదైన శస్త్ర చికిత్సతో మూడు కిలోల కంతి తొలగింపు

నవతెలంగాణ-పర్వతగిరి

వరంగల్ జిల్లా వర్ధన్నపేట పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర మల్టీస్పెషల్ ఆస్పత్రిలో శుక్రవారం మండలంలోని ఇల్లంద గ్రామానికి చెందిన పాకనాటి అనసూయకు తొడ భాగంలో కంతి ఏర్పడి గత కొంత కాలంగా తీవ్ర ఇబ్బంది పడుతుంది. ఈ క్రమంలో ఆమెకు డాక్టర్ రాజనరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో వైద్యుల బృందం అరుదైన శస్త్ర చికిత్స చేసి మూడు కిలోల కంతిని తొలగించారు. దీంతో ఆమె బంధువులు, సన్నిహితులు డాక్టర్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించాలి

నవతెలంగాణ-పర్వతగిరి

సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పిస్తే పూర్తిగా చెక్ పెట్టవచ్చని వర్ధన్నపేట అదనపు ఎస్సై ఎం.రాజు తెలిపారు.వర్ధన్నపేట ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో శుక్రవారం ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆన్‌లైన్ వేదికగా సైబర్ నేరగాళ్ల అమాయకులను మోసం చేస్తున్నారని తెలిపారు. సోషల్ మీడియాలో స్నేహితులు, బంధువుల పేర్లపై బ్యాంకు ఖాతా తెరిచి అత్యవసరంగా డబ్బు కావాలని, లక్షలు, కోట్ల విలువైన లాటరీ తగిలిందని, ముందుగా కొంత డబ్బు చెల్లించాలని, తదితర మాయమాటలతో డబ్బు దండుకుంటున్నారని చెప్పారు. సైబర్ నేరాల బారిన పడి డబ్బు పోగొట్టుకుంటే బాధితులు వెంటనే జాతీయ హెల్ప్ లైన్ టోల్ ఫ్రీ 1930తో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహిస్తున్న వెబ్‌సైట్స్ లేదా స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని తెలిపారు.



ఘనంగా కార్గిల్ విజయ దివస్

నవతెలంగాణ-కాశిబుగ్గ

కాశిబుగ్గలోని శ్రీసాయి విజ్ఞాన భారతి హైస్కూల్ లో శుక్రవారం విజయ్ దివాస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు కొవ్వొత్తులతో అమర జవాన్లకు నివాళులు అర్పించారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ సామల శశిధర్‌రెడ్డి మాట్లాడుతూ భారతదేశంలో పుట్టిన ప్రతి ఒక్కరూ విద్యార్థి దశనుండే దేశభక్తి కలిగి ఉండి దేశానికి సేవ చేయాలన్నారు. ఉగ్రవాదులతో కలిసి కాశ్మీర్లోని కార్గిల్ సెక్టర్‌ను ఆక్రమించిన పాకిస్తాన్ సైన్యాన్ని ఇండియన్ ఆర్మీ తరిమి కొట్టిందన్నారు. ఈ యుద్ధంలో అమర జవాన్ల త్యాగాలను స్పందించుకుంటూ ప్రతి జూలై 26న కార్గిల్ విజయ దివాస్ వేడుకలను జరుపుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



డివిజన్‌లోని సమస్యలు పరిష్కరించాలి

- బీజేపీ జిల్లా ఉపాధ్యక్షురాలు కాసు శిల్ప

నవతెలంగాణ-కాశిబుగ్గ

గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్‌లోని వివిధ కాలనీలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని బిజెపి వరంగల్ జిల్లా ఉపాధ్యక్షురాలు కాసు శిల్ప డిమాండ్ చేశారు. శుక్రవారం ఏనుమాములలో బిజెపి డివిజన్ అధ్యక్షుడు కొత్తకొండ రాజు అధ్యక్షతన జరిగిన సమావేశానికి హాజరైన కాసు శిల్ప మాట్లాడుతూ డివిజన్‌లో మిషన్ భగీరథ పనులు పూర్తి కాలేదు అన్నారు. సుందరయ్యనగర్‌లో బస్తీ దవాఖాన, పార్కులు, సీసీ రోడ్లు నిర్మించాలని అన్నారు. ఏనుమాములలో తోళ్ల పరిశ్రమల వల్ల వస్తున్న దుర్వాసనను అరికట్టాలని, ఎన్టీఆర్ నగర్, ఏనుమాముల బాలాజీ నగర్‌లలో స్మశాన వాటిక నిర్మించి తగిన సౌకర్యాలు కల్పించాలన్నారు.

కరాటేలో తోపనపల్లి విద్యార్థుల ప్రతిభ

అభినందించిన పోలీస్ కమిషనర్

నవతెలంగాణ-నెక్కొండ

హైదరాబాద్‌లోని కోట్ల విజయభాస్కర్‌రెడ్డి ఇండోర్ స్టేడియంలో జరిగిన అంతర్జాతీయ స్థాయి కుంగ్‌ఫు కరాటే, తైక్వాండో పోటీల్లో వరంగల్ జిల్లా నెక్కొండ మండలం తోపనపల్లి గ్రామానికి చెందిన స్పార్క్ కుంగ్-ఫూ అకాడమీకి చెందిన విద్యార్థినిలు ప్రతిభ చాటి మొదటి స్థానంలో నిలిచి గోల్డ్ మెడల్స్ సాధించినట్లు కుంగ్‌ఫూ కోచ్ గడ్డల రాజు తెలిపారు. కటాస్ అండర్ 14, 12, 9, విభాగంలో మొత్తం 10మంది విద్యార్థినిలు పాల్గొనగా 10మంది మొదటి బహుమతులుగా గోల్డ్ మెడల్స్ సాధించగా వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా విద్యార్థులను, కోచ్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో కుంగ్‌ఫూ కోచ్ గడ్డల రాజు, స్పార్క్ కుంగ్- ఫు అకాడమీ చీఫ్ ఇన్స్పక్టర్, ఎగ్జామినర్ ఆర్. కోటేశ్వర్, కానిస్టేబుల్ సునీల్ పాల్గొన్నారు.



దమ్ము చక్రాలతో ధంసమవుతున్న రహదారులు

నిబంధనలు తుంగలో తొక్కుతున్న ట్రాక్టర్ యజమానులు

పట్టించుకోని అధికారులు

నవతెలంగాణ-చెన్నారావుపేట

వ్యవసాయ సీజన్ ప్రారంభమైంది, రైతులు దమ్ము చక్రాలతో దుక్కులను చేసేందుకు ట్రాక్టర్లకు దమ్ము చక్రాలను అమర్చి పల్లె రహదారులను సైతం లెక్క చేయకుండా ప్రధాన రహదారులను పాడు చేస్తున్నారు. దీనికి తోడు అధికారుల పర్యవేక్షణ సైతం కొరబడడంతో పల్లె రహదారులు దమ్ము చక్రాల ట్రాక్టర్లతో పల్లెల్లోని సీసీ రోడ్లు, ప్రధాన రహదారులు బురదమయమై తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కనీసం రోడ్డుపై నడిచేందుకు కూడా ఇబ్బందిగా మారిందని, దమ్ము చక్రాలతో వచ్చిన బురద రోడ్డంతా పడి ద్విచక్ర వాహనదారులు జారి పడుతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు.



రహదారులపై దమ్ము చక్రాలు

ప్రతి ఖరీఫ్ సీజన్‌లో టాక్టర్ యజమానులు నిబంధనలు పాటించాల్సి ఉంటుంది. కానీ అధికారులు ఎన్నిసార్లు చెప్పినప్పటికీ దమ్ము చక్రాలతో రోడ్లపై తిరుగుతూ నిబంధనలను తుంగలో తొక్కున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. గతంలో దమ్ము చక్రాలతో తిరగొద్దని హెచ్చరిక బోర్డులను ఏర్పాటు కూడా చేశారు. కానీ ట్రాక్టర్ యజ మానులు అవేమి పట్టనట్లుగా ప్రధాన రహదారులపై, పల్లె రహదారులపై యథేచ్ఛగా దమ్ము ఫుల్ వీల్స్ చక్రాలతో తిరుగుతున్నారు. దీంతో లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన పల్లె రహదారులతో పాటు బీటీ రహదారులు పాడైపోతున్నాయి, ఫుల్ వీల్స్ చక్రాలకు కనీసం పట్టాలు కూడా వేయకుండా తిరుగుతున్నప్పటికీ పట్టించుకోవాల్సిన అధికారులు ఏమాత్రం చూసీ చూడనట్టు వ్యవహరిస్తుండంతో ప్రజలు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా ట్రాక్టర్ యజమానులకు కౌన్సెలింగ్ నిర్వహించి దమ్ము చక్రాలతో రోడ్లపై తిరగకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ఆదివాసీ, గిరిజనుల ట్రైబల్ డిక్లరేషన్‌ను వెంటనే అమలు చేయాలి

కలెక్టర్ కార్యాలయం ముందు గిరిజన మోర్చా ఆధ్వర్యంలో నిరసన

ఎస్టి మోర్చా రాష్ట ప్రధాన కార్యదర్శి కొత్త సురేందర్

నవతెలంగాణ-ములుగు

ఆదివాసీ, గిరిజనుల ట్రైబల్ డిక్లరేషన్‌ను వెంటనే అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు గండపల్లి సత్యం ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ములుగు బిజెపి జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం, ఎస్టి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్త సురేందర్ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం చేవెళ్ల ట్రైబల్ డిక్లరేషన్‌లో భాగంగా ఆదివాసి గిరిజనులకు హామీలు ఇచ్చి తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడు నెలలు గడుస్తున్నా నేటి వరకు కూడా ఆదివాసి గిరిజనుల హామీలను నెరవేర్చకపోవడం సిగ్గుచేటన్నారు. అంబేద్కర్ అభయాసం (గిరిజన బంధు) అనే పథకం ద్వారా ఎస్సీ ఎస్టీలకు 12లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తానన్న కాంగ్రెస్ ప్రభుత్వం నేటికీ ఆ హామీలను నీటి మీద మూటలాగా వదిలేశారని ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజనులకు ఇంది రమ్మ ఇండ్ల పేరుతో పక్కా ఇల్లు లేదా ఇంటి స్థలం కేటాయిస్తానని హామీ ఇచ్చినప్పటికీ నేటికీ ఆ మాటలు నెరవేర్చకపోవడం తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం విజ్ఞతకే వదిలేస్తామని అన్నారు. మోస పూరిత హామీలతో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ మోసపూరిత హామీలు నెరవేర్చని వాగ్దానాలతో పరిపాలిస్తున్నదని అన్నారు.చేవెళ్ల డిక్లరేషన్ వెంటనే అమలు చేయాలని గిరిజనులకు తోడ్పాటు అభివృద్ధి అయ్యేలా ప్రభుత్వం కార్య క్రమాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడికక్కడ కలెక్టర్ ఆఫీసులో ముట్టడి చేసి ఆందోళన కార్యక్రమాలు చేస్తామని అన్నారు.ఈ కార్య క్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శీలమంతుల రవీంద్ర చారి జిల్లా ఉపాధ్యక్షులు ఆడప బిక్షపతి కిసాన్ మోర్చావ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జాడి రామరాజు యువ మోర్చా జిల్లా అధ్యక్షులు రాయించు నాగరాజు, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు వవిరాల జనార్దన్, ములుగు మండల అధ్యక్షులు గాదం కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.



ఎండిపోయిన చెట్లను తొలగించాలి

నవతెలంగాణ ఏటూరు నాగారం (ఐటీడీఏ)

కాలం చెల్లిన చెట్లు రోడ్ల వెంబడి పడి పోవడానికి సిద్ధంగా ఉన్న ఫారెస్ట్ అధికారులు వాటిని తొలగించకుండా నిర్లక్ష్యం వ్యవ హరించడంతో అనేక మంది ప్రాణాలు పోతున్నాయని సీపీఐ (ఎం) జిల్లా కమిటీ సభ్యుడు దావూద్ కోరారు. ఈ సందర్భంగా ఆయన శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభమైన నాటి నుండి సుమారుగా 15చెట్లు రోడ్లపై పడి పోయాయని, అయినా ఫారెస్ట్ అధికారులకు కనీసం చీమకుట్టినట్టు కూడా లేదని తెలిపారు. ఎండిపోయి ప్రమాదకరంగా ఉన్న చెట్లను తొలగించాల్సిన ఫారెస్ట్ అధికారులు పట్టించుకోకపోవడంతో వాహనాలు, మనుషుల ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఫారెస్ట్ అధికారుల నిర్లక్ష్యంతో రెండు రోజుల క్రితం చిన్న బోయినపల్లి గ్రామానికి చెందిన ఒక యువకుడుచెట్టు మీద పడి మతి చెందాడని తెలిపారు. జాతీయ రహదారి ఫోర్ వే రోడ్డు వెడల్పు కార్యక్రమం జిల్లా కేంద్రం నుండి ఏటూరునాగారం వరకు మంజూరైనప్పటికీ ఫారెస్ట్ అధికారుల పిచ్చి నిబంధనలతో రోడ్డు వెడల్పు జరగడం లేదన్నారు. ఫారెస్ట్ అధికారులు ఇప్పటికైనా స్పందించి రోడ్ల పక్కన ఉన్న కాలం చెల్లిన చెట్లను పూర్తిగా వంగిపోయిన చెట్లను వెంటనే తొలగించాలని లేనట్లయితే సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ప్రజలను భారీ మొత్తంలో మొహరింపజేసి ధర్నాలు రాస్తారోకోలు చేపడతామని దావూద్ హెచ్చరించారు.



కాంగ్రెస్ ప్రభుత్వంలోనే దళితుల అభివృద్ధి

నవతెలంగాణ-పర్వతగిరి

దేశంలో దళితుల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎంతో కృషి చేసిందని,రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం రేవంత్‌రెడ్డి దళితుల అభివృద్ధికి పెద్దపీట వేశారని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం వరంగల్ జిల్లా అధ్యక్షులు నరకుడు వెంకటయ్య అన్నారు. వర్ధన్నపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరగారి ప్రీతమ్, ఎంపీ కడియం కావ్య, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్సీ విభాగం వర్ధన్నపేట, ఐనవోలు మండలాల అధ్యక్షులు మల్లెపాక సమ్మయ్య, యాకర సాంబయ్య, కౌన్సిలర్ తుమ్మల రవీందర్, సీనియర్ నాయకులు ఐత ప్రవీణ్ కుమార్, ,మండల ప్రధాన కార్యదర్శి కొండేటి మధుకర్, అధికార ప్రతినిధి ఎల్లస్వామి, పట్టణ అధ్యక్షులు చెరిపెల్లి బాబు పాల్గొన్నారు.



దళితుల అభివృద్దే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి

దళితుల అభివృద్దే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా మహిళా నాయకురాలు, పర్వతగిరి మాజీ ఎంపీటీసీ బొట్ల మహేంద్ర అన్నారు. మండల కేంద్రంలోని చౌరస్తాలో శుక్రవారం అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి దబ్బెట నర్సయ్య, మండల కన్వీనర్ నరకుడు రవీందర్, మండల నాయకులు సైదులు, బొట్ల కనకరాజు, కందికట్ల స్కైలాబ్, తాళ్ల రమేష్, భట్ల కుమార్, తక్కలపల్లి జంపయ్య, జిల్లా కుమార్, మైనార్టీ సెల్ నాయకురాలు ఎస్.కె సుల్తానా తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ-కాశిబుగ్గ

కాశిబుగ్గ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం నరేంద్రనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల (గుడిబడి)లో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వద్దిరాజు కిరణ్ మాట్లాడుతూ వర్షాకాలం సీజన్లో వివిధ అంటూ వ్యాధులు సోకే అవకాశం ఉన్నందున తినే ఆహారం తాగే నీరు నివసించే ప్రదేశాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ముఖ్యంగా దోమల బారిన పడకుండా దోమతెరలు వాడాలని సూచించారు. ఉచిత వైద్య శిబిరంలో 74మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేసినట్లు డాక్టర్ కిరణ్ తెలిపారు. కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది పుట్ట మోహన్, గీత, సునీత పాఠశాల హెచ్ఎం వెంకటేశ్వర రావు ఇంచార్జ్ కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.



పౌష్టికాహారం పంపిణీ

నవతెలంగాణ-కాశిబుగ్గ

రోటరీ క్లబ్ ఆఫ్ వరంగల్ ఆధ్వర్యంలో శుక్రవారం దేశాయిపేటలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 30మంది గర్భిణులకు పౌష్టికాహారాన్ని ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ ఆఫ్ వరంగల్ అధ్యక్ష కార్యదర్శులు కురువెల్ల రాజగోపాల్, గంట వేణుగోపాల్ కోశాధికారి పుల్లూరి కష్ణమోహన్ మాట్లాడుతూ స్త్రీలు గర్భం దాల్చిన సమయం నుండి శిశువుకు జన్మనిచ్చే సమయం వరకు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. అనంతరం గర్భిణులకు ఖర్జురా, ఆపిల్, దానిమ్మ పండ్లు, హార్లిక్స్ ప్యాకెట్లు, న్యూట్రిషన్ పౌడర్స్, జ్యూస్‌లు అందజేశారు. కార్యక్రమంలో మెడికల్ అండ్ హెల్త్ కమిటీ మెంబర్ డాక్టర్ హరి రమాదేవి, హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ భరత్ డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ గోపాలరావు, తోట వెంకటనాగరాజు, తోట వైద్యనాథ్, మామిడాల రమేష్ బాబు, రాజయ్య, రాజేందర్‌రెడ్డి పాల్గొన్నారు.



ప్రజా వ్యతిరేక బడ్జెట్ ప్రవేశపెట్టిన మోదీ : ఆర్ఎస్పీ

నవతెలంగాణ-పర్వతగిరి

కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం పార్లమెంట్లో ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజా వ్యతిరేక బడ్జెట్ అని రెవల్యూషనరీ సోషలిస్ట్ పార్టీ వరంగల్ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్ అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ ప్రజావ్యతిరేక బడ్జెట్ ప్రవేశపెట్టడమే కాదు ఇది కార్పొరేటు సంస్థల ఉపయోగపడే బడ్జెట్ తప్ప దేశ ప్రజలకు ఉపయోగపడని కార్పొరేట్ సంస్థల బడ్జెట్‌గా ఉందన్నారు. నిర్మలా సీతారామన్ 48లక్షల.21 కోట్లతో ప్రవేశపెట్టిన బడ్జెట్ ఆచరణలో నేతి బీరకాయలో నేతి చందన మేనని విమర్శించారు. ఈ బడ్జెట్ వల్ల దేశంలోని రైతులకు, కూలీలకు కార్మికులకు ఎలాంటి ప్రయోజనం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ రంగానికి 10శాతం బడ్జెట్ కేటాయించకపోవడం వ్యవసాయ ఉపరకరణాలపై రైతులు వాడే వస్తువులపై జీఎస్టిని ఎత్తివేస్తామని మోడీ ఇచ్చిన హామీని అమలు చేయకపోవడం అన్యాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో బొట్ల శ్రీధర్ హర్షం యాకయ్య పాల్గొన్నారు.



అడవుల్లో విస్తృతంగా పోలీసుల కూబింగ్

మావోయిస్టులే లక్ష్యంగా సోదాలు

నవతెలంగాణ ఏటూరు నాగారం (ఐటీడీఏ)

మావోయిస్టు వారోత్సవాలను భగ్నం చేసేందుకు మావోయిస్టులే లక్ష్యంగా పోలీసులు అడవులను, మారుమూల గ్రామాలను జల్లడబడుతున్నారు.సీఐ శ్రీనివాస్, ఎస్ఐ తాజుద్దీన్‌లు సిఆర్పి ఎఫ్ (గ్రేహౌండ్స్) బలగాలతో అడవుల్లో కూబింగ్ చేపడుతూ, గుత్తి కోయ గూడాల్లో సోదాలు నిర్వహించారు. అనంతరం గుత్తి కోయలకు పలు విధాలుగా హెచ్చరించారు. అపరిచితులు కనబడితే వెంటనే సమాచారం ఇవ్వాలని తెలిపారు. రాత్రి వేళల్లో మారుమూల గ్రామాల్లోకి వెళ్లె ఆర్టీసీ బస్సులను రద్దు చేశారు. ప్రజా ప్రతినిధులను సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని సూచించారు. మారుమూల గ్రామాల్లో మావోయిస్టుల వాల్పోస్టర్లను అతికించి వీరు కనబడితే వెంటనే సమాచారం ఇవ్వాలన్నారు. సమాచారం ఇచ్చిన వారి పేర్లను గొప్పగా ఉంచుతామని సూచించారు. మీరు వెంట సివిల్స్ సిఆర్పిఎఫ్ పోలీసులు తదితరులు పాల్గొన్నారు.



అన్ని పత్రాలు పరిశీలించాకే రుణాలివ్వాలి

ములుగు సీఐ శంకర్

నవతెలంగాణ-ములుగు

ములుగు మండల పరిధిలోని జువెలరీ షాపుల ఓనర్స్, బంగారంపై లోన్స్ ఇచ్చే ఫైనాన్స్ కార్పొరేషన్ మేనేజర్స్‌తో ములుగు సిఐ శంకర్, ఎస్సై సిహెచ్ వెంకటేశ్వర్‌రావు శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వ హించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బంగారం షాపు, ఫైనాన్స్ కార్పొరేషన్‌లో భద్రత దష్ట్యా సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు.ఫైనాన్స్ కార్పొరేషన్ లో కూడా బంగారంపై ఇచ్చే రుణాలు అన్ని పత్రాలను పరిశీలించి ఇవ్వాలని అన్నారు. అనుమానస్పద వ్యక్తులు కనబడినట్లయితే డైల్ 100కు గాని ఎస్ఐ కి, గాని సిఐకి గాని, సమాచారం ఇవ్వవలసిందిగా వారికి అవగాహన కల్పించారు.



రాష్ట్ర బడ్జెట్‌లో రైతులకు పెద్దపీట

సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులకు ధన్యవాదాలు

జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు, నియోజకవర్గ కో-ఆర్డినేటర్-గొల్లపల్లి రాజేందర్‌గౌడ్

నవతెలంగాణ-ములుగు

రాష్ట్రప్రభుత్వం గురువారం విడుదల చేసిన రాష్ట్ర బడ్జెట్‌లో అధికశాతం నిధులు రైతులకు అందించడం ఆనందకరమని,రైతులకు పెద్దపీట వేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపు తున్నమని జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు, నియోజకవర్గ కో-ఆర్డినేటర్ గొల్లపల్లి రాజేందంగౌడ్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో రాజేందర్‌గౌడ్ పాల్గొని మాట్లాడారు. ఎన్నడూ లేని విధంగా రాష్ట్ర బడ్జెట్‌లో 25శాతం వ్యవసాయానికి నిధులు కేటాయించడం ఇది రైతుల పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి అన్నారు. ఎన్నికల ముందు చెప్పినట్లుగా వ్యవసాయ కూలీలకు, వరి పంట బోనస్‌కి ఈ బడ్జెట్‌లో నిధులు కేటాయించి ఇది రైతుల ప్రభుత్వం అని నిరూపించుకున్న ప్రభుత్వానికి రైతుల తరపున కతజ్ఞతలు తెలిపారు.



సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు ఉద్యమం చేపట్టడం అభినందనీయం : ఏఐటీయూసీ

నవతెలంగాణ-ములుగు

అనేక పోరాటాలు, అనేక మంది బలిదానాల ఫలితంగా, సాధించుకున్న 8, గంటల పని దినాలను, ఈరోజు పెట్టుబడు దారులకు ఊడిగం చేస్తున్న పాలకుల మూలాన 12, గంటలకు, ఇప్పుడేమో ఏకంగా 14, గంటలకు పొటగించడానికి ఒప్పందాలు బట బయలు కావడం వల్ల ఏరంగం లో పనిచేసే కార్మికులకైనా తీరని అన్యాయం అని ఏఐటియుసి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ అన్నారు. అందుకే ఎవరికి అన్యాయం జరిగితే నాకేంటి అను కోకుండా ఎవరికి అన్యాయం జరిగినా అందరూ ఐక్యమై సమరశీల ఉద్యమాలు నిర్వహించాలన్నారు. సమాజంలో ఇబ్బందులు పడుతున్న ప్రతీ కార్మికుని పక్షాన పోరాడడానికి ఏఐటియుసి ఎల్లవేళలా సిద్ధంగా ఉంటుందని ఆయన అన్నారు.



విజయ కార్గిల్ దివాస్ సందర్భంగా రక్తదానం

నవతెలంగాణ-ములుగు

జిల్లా కేంద్రంలో విజయ కార్గిల్ దివాస్ ని పురస్కరించికొని ఎంపీడీవో కార్యలయంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో బీజేపీ ఎస్టిమోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్త సురేందర్, యువ మోర్చా జిల్లా అధ్యక్షులు రాయించు నాగరాజు లు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎస్టి మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్త సురేందర్ మాట్లాడారు. పాకిస్తాన్ 1999లో మన భారత దేశ భూభాగంలో అక్రమ చొరబాటు చేయడానికి పాకిస్తాన్ ఆర్మీతో పాటు ఉగ్రవాదులను కూడా ఉసుగొల్పి భారత సైనికులపై భారత స్థానిక స్థావరాలపై దాడి చేసి 527మంది వీర సైనికులను పొట్టన పెట్టుకున్నారని, వీర జవాన్లను స్మరించుకుంటూ కార్గిల్ దివాస్‌ను నిర్వహించినట్టు తెలిపారు. ఆ ఘటనలో వీరోచితంగా పోరాడిన వారిని స్మరించుకుంటూ వారిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ములుగు బీజేపీ జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం, జిల్లా ఉపాధ్యక్షులు అడప బిక్షపతి, జిల్లా అధ్యక్షులు రాయించు నాగరాజు, ఎస్టి మోర్చా జిల్లా నాయకులు అజ్మీర కిషోర్ నాయక్, యువ నాయకులు కల్లపు ప్రవీణ్, భానోత్ దేవ్ సింగ్, సిద్ధార్థ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఈ నెల 30న జీపీ కార్మికుల చలో హైదరాబాద్

నవతెలంగాణ-నెక్కొండ

గ్రామపంచాయతీ కార్మికుల స్పెల్లింగ్స్ సమస్యల పరిష్కారం కోసం యూనియన్ ఆధ్వర్యంలో చేపట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని యూని యన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాగంటి వెంకటయ్య కోరారు. తెలంగాణ గ్రామ పంచా యతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయు) మండల ప్రధాన కార్యదర్శి చెలకలపల్లి వీర స్వామి అధ్యక్షతన జరిగిన సమావేశంలో వెంకటయ్య హాజరై మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మికులు గత 40ఏండ్లుగా పని చేస్తున్న వారికి ఉద్యోగ భద్రత కరువైందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పెండింగ్ వేతనాలు 8నెలలుగా బకాయి పడ్డాయని, ఆ వేతనాలను వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఈదునూరు సాయిలు, మెరుగు మదార్, సింగం హైమ, కనకం కష్ణ , బస్కే శ్రీను, సింగారపు యాకయ్య, సింగారపు కరుణాకర్, పున్నం హరీష్, గుజ్జునూరి రాజు, ప్రవీణ్, లక్ష్మణ్, వెంకటేష్ పాల్గొన్నారు



రాష్ట్ర బడ్జెట్‌లో రైతుల సంక్షేమానికి పెద్దపీట

నవతెలంగాణ-ఆత్మకూరు

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ లో వ్యవసాయానికి, అనుబంధ రంగానికి పెద్దపిటా వేసిందని కాంగ్రెస్ పార్టీ ఆత్మకూరు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బరుపట్ల కిరీటి హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ పూర్తి బడ్జెట్ రూ.291191 కోట్లు కాగా అందులో వ్యవసాయ అనుబంధ రంగాలకు రు.72659 కోట్లు కేటాయించడం వ్యవసాయ రంగా అభివద్ధి కీ కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యత ఇస్తుందో తెలుస్తుదన్నారు. రైతుల సంక్షేమానికి ఆర్థిక నిధులు కేటాయించినందుకు గాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క , మంత్రి వర్గానికి, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి లకు ఆయన ఈ సందర్భంగా కతజ్ఞతలు తెలిపారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ

నవతెలంగాణ-ఆత్మకూరు

మండలంలోని నాగయ్యపల్లె గ్రామంలో ఇటీవలే వివిధ కారణాలతో మతిచెందిన పోగుల చిన్న సాంబరెడ్డి, అప్పని బుచ్చివీరు,మాదాసి వీరలక్ష్మీ కుటుంబాలను పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా మతుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం వారి మతికి గల కారణాలను కుటుంబసభ్యులను అడిగి తెలుసుకున్నారు.మాజీ ఎమ్మెల్యే వెంట పరామర్శించిన వారిలో బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

అంకెలగారడితో మోసం చేస్తున్న ప్రభుత్వం

నవతెలంగాణ-శాయంపేట

రైతు రుణమాఫీకి బడ్జెట్లో 15,479 కోట్లు కేటాయించామని చెప్పి, ప్రజలకు మాత్రం ఏకకాలంలో 31 వేల కోట్లు మాఫీ చేస్తామని ప్రకటనలు చేస్తూ అంకెల గారడీతో ప్రజలను మోసం చేస్తున్నారని మైలారం మాజీ సర్పంచ్ అరికిళ్ళ ప్రసాద్ విమర్శించారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో భూపాలపల్లి నియోజకవర్గానికి మొండి చేయి చూపారన్నారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కొమ్ముల శివ, కూతాటి రమేష్, నమితబాజీ అశోక్, వెంకట్ పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించాలి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

వరంగల్ మత్య శాఖ కార్యాలయంలో జిల్లా మత్స్యశాఖ అధికారిగా నూతనంగా భాద్యతలు స్వీకరించిన నాగమణిని తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట్ర కార్యదర్శి టుంగుటూరి రాజేష్ ఖన్నా గంగపుత్ర మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట్ర కార్యదర్శి టుంగుటూరి రాజేష్ ఖన్నా గంగపుత్ర మాట్లాడుచూ జిల్లా మత్స్య శాఖ తరుపున గంగపుత్రులకు మత్య సంక్షేమ పథకాలపై అవగాహన కల్పిస్తూ గంగపుత్ర మహిళలకు ప్రత్యేకంగా మహిళ మత్స్యకార మార్కెటింగ్ ఏర్పాటు చేస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మత్యకారులకు అందిస్తున్న వివిధ సన్షేమా పథకాల పై అవగాహన కల్పించి గంగపుత్రుల అభ్యున్నతికి కృషి చేయాలని కోరారు.

పూణే గాంధీ ఫెలోషిప్‌కు ప్రొఫెసర్ రామేశ్వరం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



పూణే లోని భారత ప్రభుత్వ అయుష్ మంత్రిత్వ శాఖా వారి నేషనల్ ఇన్స్టిట్యూట్ అఫ్ న్యాచురోపతి వారి ప్రతిష్టాత్మక 'గాంధీ ఫెలోషిప్ ప్రోగ్రాం' కు కాకతీయ విశ్వవిద్యాలయ విశ్రాంత పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగ ఆచార్యులు ఆచార్య జి.రామేశ్వరంను ఎంపిక చేసినట్లు, దీనికి సంబందించిన మెయిల్ అందుకునట్లు ఆచార్య రామేశ్వరం వెల్లడించారు, జాతిపిత మహాత్మాగాంధీ ఫిలాసఫీ అయిన ప్రకతి వైద్యం (నేచర్ క్యూర్) పై "డాక్టర్ బి. వెంకట్ రావ్ గాంధీ నేచర్ క్యూర్ కాలేజీ"అమీర్ పెట్, హైదరాబాద్ లోని ప్రకతి చికిత్సాల యం"వ్యవస్థాపకులు గా చేసిన సేవల గురుంచి పరిశోధన చేయటానికి 2024 సంవత్సరానికి ఆచార్య రామేశ్వరం 'గాంధీ ఫెలో షిప్' కు ఎంపిక అయ్యారు, ఆరు నెల కాలం లో ఆచార్య రామేశ్వరం ఒక రిపోర్ట్ ను తయారుచేసి వారికీ సమర్పించ వలసి ఉంటుంది అని తెలిపారు, ఈ ప్రకృతి చికిత్స నేచర్ క్యూర్ పై ఆచార్య రామేశ్వరం తన పరిశోధనలు, పుస్తకాల, రిపోర్ట్ల సంగ్రహణం, అరుదైన పుస్తకాలు, గ్రంథాలు, నివేదికలు సేకరించినట్టు ఆచార్య రామేశ్వరం వెల్లడించారు, తన నిర్వహణలో సొంత ఖర్చుల తో గత ఆరు సంవత్సరాలు గా ఇంటర్నేషనల్ న్యాచురోపతి లైబ్రరీ, రీసెర్చ్ సెంటర ను నిర్వహిస్తున్నారు, వీరిని రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి ప్రత్యేక అబినందనలు తెలియచేసారు.

పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు, విశ్రాంత ఆచార్యులు ఆచార్య రామేశ్వరం ను అబినందించారు.

బాధిత కుటుంబాలకు మాజీ జెడ్పీటీసీ పరామర్శ

నవతెలంగాణ-లింగాలఘణపురం

మండలంలోని వనపర్తి గ్రామంలో కామిడి రాజశేఖర్ రెడ్డి తండ్రి కామిడీ సోమిరెడ్డి అనారోగ్యంతో ఇటీవల మరణించగా శుక్రవారం వారి చిత్ర పటానికి కాంగ్రెస్ నేత మాజీ జడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి నివాళులు అర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించారు. నెలపోగుల గ్రామంలో తెరాల శ్రీనివాస్ కుమారుడు బాలాజీ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. నెల్లుట్ల గ్రామంలో ఇటీవల పాముకాటు గురై చికిత్స అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న మారబోయిన సతీష్ ని పరామర్శించారు. నెల్లుట్ల గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న కొయ్యడ రాములు ని పరామర్శించారు. వారితో పాటుగా మండల పార్టీ అధ్యక్షుడు కొల్లూరి శివ కుమార్, దుసరి గణపతి, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు లోకుంట్ల ప్రవీణ్, మాజీ జడ్పీటీసీ పోకల శంకరయ్య, పాక్స్ డైరెక్టర్ గుర్రం బాలరాజు, కృష్ణారెడ్డి, మాజీసర్పంచ్ కత్తుల శ్రీపాల్, ఉంగరాల శ్రీధర్ , కాటం కుమార్, నీలం మోహన్, గ్రామశాఖ అధ్యక్షులు వంచ ఉపేందర్‌రెడ్డి, దామెరా నాగరాజు,బత్తినిఅశోక్ , గైనీ ప్రవీణ్ ,మాజీ ఎంపీటీసీ గాడిపెల్లి శ్రీనివాస్ , గొలి రాజిరెడ్డి , అబ్కారీ చంద్రం , వంచ సుదర్శన్ రెడ్డి , కొత్తకొండ గోవర్ధన్ , కొయ్యాడ రామలింగం , మార్కెట్ డైరెక్టర్ ఋషిగంపల ఆంజనేయులు, కాంగ్రెస్ యువజన అసెంబ్లీ అధ్యక్షులు బస్వగానీ అనిల్ , ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు నర్సింగ రమేష్, జేగ్గం ఆనంద్ తదితరులు ఉన్నారు.

నూతన పశువైద్యాధికారిగా అజ్మీర శ్రీరామ్

నవతెలంగాణ-నడికూడ

మండల కేంద్రంలో నూతన పశు వైద్యాధికారిగా అజ్మీర్ శ్రీరామ్ శుక్రవారం పదవి బాధ్యతలు చేపట్టారు. భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లిలో పనిచేసి నడికూడకు బదిలీ పై వచ్చినట్లు తెలిపారు. నడికుడ మండల రైతులందరికి అందుబాటులో ఉండి పశువులకు వైద్య సేవలు అందిస్తానని తెలిపారు. రైతులు వారి పశువులకు ఎలాంటి అనారోగ్య సమస్యలున్న ప్రభుత్వం అందించే ఉచిత వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

యువకులు గంజాయి, డ్రగ్స్ బారిన పడకూడదు

కేయూ సర్కిల్ ఇన్స్పెక్టర్ సంజీవ్

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

వరంగల్ సీపీ అంబర్ కిషోర్‌ఝా ఆదేశాల మేరకు జాగతి పోలీస్ కళాబృంద కేయూ పోలీస్ స్టేషన్ పరిధిలోని శుక్రవారం రాత్రి యాదవ నగర్, కృష్ణకాలనీలో కేయూ సర్కిల్ ఇన్స్పెక్టర్ సంజీవ్ మాట్లాడుతూ చట్టాలను తెలియపరుస్తు, యువకులు గం జాయి డ్రగ్స్,గుట్కా మత్తు పదార్థాల బారిన పడవద్దని,గంజాయి అమ్మిన సేవించిన 8712685257 మొబైల్ నెంబరుకు సమాచారమందించాలని చెప్త చదువు, రోడ్డు ప్రమాదాలు, డయల్ 100, ఈవ్ టీజింగ్, సీసీటీవీ కెమెరాలు, షిటీమ్స్,తదితర సామాజిక అంశా లపై పాటల ద్వార వివరిస్తూ, సైబర్ క్రైమ్స్ నాటిక ద్వారా ప్రదర్శన చేస్తు 1930 సైబర్ హెల్ప్ లైన్ నం బర్ గురించి తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంల కాకతీయ యూ నివర్సిటీ సబ్ ఇన్స్పెక్టర్ రవీందర్ , కానిస్టేబుల్ ఆఫీసర్స్ కళాబందం ఇం చార్జి ఏఎస్ఐ ఎస్మతి నాగమణి , సభ్యులు, విలియమ్, వెంకటేశ్వర్లు,పీసీ రత్నయ్య , శ్రీనివాస్,విక్రమాజ్, చిరంజీవి, గ్రామస్తులు పాల్గొన్నారు.



పాత మున్సిపాలిటీ భవనాన్ని వ్యాపార కేంద్రంగా కేటాయించాలి

నవతెలంగాణ-పరకాల



పట్టణంలోని పాత మున్సిపాలిటీ భవన కార్యాలయం కొత్త భవనంలోకి మారిననాటినుండి వృథాగా ఉండడం వలన భవనం శిథిలావస్థకు చేరే ప్రమాదం ఉందని అందుకు వ్యాపార కాంప్లెక్స్ నిర్వహణకు అద్దెకిస్తే తద్వారా మున్సిపాలిటీ అభివృద్ధికి ఆదాయం వస్తుందని శుక్రవారం బీజేపీ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ నరసింహకు వినతిపత్రం అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ పాత మున్సిపాలిటీ భవన కార్యాలయమును నూతన మున్సిపాలిటీ కార్యాలయం లోకి మార్చిన నాటి నుండి పట్టణంలోని ప్రధాన కేంద్రంలో ఉన్న పాత మున్సిపాలిటీ కార్యాలయం వధాగా ఉంటుందని అందుకు స్థానిక మున్సిపల్ కమిషనర్ స్పందించి వ్యాపార సముదాయ కాంప్లెక్స్ గా మార్చి అద్దెకు ఇవ్వాలని తద్వారా మున్సిపాలిటీ అభివద్ధికి ఆదాయం వస్తుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మార్త బిక్షపతి, ఆర్పి జయంతిలాల్, మేఘనాథ్, నిరంజన్, గురుప్రసాద్, సత్యనారాయణ రావు ,భాస్కరాచారి, రాజభద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

శాయంపేటలో గుప్పుమంటున్న గంజాయి





- చాప కింద నీరులా గంజాయి రవాణా
- మత్తుకు బానిస అవుతున్న యువత
- విక్రయదారుడి అరెస్టుతో వెలుగులోకి దందా
- గ్రామాల్లో మత్తు పదార్థాలపై అవగాహన కల్పిస్తున్న పోలీసులు

నవతెలంగాణ-శాయంపేట

పట్టణాలలోనే కాకుండా పల్లెల్లో సైతం చాప కింద నీరులా గంజాయి రవాణా కొనసాగుతుంది. గంజాయి మత్తుకు యువత బానిస అవుతున్నారు. పోలీసులు కళాజాత జాగతి బందాల ద్వారా గంజాయి, గుట్కా లాంటి మత్తు పదార్థాలకు బానిసకావద్దని పోలీసులు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్న గంజాయి రవాణాకు అడ్డుకట్ట వేయలేకపోతున్నారు. ప్రభుత్వ నిషేధిత గంజాయి, గుట్కా లాంటి మత్తుపదార్థాలకు యువత బానిస అవుతున్నారు. ఆంధ్ర నుండి దిగుమతి చేసుకున్న గంజాయిని సిగరెట్లలో నింపి విక్రయిస్తున్నారని, ఒక్కొక్క సిగరెట్ కు 100 నుండి 150 వరకు విక్రయాలు చేపడుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. యువకులు చెరువు కట్టల మీద, గుట్టల ప్రాంతంలో గంజాయి సిగరెట్లను దమ్ము కొడుతూ మైమర్చిపోతున్నారు. మండల పరిధిలోని గంజాయి విక్రయాలను వ్యాపారం చేస్తూ యువకులకు మత్తు పదార్థాలకు వ్యసనపరులనుగా చేస్తున్నారు.

గంజాయి విక్రయదారుడు అరెస్టుతో కూపి లాగుతున్న పోలీసులు

ఆత్మకూర్ మండలం గూడెప్పాడ్ వద్ద అఖిల్, రాజిరెడ్డి అనే ఇద్దరు వ్యక్తులు గంజాయి తరలిస్తూ ఆత్మకూరు పోలీసులకు పట్టబడగా పోలీసుల విచారణలో శాయంపేటకు చెందిన గోవిందు సజన్ వద్ద నుండి గంజాయి కొనుగోలు చేసినట్లు నిందితులు ఒప్పుకోవడంతో సజన్ ను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్కు పంపించారు. గంజాయి విక్రయాల వెనుక ఎవరెవరి హస్తం ఉందో అని పోలీసులు కూపి లాగుతున్నారు. సజన్ ను పోలీసులు విచారించగా మరొక వ్యక్తి పేరు వెల్లడించగా, అతను ఇప్పటికే హనుమకొండ పోలీస్ స్టేషన్ పరిధిలో అరెస్టు అయినట్లు పోలీసులు తెలిపారు. హనుమకొండ ప్రాంతం నుండి గంజాయి సిగరెట్లు తెచ్చుకున్నట్టు విచారణలో వెల్లడించారని పోలీసులు తెలిపారు. మండలానికి చెందిన వ్యక్తి నుండి గంజాయి విక్రయాలు జరుగుతున్న, ఇప్పటివరకు శాయంపేట పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి స్వాధీనం చేసుకున్న ఘటనలు ఒక్కటి కూడా నమోదు కాకపోవడం గమనార్హం.

కళాజాత బృందాలతో అవగాహన

మండల పరిధిలోని మత్తు పదార్థాలు వినియోగిస్తున్న అనుమానిత గ్రామాల్లో పోలీసులు, పోలీస్ కళాజాత బృందాల ద్వారా అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారు. గుట్కా, గంజాయి లాంటి మత్తు పదార్థాలకు బానిసై తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని హెచ్చరిస్తున్నారు. మాదకద్రవ్యాల నియంత్రణకు వరంగల్ సీపీ అంబర్ కిషోర్ ఝా కమిషనరేట్ పరిధిలో యాంటీ డ్రగ్స్ కంట్రోల్ టీం ఏర్పాటు చేసి, గంజాయి రవాణాపై ఉక్కుపాదం మోపారు. మాదకద్రవ్యాలపై సమాచారం 8712584473కు అందిస్తే సమాచారం అందించిన పేర్లను గోప్యంగా ఉంచడమేకాక, నగదు పారితోషికాలుఅందిస్తామన్నారు. గంజాయి విక్రయాలపై పోలీసులు ఉక్కుపాదంమోపి మాదకద్రవ్యాల రవాణా అరికట్టినట్ల యితే యువత భవిష్యత్తును కాపాడినట్లు అవుతుందని తల్లిదండ్రులు వేడుకుంటున్నారు.

గంజాయి మత్తులోనే దాడులు

గతంలో శాయంపేటకు చెందిన యువకుడు గంజాయి సేవించి ఆ మత్తులోనే వాహనం ముందు భాగంలోని అద్దం ధ్వంసం చేయడం, బస్టాండ్ సెంటర్లోని హేలోజన్ లైట్ల కంట్రోలర్ ను ధ్వంసం చేసిన సంఘటనలు ఉన్నాయి. గంజాయి సేవించిన మత్తులోనే నేరాలకు పాల్పడుతూ యువత తమ జీవితాలను బుగ్గిపాలు చేసుకుంటున్నారు.

గంజాయి నియంత్రణకు పెట్రోలింగ్ : ప్రమోద్ కుమార్, ఎస్సై

గంజాయి మత్తు పదార్థాల నియంత్రణ కోసం పోలీసు సిబ్బందితో పెట్రోలింగ్ చేయిస్తున్నాం. యువకులు ఎక్కువగా సంచరించే చెరువు శిఖాలలో, స్మశాన వాటికల వద్ద, గుట్టల ప్రదేశాలలో రాత్రి వేళల్లో పెట్రోలింగ్ నిర్వహిస్తున్నాం. కళాజాత బందాల ద్వారా మత్తు పదార్థాల నియంత్రణకు అవగాహన కల్పిస్తున్నాం. గంజాయి రహిత మండలం గా తీర్చిదిద్దుతాం.

ప్రతీ ఆడబిడ్డ అభ్యున్నతే ప్రజా ప్రభుత్వ లక్ష్యం



- ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి మహిళా ఆత్మగౌరవంతో జీవనం
- బడ్జెట్‌లో మహిళలపై ప్రత్యేక దృష్టి సారించిన రాష్ట్ర ప్రభుత్వం
- 51మంది కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ
- వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రతి మహిళా అభ్యున్నతే కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్య ఉద్దేశమని, ఇందిరమ్మరాజ్యంలో రానున్నరోజుల్లో మహిళా సాధికారత లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం ప్రజా భవన్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో హన్మకొండ మండలానికి సంబంధించిన 51మంది లబ్దిదారులకు రూ.5105916లు కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులను పంపిణి చేశారు. చెక్కులు పొందిన మహిళలకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రణాళిక బద్దంగా జరగాల్సిన వ్యవస్థను గత పాలకులు నిర్వీర్యం చేశారని అన్ని సద్దుకుంటూ ప్రజారంజక పాలనా లక్ష్యంగా నిన్న ఆసెంబ్లీవేదిక ప్రజాబడ్జెట్ ప్రవేశపెట్టిన విషయాన్నీ గుర్తు చేశారు.

జిల్లాలో మొదటి సరిగా మన నియోజకవర్గ పరిధిలో చెక్కులు అందించడం చాలా సంతోషం అని రానున్న రోజుల్లో మరో231చెక్కులు అందుబాటులోకి రానున్నాయి. మొక్కుబడిగా పనిచేసే ఆలోచన నాకు లేదు. మా బాధ్యతగా నేను చేస్తున్నప్పటికీ మీ అవసరాల దృష్ట్యా నన్ను సంప్రదించి పనులు చేసుకోవాలి. నేను అందుబాటులో లేని క్రమంలో ప్రజాభవన్‌లో మీకు సేవ చేసేందుకు మా టీం ఎల్లవేలలో అందుబాటులో ఉంటుందన్నారు.

రాజేందర్‌రెడ్డి నిర్లక్ష్యం వల్ల బడ్జెట్ లో వరంగల్‌కి నిధులు రాలేదని బీజేపీ నాయకులు అనడం సిగ్గు చేటని దుయ్యబట్టారు. శుక్రవారం సాయంత్రం డీపీఆర్ టెండర్‌కి పిలుస్తున్న విషయం స్థానిక బీజేపీ నాయకులు తెలియదని నియోజకవర్గానికి అత్యధిక నిధులు తీసుకుని వస్తే బీజేపీ పార్టీ వాళ్లకు కళ్లు కనిపించడం లేదన్నారు. మొదటి సారి ముఖ్యమంత్రి హోదాలో మహానగరానికి రేవంత్ రెడ్డి దాదాపు రూ.6 వేల కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, రింగ్‌రోడ్డు, సుందరికరణ అంశాలపై చర్చలు జరిపారన్నారు. శాసన సభ్యుడిగా ఎన్నికైన తరువాత నియోజకవర్గ అభివృద్ధికొరకు దాదాపు రూ. 250కోట్ల నిధులు తీసుకుని రావడం జరిగింది. రాష్ట్ర బడ్జెట్ పై విమర్శించే నాయకులు ఒక్కసారి కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రానికి గాని,స్మార్ట్ సిటీగా ఉన్నటువంటి వరంగల్ నగరానికిగాని ఏ మేరకు నిధులు కేటాయించారో చెప్పాలన్నారు. నేను చేసిన అభివృద్ధి, తీసుకుని వచ్చిన నిధుల తాలూకా వివరాలు మీరు ఆర్టిఏ ద్వారా తెలుసుకోండి. గత పాలకుల నిర్లక్ష్యం వలన ముందుకు సాగని ఖజీపేట బ్రిడ్జి పనులు మళ్ళీ ముందుకు సాగనున్నాయి.చిరకాల కోరికగా ఉన్న కాజీపేట బస్టాండ్ కోసం నిన్న రైల్వే జీఎం కలిసి సుదీర్ఘ చర్చ సాగించడం జరిగింది. వారు సానుకూలంగా స్పందించిన తరుణంలో మంత్రి పొన్నం ప్రభాకర్ వెంటనే నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ ఫ్లోర్‌లీడర్‌తోట వెంకటేశ్వర్లు, కార్పొరేటర్ విజయశ్రీ రజాలి, మాజీ కార్పొరేటర్లు, నాగరాజు, నెక్కొండ కిషన్, నాయకులు రహి మున్నీసా బేగం ఇనగాల రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

దళితుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి

కాంగ్రెస్ రాష్ట్ర ఎస్సీసెల్ కన్వీనర్ అర్షం అశోక్

నవతెలంగాణ-ఆత్మకూరు



ఎస్సీల సంక్షేమానికి బడ్జెట్‌లో అధిక నిధులు కేటాయించినందుకు సీఎం రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ అర్షం అశోక్ తెలిపారు. మండలంలోని నీరు కుళ్ళు గ్రామంలో శుక్రవారం ఎస్సీ సంఘాల అద్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అర్షం అశోక్ హాజరై అంబెద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం అశోక్ మాట్లాడుతూ స్వరాష్ట్రం స్వపరిపాలన, నీళ్ల నిధులు నియామకాల కొరకు కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో పదేళ్లలో ఎస్సీ లకు గత ప్రభుత్వం నిర్వీర్యం చెసింది. కాంగ్రెస్ ప్రభుత్వంలోని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నేతత్వంలో రాష్ట్ర ఎస్సీ సామాజిక వర్గానికి తొలిసారిగా బడ్జెట్లో అధిక నిధులు కెటాయించింది. రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో ఎస్సీ ల సంక్షేమానికి ప్రాధాన్యం ఇచ్చింది. ఎస్సీ, ఎస్టీల సంక్షేమానికి ప్రత్యేక నిధులు 2024-2025 సంవత్సరానికి మొత్తం రూ.51,982 కోట్లు కేటాయింపులు జరిగాయి.ఈ ఆర్థిక సంవత్సరంలో ఎస్సీ సంక్షేమానికి ప్రత్యేక నిధులు మంజూరు చేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రి వర్గానికి అలాగే ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరి ప్రీతమ్ కు ఎస్సీ సంఘాల తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో గ్రామ వర్కింగ్ ప్రెసిడెంట్ నీలం రాజు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పి,సత్యనారాయణ మాజీ వార్డు మెంబర్ అర్షం రాజ్ కుమార్,అర్షం కుమార్ అన్నదాత, కీత రాజు,చిమ్మని రమేష్ దుర్శిశెట్టి శ్రావణ్, దుర్శిశెట్టి రాంబాబు, ఎన్నపురెడ్డి నాగరాజు,మేడ మల్లిఖార్జున్, అర్షం కిరణ్, అర్షం పరమయ్య కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు చల్లా పరామర్శ


నవతెలంగాణ-పరకాల

పట్టణంలో ఇటీవల అనారోగ్యంతో మతి చెందిన కుటుంబ సభ్యులు మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి శుక్రవారం పరామర్శించి ఓదార్చి అందుకు గల కారణాలను తెలుసుకొని వారి చిత్రపటాలకు నివాళులర్పించారు. అనంతరం వార్డు కౌన్సిలర్ చందుపట్ల సుజాత సాయి తిరుపతి రెడ్డిని ,ఎన్టీవీ రిపోర్టర్ వేణు కుటుంబ సభ్యులను ,22వ వార్డు కౌన్సిలర్ భద్రయ్యను ,ఎర్రం సత్యమ్మ కుటుంబ సభ్యులను ఓదార్చి వారితో మాట్లాడి మతులకు గల కారణాలను తెలుసుకున్నారు. అదేవిధంగా హనుమకొండ జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు తండ్రి అనారోగ్యంతో మతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను సైతం పరామర్శించి నివాళులర్పించారు. అనంతరం పట్టణంలోని మల్లారెడ్డి పల్లె వీధిలో నివాసం ఉంటున్న టిఆర్ఎస్ నాయకులు నక్క చిరంజీవి రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలైన సంఘటన తెలుసుకొని వారిని ఓదార్చే ప్రమాదానికి గల కారణాలను తెలుసుకున్నారు .ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు బండి సారంగపాణి, కౌన్సిలర్లు గోపి, రాము ,మాజీ ఆలయ కమిటీ చైర్మన్ గందె వెంకటేశ్వర్లు ,నాయకులు నేతాని శ్రీనివాస్ రెడ్డి, గంట కళావతి ,తదితరులు పాల్గొన్నారు .

పట్టణంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కుటుంబ సభ్యులను స్థానిక మున్సిపల్ చైర్‌పర్సన్ శోద అనితరామకృష్ణ ఆధ్వర్యంలో ఇటీవల అనారోగ్యాలతో మృతి చెందిన కుటుంబ సభ్యులను ఓదార్చి మృతుల చిత్రపటాలకు పూలమాల లు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం పరకాల నియోజకవర్గం లోని మండలానికి చెందిన టిఆర్ఎస్ నాయకులు జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు నిమ్మగడ్డ వెంకటేశ్వర్ల తండ్రి అనారోగ్య మృతి చెందడంతో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం నిమ్మగడ్డ వెంకటేశ్వర్లను ప్రమర్శించి ఓదార్చారు .ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్లు బండి రాణి -సదానందం గొర్రె స్రవంతి -రాజు ,నాయకులు నవీన్ ,రమేష్ ,అనిల్, నాగరాజు, శ్రీనివాస్ రెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.

నిధుల కేటాయింపులో వివక్షపై నిరసన

నవతెలంగాణ-పరకాల



బీజేపీ పరకాలశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక బస్టాండ్ కూడలిలో కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేసి ధర్నా రాస్తారోకో చేశారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ సమావేశంలో నూతన బడ్జెట్‌ను ప్రవేశపెట్టగా అందులో రాజధాని హైదరాబాద్ అనంతరం పెద్దగా ఉమ్మడి జిల్లా వరంగల్ ఉన్నదని అందుకు ప్రభుత్వం ,రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉమ్మడి వరంగల్ జిల్లాకు బడ్జెట్లో నిధులు కేటాయించకపోవడం చాలా దారుణమని అన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు ఎక్కువగా ఉన్న అభివద్ధికి ఉమ్మడి జిల్లాకు నిధులు కేటాయించక పోయిన నిర్లక్ష్యంగా ఉండడం చాలా దారుణమని, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి వరంగల్ జిల్లాపై నిర్వియంగా ఉందని అందుకు ప్రతి ఒక్కరు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మార్త బిక్షపతి, నిరంజన్ ,సత్యనారాయణ రావు, గురు ప్రసాద్, ఆర్పి జయంతి లాల్ ,మేఘనాథ్ ,రాజభద్రయ్యలు పాల్గొన్నారు.


బాధిత కుటుంబాలకు పరామర్శ

నవతెలంగాణ-దేవరుప్పుల

మండలంలోని సింగరాజుపల్లి గ్రామంలో మాజీ ఉపసర్పంచ్ కొండ చిన్న బుచ్చిరెడ్డి తల్లి లక్ష్మీ మరియు బీఆర్ఎస్ నాయకుడు రాపాక రోషాలు తండ్రి బిక్షపతి గుండెపోటుతో మరణించగా శుక్రవారం జిల్లా బిఆర్ఎస్ నాయకులు పల్లా సుందరాంరెడ్డి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్ మాజీ మండల అధ్యక్షులు బస్వ మల్లేష్ గౌడ్ ,నియోజవర్గ యూత్ అధ్యక్షులు గడ్డం రాజు, గ్రామ పార్టీ అధ్యక్షులు మేకపోతుల నరసింహ గౌడ్ , కొడకండ్ల మార్కెట్ కమిటీ సభ్యులు కూతాటి నర్సింలు మండల యూత్ అధ్యక్షులు నవీన్ నాయక్ పార్టీ సీనియర్ నాయకులు కత్తుల సోమిరెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ కత్తుల విజయ్ కుమార్ రెడ్డి,మాజీ సర్పంచులు గోపాల్ దాస్ మల్లేష్, రచ్చఎల్లప్ప, రైతు కోఆర్డినేటర్ దాసగని బిక్షపతి,పార్టీ సీనియర్ నాయకులు, వడ్లకొండ పద్మయ్యగౌడ్, పార్టీ ప్రధాన కార్యదర్శి మేడరాజు,కొమ్ము రామచందర్,కొండ పరశురాం రెడ్డి, మేడ స్వామి, రాపాక యాదగిరి, మేడ రాములు, మేడ మల్లేష్, రాపాక నరసయ్య,రాపాక ప్రభాకర్, రాపాక సురేందర్, మేడ నరేష్, తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం

నవతెలంగాణ-పాలకుర్తి



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి పైసా కేటాయించకుండా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడిందని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ విమర్శించారు. పార్లమెంటు బడ్జెట్ సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు బడ్జెట్ కేటాయించకపోవడాన్ని నిరసిస్తూ శుక్రవారం మండల కేంద్రంలో గల రాజీవ్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు రాష్ట్రంలో 8 మంది బిజెపి ఎంపీలను గెలిపించినందుకే కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడిందని ఆరోపించారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జలగం కుమార్, లావుడియా భాస్కర్ నాయక్, గాదెపాక భాస్కర్, గడ్డం యాకసోమయ్య, బైకానీ ఐలేష్ యాదవ్ తో పాటు కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

కార్పొరేషన్ చైర్మన్ సుజాతను కలిసిన లవకుమార్

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

రాష్ట్ర ఆర్య, వైశ్య కార్పొరేషన్ చైర్మన్, టీపీసీసీ అధికార ప్రతినిధి కల్వ సుజాతను శుక్రవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మంతెన లవ కుమార్ మర్యాద పూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

హామీలను విస్మరించిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

నిర్లక్ష్యంపై హక్కుల సాధన కోసం కాజీపేట్‌లో బీఆర్ఎస్ పోరాట దీక్ష

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ



విభజన చట్టంలోని హామీలను విస్మరించిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యంపై హక్కుల సాధన కోసం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం కాజీపేట చౌరస్తాలో నిర్లక్ష్యంపై నిరసన గలం తెలుపుతూ మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ భాస్కర్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ పోరాట దీక్షను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ పట్ల కాంగ్రెస్, బీజేపీ సవతి తల్లి ప్రేమ చూపెడుతుందని పదేండ్ల నుంచి విభజన హామీలు అమలు చేయకుండా తెలంగాణ, ఓరుగల్లుపై నిర్లక్ష్యం వివక్ష చూపెడుతుందన్నారు. బడ్జెట్ లోనూ తెలంగాణ కు వరంగల్ కు ఎలాంటి నిధులు కేటాయించకపోవడం సిగ్గు చేటు అన్నారు. విభజన హామీలను విస్మరించిన కేంద్రం తీరు ప్రజా వ్యతిరేక విధానాలకు అద్దం పడుతుందన్నారు. కాంగ్రెస్, బీజేపీ మాటలు కోటలు దాటుతున్నాయి కానీ బడ్జెట్లో నిధుల కేటాయింపులు గుండు సున్నాలే ఉంటున్నాయి ఉన్నారు. బీజేపీ, కాంగ్రెస్ ఎంపీలు పార్లమెంట్‌లో తెలంగాణ ప్రజల తరపున కొట్లాడాలి అని, కోచ్ ఫ్యాక్టరీ సాధించేంత వరకు తమ పోరాటం ఆపబోమని, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ ఉద్యమంలో వామపక్షాలు, ప్రజాస్వామ్య వాదులు కలిసి రావాలి అని, పార్లమెంట్‌లో విభజన హామీల అమలు అయ్యే వరకు పోరాడుతాం అన్నారు. కేంద్ర బడ్జెట్‌లోనూ తెలంగాణకు అరకొర నిధులే కేటాయించి ఆంధ్ర, బీహార్ రాష్ట్రాలకు వేల కోట్ల నిధులిచ్చారు అన్నారు. మా హక్కులైన కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారంలో ఉక్కుకర్మాగారం, ములుగులో గిరిజన విశ్వవిద్యాల యానికి కేంద్రం నిధులు కేటాయించకపోవడం, కాళేశ్వరానికి జాతీయ హెూదా ఇవ్వలేదు అదే సమయంలో పోలవరానికి ప్రత్యేక నిధులు కేటాయించడం కేంద్రంలోని బీజేపీ తెలంగాణ, వరంగల్ పై చూపుతున్న వివక్షకు నిదర్శనం అన్నారు.నేడు బీఆర్ఎస్ లేకపోవడంతో తెలంగాణకు నిధుల కేటాయింపులో నష్టం జరుగు తోందన్నారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీల్లో 13 హామీలు ఉన్నాయి. ప్రస్తుతం కేవలం నాలుగు హామీలనే అమలు చేస్తున్నది. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే అన్నింటిని అమలు చేస్తామని హామీ ఇచ్చింది కానీ ఏడు నెలలు గడిచినా అతీగతీ లేదు అన్నారు.

డిసెంబర్ 9నే ఇస్తామన్న 4వేల పెన్షన్ లేదు, మహాలక్ష్మిలో మహిళలకు 2500 సాయం ఊసేలేదు, రైతు బంధు నిధులు రైతులు ఖాతాల్లో పడలేదని, వరికిబోనస్ అని చెప్పిన కాంగ్రెస్‌వి బోగస్ మాటలే అన్నారు. 250 గజాల స్థలం, రూ. 5లక్షల ఆర్థిక సాయం కోసం ఉద్యమకారులు ఎదురు చూస్తున్నారు అన్నారు. ఆటో కార్మికులకు కాంగ్రెస్ మాయ మాటలు చెప్పి మొండి చేయి చూపిందన్నారు. కేసీఆర్ ప్రభుత్వం అమలు చేసిన కేసీఆర్ కిట్, దళితబంధు, బీసీబంధు, మైనారిటీబంధు, గొర్రెల పంపిణీ పథకం బంద్ చేసింది, అని పట్టణ, పల్లె 'ప్రగతి' ద్వారా దేశంలోనే అత్యధిక అవార్డులు పొందిన కార్యక్రమానికి కాంగ్రెస్ మంగళం పాడింది అన్నారు. న్యూట్రిషన్ కిట్ రంజాన్, బక్రీద్, క్రిస్మస్ కానుకలు బతుకమ్మ చీరలు అన్ని బందైనాయి అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

' పిల్లర్లు దెబ్బతిన్న మాట వాస్తవమా కాదా ? '

నవతెలంగాణ-మహదేవపూర్

మేడిగడ్డ బ్యారేజ్‌లో రెండు పిల్లర్లు దెబ్బతిన్న మాట వాస్తవమా కాదా ? అని ప్రజా సేవకుడు తాజా మాజీ జడ్పిటిసి భర్త గుడాల శ్రీనివాస్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఒక బ్లాకు లో ఉన్న పది పిల్లర్లు తీసివేసి కొత్త పిల్లర్ల నిర్మాణం చేయాలని ఇంజనీరింగ్ అధికారులు , ఢిల్లీ శాస్త్రవేత్తలు తెలుపుతున్నారని అన్నారు. దీని అంచనా సుమారు రూ.600 కోట్ల పైన ఉంటుందన్నారు. బ్యారేజీలు నిర్మాణం ఇంజనీరింగ్ శాఖ అధికారులు చేయాలి కానీ గత ప్రభుత్వంలో రాజకీయ నాయకులు చెప్పినట్టు కమిషన్ల కోసం పని జరిగిందన్నారు. రెవెన్యూ అధికారి భూసేకరణ చేయాలి కానీ ఇంజనీరింగ్ అధికారులు భూసేకరణ చేసి డబ్బులు ఇచ్చినట్టు ఆరోపించారు. గత ప్రభుత్వంలో ఐదు సంవత్సరాల క్రితం కాన్సెంట్ అవార్డు ఇచ్చింద్రు అని, అప్పటి ప్రభుత్వము ఓడిపోయే ముందు జనరల్ అవార్డు ఇస్తామని రెండు మాటలు మాట్లాడారని అన్నారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , మంత్రివర్గ సహచరులు బ్యారేజ్లను కాపాడి రైతులకు న్యాయం చేస్తారని అన్నారు. ప్రజలను తప్పుదోవ పట్టించడం మంచి పద్ధతి కాదని, ఇప్పటికైనా పద్ధతులు మార్చుకోవాలని కోరారు.



30శాతం నిధులు కేటాయించాలి : పీడీఎస్‌యూ

నవతెలంగాణ-మహబూబాబాద్

కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలోనూ రాష్ట్ర బడ్జెట్ విద్యార్థులను మోసగించిందని పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ అన్నారు. శుక్రవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సంఘ సమావేశంలో ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో విద్యారంగానికి 7.31శాతం తక్కువ నిధులు కేటాయించడం సిగ్గుచేటని అన్నారు. ప్రభుత్వం రాష్ట్ర అసెంబ్లీలో 2024 - 2025 వార్షిక బడ్జెట్ను 2,91,159 కోట్లతో ప్రవేశ పెట్టిందని, దీనిలో విద్యారంగానికి కేవలం 21,292 కోట్లు అంటే 7.3శాతం మాత్రమే కేటాయించారన్నారు. విద్యాశాఖకు మంత్రిని కేటాయించకుండా విద్యా రంగానికి బడ్జెట్ కేటాయించిన ప్రభుత్వంగా చరిత్రలో కాంగ్రెస్ పార్టీ నిలిచిందని తెలిపారు. కాంగ్రెస్ ఎన్నికల సమయంలో విద్యారంగానికి బడ్జెట్లో 15శాతం నిధులు కేటాయిస్తామని చెప్పి ఇప్పుడు ఇంత తక్కువ నిధులు మాత్రమే కేటాయించడం శోచనీయమని అన్నారు. వీరు కేటాయించిన బడ్జెట్ ఏ మూలకు సరిపోవు. ఇప్పటికే రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో కళాశాలలో యూనివర్సిటీలలో మౌలిక సదుపాయాలు లేవన్నారు. అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను సవరించి విద్యారంగానికి కనీసం 30 శాతం నిధులు కేటాయించాలని కోరారు. నిరుద్యోగ సమస్యలను పరిష్కరించడానికి జాబ్ క్యాలెండర్ విడుదల చేసి స్పష్టమైన విధివిధానాలను తయారు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యూ నాయకులు సిద్దు, ప్రకాష్, దినేష్, మహేందర్, అఖిల్, ప్రమోదర్, రాజేష్, సింహాద్రి, తదితరులు పాల్గొన్నారు.

విద్యరంగానికి ప్రాధాన్యత ఇవ్వలేదు

టిపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సిద్ధోజు కవిత



నవతెలంగాణ నెల్లికుదురు

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో విద్యారంగానికి సరైన ప్రాధాన్యత ఇవ్వలేదని టిపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సిద్ధోజు కవిత అన్నారు. మండలంలోని ఆలేరు గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో మధ్యాహ్న విరామ సమయంలో టిపిటిఎఫ్ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగ పై మాటలేతప్ప చేతలు లేవన్నట్టుగా రాష్ట్ర బడ్జెట్ లో కేటాయింపులు గత ప్రభుత్వ విధానాన్నే కొనసాగించిందని అన్నారు. నిధుల కేటాయింపు పెంచకపోవడంతో విద్యను ప్రవేటు రంగానికి వదిలివేసే కుట్రగా భావించాల్సి వస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో జయప్రకాష్,హరీష్, నర్సయ్య, స్రవంతి, మహేష్, సునీత, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా పోరాటాల కాగడ రాయల చంద్రశేఖర్

నవతెలంగాణ- ఇనుగుర్తి

ప్రజలు తమ సాగుతున్న దోపిడి అణిచివేతల పై సాగుతున్న పోరాట కాగడ రాయల చంద్రశేఖర్ అని సిపిఐ(ఎంఎల్)మాస్ లైన్ మహబూబాబాద్ డివిజన్ నాయకులు కందాల రంగయ్య అన్నారు. జులై 16న ఖమ్మంలో రైలు ప్రమాదంలో చనిపోయిన సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కేంద్ర నాయకులు రాయల చంద్రశేఖర్ సంతాప సభ జులై 28న ఖమ్మంలో జరిగే పోస్టర్‌ను శుక్రవారం మండల కేంద్రంలో విడుదల చేశారు. మూడోసారి అధికారంలోకి వచ్చిన మోడీ దేశ ప్రజలను ఇంత బికారులుగా మార్చి పెట్టుబడిదారులకు కార్పొరేట్ సంస్థలకు లబ్ధి చేసుకునే విధానాలను అమలు చేస్తుందని అన్నారు. అది నిన్నటి కేంద్ర బడ్జెట్ ద్వారా మరోసారి నిరూపితమైందని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణలు వేగవంతం చేస్తూ ప్రజా ఆస్తులను బడా బాబులకు కట్టపెట్టే విధానాలను తీవ్రతరం చేస్తుంటే పోరాడాల్సిన తరుణం లో రాయల చంద్రశేఖర్ మరణం బాధాకరమైందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల అమలులో చిత్తశుద్ధి లేదని ఆరోపించారు. హామీల అమలు కై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కందుల శ్రీశైలం, కందాల యాకయ్య, ఓరుగంటి రామస్వామి, రాజాలు,సేవ్య,రాములు, బిక్సమ్, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

రాయల చంద్రశేఖర్ సంతాప సభ

నవతెలంగాణ-నెల్లికుదురు

సీపీఐఎంఎల్ మాస్ ల్యాండ్ కేంద్ర కమిటీ సభ్యుడు కంట్రోల్ కమిషన్ చైర్మన్ రాయల చంద్రశేఖర్ సంతాప సభను ఘనంగా నిర్వహించినట్లు ఆ పార్టీ సీనియర్ నాయకులు బండపల్లి వెంకటేశ్వర్లు మంజంపల్లి వీరన్న తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి సంతాప దినాన్ని నిర్వహించారు పార్టీ సీనియర్ నాయకులు బండపల్లి వెంకటేశ్వర్లు, ముంజంపల్లి వీరన్న పాల్గొని మాట్లాడారు. ఆయన మరణం పార్టీకి తీరని లోటు అన్నారు. చంద్రశేఖరన్న సంతాప సభ ఈనెల 28వ తేదీన ఖమ్మంలోని ఎస్సార్ ఫంక్షన్ హాల్లో నిర్వహిస్తున్నామని విజయవంతం చేయాలని కోరారు మల్లేష్, వెంకన్న, రాములు, రాజన్న, తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చిన హామీల అమలులో కాంగ్రెస్ విఫలం : బీజేపీ

నవతెలంగాణ నెల్లికుదురు

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చి నెలలు గడిచినప్పటికీ అమలు పరచడంలో విఫలంచెందిందని బిజెపి మహబూబాద్ జిల్లా అధికార ప్రతినిధి హిందూ భారతి ఆరోపించారు. మండల కేంద్రంలోని ఆ పార్టీ మండల అధ్యక్షుడు వద్ది భవాని ప్రసాద్ అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం నూతన ఎస్సైని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలుపరచకుండా కాలయాపన చేసేందుకు ప్రయత్నిస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ పతనం ప్రారంభమవుతుందని అన్నారు. గతంలో కూడా బీఆర్ఎస్ ఇచ్చిన హామీలను అమలు పరచడంలో విఫలం చెందినందుకే ఈరోజు ఓటమికి కారణమైందని గుర్తు చేశారు. అలాగే కాంగ్రెస్ పార్టీ కూడా పట్టి పట్టనట్టుగా వ్యవహరిస్తుందని అన్నారు. జరగబోయే స్థానిక ఎన్నికల్లో బిజెపి పార్టీ గెలుపు కోసం గ్రామాలలో కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. మా కార్యకర్తలను బెదిరిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ దుస్సా యాకయ్య ఉపాధ్యక్షులు తోట రమేష్ జనరల్ సెక్రెటరీ రంజిత్ గౌడ్ పార్టీ సీనియర్ నాయకులు రాసాయాకిరెడ్డి సాయి శివ గౌడ్ లక్ష్మణ్ కస్తూరి శంకర్, కస్తూరి మురళి, నల్లని పాపారావు వెలుకూచి నాగయ్య శాస్త్రి సురేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

సైడ్ కాలువలు ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-చిట్యాల





చిట్యాల మండల కేంద్రం లో సైడ్ కాలువలు లేకపోవడంతో వ్యాపారస్తులు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పాలకులు అధికారులు జర పట్టించుకోవాలని మండల కేంద్ర ప్రజలు పేర్కొంటున్నారు. గత 10 ఏళ్ల నుండి ఎంతో అభివద్ధి చెందుతున్న మండల కేంద్రాన్ని అభివృద్ధి చేయడంలో గత పాలకులు అధికారులు పూర్తిగా విఫలమయ్యారని ప్రజలు ఆరోపిస్తున్నారు. మండల కేంద్రంలో ప్రధాన రహదారి ఇరువైపులా సైడ్ కాలువలు లేకపోవడంతో వర్షాకాలం వస్తే వర్షపు నీరు రోడ్డుపైన నిలిచి దుర్గంధం వెదజల్లే నడవడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని పేర్కొంటున్నారు. రోడ్డుకు ఇరువైపుల నీరు చేరడంతో దోమలు ఈగలు ఆలీ ప్రజలు రోగాల బారిన పడుతున్నారని పేర్కొంటున్నారు. గత ప్రభుత్వాయంలో అనేక దఫాలుగా పాలకులకు అధికారులకు తెలిపినప్పటికీ సైడ్ డ్రైనేజీ ఏర్పాటు చేయడంలో పూర్తిగా విఫల మయ్యారని ఆరోపిస్తున్నారు. స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు స్పందించి చిట్యాల మండల కేంద్ర ప్రజలకు అవసరమైన డ్రైనేజీ ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తు న్నారు.

కాలువలు ఏర్పాటు చేయాలి

సైడ్ కాలువలు లేకపోవడంతో ప్రజలు వ్యాపారస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు రోడ్డుపైనే నీరు నిలుస్తుంది. దీంతో దారిపై వెళుతున్న ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వెంటనే సంబంధిత స్పెషల్ ఆఫీసర్ జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లి సైడ్ కాలువలు ఏర్పాటు చేసే విధంగా ప్రతి ఒక్కరు చొరవ తీసుకోవాలి.

-ఏవైఎస్ మండల అధ్యక్షుడు సరిగొమ్ముల రాజేందర్

ఎమ్మెల్యే జీఎస్ఆర్‌ను కలిసిన మార్కెట్ నూతన పాలకవర్గం

నవతెలంగాణ-చిట్యాల:



ఇటీవలే రాష్ట్ర ప్రభుత్వం చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీకి నూతనంగా పాలకవర్గాన్ని నియమించింది. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణ, వైస్ చైర్మన్ రఫీల నేతత్వంలో చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకమండలి సభ్యులంతా శుక్రవారం హన్మకొండలోని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణరావు స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి ఘనంగా సన్మానించారు. అనంతరం నూతనంగా నియమితులైన చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గానికి ఎమ్మెల్యే గండ్ర అభినందనలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..నూతనంగా నియమితులైన చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం రైతులకు మేలు చేసే విధంగా పనిచేయాలని అన్నారు. ప్రభుత్వం రైతుల కోసం చేపట్టే సంక్షేమ పథకాలను రైతులకు చేరవేయాలన్నారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన చిట్యాల వ్యవసాయ మార్కెట్ పాలకవర్గం చైర్మన్ గుమ్మడి శ్రీదేవి, వైస్ చైర్మన్ ఎండి రఫీలు మాట్లాడారు. పార్టీలో కష్టపడి పనిచేసే కార్యకర్తలను గుర్తించి..ఉన్నతమైన స్థానంలో మమ్మల్ని నిలబెట్టిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అడుగుజాడల్లో పనిచేస్తూ..పేద ప్రజలకు, రైతుల పక్షాన నిలబడతామని తెలిపారు.

సద్వినియోగం చేసుకోవాలి

డిపో మేనేజర్ జి లక్ష్మీనారాయణ

నవతెలంగాణ - భూపాలపల్లి టౌన్/కోల్‌బెల్ట్

రానున్న కాలంలో అధికంగా వివాహాది శుభకార్యాలు ఉన్న కారణంగా బస్సులు అద్దెకు ఇచ్చేందుకు భూపాలపల్లి డిపో సిద్ధంగా ఉందని ఇందులో భాగంగా ప్రజలకు సురక్షితమైన ప్రయాణం అతి తక్కువ ఖర్చుతో పెళ్లిళ్లకు,శుభకార్యాలకు, తీర్థయాత్రలకు ఆర్డినరీ పల్లె వెలుగు, ఎక్స్ప్రెస్ సూపర్ లగ్జరీ బస్సులను అద్దెకు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని డిపో మేనేజర్ శ్రీ జి లక్ష్మీనారాయణ తెలిపారు. అవకాశాన్ని ప్రజలు సద్వినియోగపరుచుకోవాలని కోరారు. పూర్తి వివరాలకు 9959226707,9701967519లో సంప్రదించాలని కోరారు.

వ్యవసాయ రంగానికి అధిక బడ్జెట్ కేటాయించడం పట్ల హర్ష వ్యక్తం

కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర కోఆర్డినేటర్ పెరుమాండ్ల గుట్టయ్య గౌడ్

నవతెలంగాణ-నెల్లికుదురు

వ్యవసాయ రంగానికి కాంగ్రెస్ పార్టీ అధిక బడ్జెట్ కేటాయించడం పట్ల హర్ష వ్యక్తం ప్రకటిస్తున్నట్లు కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర కోఆర్డినేటర్ పెరుమాండ్ల గుట్టయ్య గౌడ్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ జరుగుతున్న అసెంబ్లీ సమావేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి డిప్యూటీ ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకి, మంత్రివర్గానికి కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నడూ లేని విధంగా రాష్ట్ర బడ్జెట్లో 25శాతం వ్యవసాయానికి నిధులు కేటాయించడం ఇది రైతుల పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనం అన్నారు. గత ప్రభుత్వ రుణమాఫీ కి ప్రతి బడ్జెట్లో పేరుకే నిధులు కేటాయించిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కేటాయించిన ప్రతి పైసా వెంటనే రైతులకు అందిస్తుందన్నారు. ఈ బడ్జెట్లో నిధులు కేటాయించి రైతు ప్రభుత్వం అని నిరూపించుకున్న ప్రభుత్వానికి రాష్ట్ర రైతుల తరపున కృతజ్ఞతలు తెలిపారు

రైతు బీమాను నమోదు చేసుకోండి

మండల వ్యవసాయ అధికారి నెలకుర్తి రవీందర్ రెడ్డి

నవతెలంగాణ నెల్లికుదురు

రైతు బీమా ను నమోదు చేసుకుని రైతులు ఆగస్టు 5వ తారీఖు లోపు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి నెలకుర్తి రవీందర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ రైతు బీమా కు సంబంధించిన వారు ఎంతమంది ఉన్న గతంలో భీమా చేయించుకుని రైతులు వచ్చిన ఐదవ తేదీ లోపు చేసుకుని అవకాశం ఉందని అన్నారు. ఆయా గ్రామాలకు సంబంధించిన విస్తరణ అధికారులు రైతు వేదికలలో ఉన్నారని వారికి అందజేసినట్లైతే నమోదు చేస్తారని అన్నారు. ప్రస్తుతం 2024 సంవత్సరానికి సంబంధించి రైతు బీమా నమోదు కార్యక్రమం కొనసాగుతుందని అన్నారు. 2023 ఆగస్టు నుండి 2024 జూన్ 28వ తారీకు వరకు నెల్లికుదురు మండలంలోని వివిధ గ్రామాలకు సంబంధించి 937 కొత్త పాసు పుస్తకాలు ఆన్లైన్లో రావడం జరిగిందన్నారు. ఇందులో 260 మంది రైతుల వివరాలు రావాల్సి ఉందన్నారు. కొత్త పాస్ పుస్తకాలు వచ్చిన రైతులు తమ వివరాలను రైతు బీమా ఫారంలో నింపి వ్యవసాయ విస్తరణ అధికారులకు ఆగస్టు 5వ తేదీ లోపు ఇవ్వాలన్నారు. ఇదివరకే బీమా లో నమోదైన రైతుల నామినీల మార్పులు చేర్పులు ఉంటే జులై 30వ తేదీ లోపు వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించి మార్పులు చేసుకోవచ్చని అన్నారు.

యూత్ కాంగ్రెస్ మంథని అసెంబ్లీ అధ్యక్ష బరిలో కుంభం మహేష్ రెడ్డి

నవతెలంగాణ-మల్హర్‌రావు

కాంగ్రెస్ పార్టీ యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో మంథని అసెంబ్లీ అధ్యక్షుడిగా మల్హర్ మండలంలోని కుంభంపల్లి గ్రామానికి చెందిన కుంభం మహేష్ రెడ్డి బరిలో ఉన్నట్లు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మంథని అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా ఆశీర్వదించి గెలిపించినట్లయితే అందరికి అందుబాటులో ఉండి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని మహేష్ రెడ్డి తెలిపారు. మంథని నియోజకవర్గ యువకుల అభిప్రాయం మేరకు ఆన్లైన్ ద్వారా నామినేషన్ దాఖలు చేశానని తెలిపారు. ఆగస్టు 5 నుంచి సెప్టెంబర్ 5 వరకు జరిగే ఎన్నికల్లో పోటీలో ఉన్నట్లు తెలిపారు. ఆన్లైన్ ప్రక్రియ ద్వారా ఎన్నుకోబడే ఈ అధ్యక్ష పోటీల్లో కార్యకర్తలు అందరూ తనకు మద్దతుగా యువకులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ప్రోత్సహించాలని, ఆన్లైన్ ద్వారా తమకు ఓటు వేయించి అత్యధిక మెజార్టీతో వచ్చేలా చూడాలని మహేష్ రెడ్డి కోరారు.

చిట్యాల మండల తాసిల్దార్ బదిలీ..

నూతన తాసిల్దార్‌గా ఎన్ హేమ

నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల మండల నూతన తాసిల్దారుగా ఎన్ హేమను నియామకం చేసినట్లు శుక్రవారం ఉత్తర్వులు వెలువడ్డాయి. గతంలో పనిచేసిన ఎండి కాజా మహినుద్దీన్ బదిలీపై భూపాలపల్లి జిల్లా కలెక్టర్ ఆఫీస్ కు బదిలీ అయినట్లు జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు.

వర్షానికి కూలిన చెట్టు విద్యుత్ స్తంభం

నవతెలంగాణ-గణపురం

గణపురం మండలం సీతారాంపురం గ్రామంలో శుక్రవారం రాత్రి కురిసిన వర్షానికి గాలి దుమారానికి చింతచెట్టు విరిగి విద్యుత్ తీగల మీద పడింది. దీంతో విద్యుత్ స్తంభం విరిగిపోయింది దీంతో సీతారాంపురం గ్రామం అంధకారంగా మారింది విద్యుత్‌శాఖ అధికారులు మరమ్మత్తులు చేసేందుకు తీవ్ర కృషి చేశారు. అనంతరం విరిగిన విద్యుత్ స్తంభం లైన్ కట్ చేసి మిగతా వీధులకు విద్యుత్తును సరఫరా చేశారు.

కార్గిల్ యుద్ధ వీరుల త్యాగాలు విస్మరించొద్దు

మాజీ ఎమ్మెల్యే ఎం ధర్మారావు

నవతెలంగాణ-మరిపెడ

మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలో శుక్రవారం కార్గిల్ దివాస్‌ను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హనుమకొండ మాజీ ఎమ్మెల్యే ఎం ధర్మారావు, కార్గిల్ స్తూపం వ్యవస్థాపక చైర్మన్ గాదెరాంబాబు హాజరై యుద్ధ వీరులకు నివాళులర్పించారు. అనంతరం ధర్మారావు మాట్లా డుతూ దేశం కోసం ప్రాణాలర్పించిన వీరుల త్యాగాలను దేశభద్రత కోసం చేస్తున్న వారి కృషి ఎనలేనిదని అన్నారు. జిల్లా బిజెపి అధ్యక్షులు వెంకటేశ్వరరావు, బిజెపి మహిళ నాయకురాలు భూక్యా సంగీత, మండల పార్టీ అధ్యక్షులు బింగి రమేష్ యాదవ్, పట్టణ బిజెపి అధ్యక్షులు లింగం, జిల్లా నాయకులు గంగాధర్, భాస్కర్, మాజీ నాయకులు శ్రీనివాస్ నాయక్, తదితరులు ఉన్నారు.

ఘనంగా కార్గిల్ అమర జవాన్లకు నివాళులు

నవతెలంగాణ తొర్రూరు

కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా కార్గిల్ యుద్ధంలో వీర మరణం పొందిన అమర జవాన్లకు స్థానిక అమరవీరుల స్థూపం వద్ద శుక్రవారం బిజెపి నాయకులుఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు కస్తూరి పులేందర్, అలిసేరి రవిబాబు మాట్లాడుతూ కార్గిల్ విజయ దినోత్సవం ఏటా జూలై 26న దేశవ్యాప్తంగా జరుపబడుతుందని, 1999 జూలై 26న భారతదేశ సైన్యం పాకిస్తాన్ సైన్యంపై విజయం సాధించిన దానికి గుర్తుగా ఈ దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కొండ యాకన్న, గుండా సురేష్, సురేష్ నాయక్,జలగం రవిందర్, నాయలు కందగట్ల సోమశేఖర్, చలువాది సత్యనారాయణ, ప్రదీప్, రాజేష్, రాజు, శ్రీకాంత్, సాయి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కార్గిల్ విజయ్ దివాస్

నవతెలంగాణ-చిట్యాల

మండల కేంద్రంలోని కాకతీయ హైస్కూల్లో కార్గిల్ విజయ్ దివాస్ ను ఘనంగా జరుపుకున్నారు. కాకతీయ పాఠశాలలో అమరవీరులకు నివాళులర్పించి వారిని గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ మహమ్మద్ హఫీజ్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటుగా దేశభక్తి పెంపొందించుకొని దేశాన్ని కాపాడే వీర జవాన్లు గా కూడా ఎదగాలని విద్యార్థులను కోరారు. ఈ సమావేశంలో పాఠశాల ఉపాధ్యాయులు గుండా రమేష్, కుమారస్వామి, సంపత్, కుమార్, మూగల రేణుక, రమాదేవి, విజేత, భాను,అనూష, అస్రియా విద్యార్థులు పాల్గొన్నారు.

కార్గిల్ యుద్ధ వీరులకు నివాళులు

నవతెలంగాణ-మహాదేవపూర్

కార్గిల్ యుద్ధ వీరుల త్యాగాలకు, వారి విరోచ్చిత ధైర్య సాహసలకు, వారి ప్రాణ త్యాగలకు గుర్తుగా జూలై 26 విజయ్ దివస్ ను పురస్కరించుకొని మహదేవాపూర్ మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో అమరులైన జవాన్లకు కొవ్వొతులతో నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి మంథని రాజేందర్, వైస్ ప్రెసిడెంట్ అంకరి రాజేందర్, యూత్ ప్రసిడెంట్ రాంశెట్టి మనోజ్, బీజేపీ నాయకులు, ఐలయ్య, శ్రీనివాస్, లక్ష్మి నారాయణ, రవి, బీజేపీ కార్యకర్తలు, పూర్ణచందర్,రాజు, సాయి, శ్రీకాంత్, సంపత్, శ్రవణ్, రాకేష్, ప్రశాంత్, చింటూ, పోచం పాల్గొనన్నారు.

అతివేగం ప్రాణాంతకం..

మద్యం సేవించి వాహనం నడిపితే కఠిన చర్యలు

భూపాలపల్లి సిఐ నరేష్ కుమార్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

అతివేగం ప్రాణాంతకమని మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని భూపాలపల్లి సిఐ నరేష్ కుమార్ తెలిపారు. గురువారం రాత్రి మంజునగర్ లోని రోడ్డు మైసమ్మ గుడి వద్ద మైదమ్ కిరణ్ కుమార్ అనే వ్యక్తి అతివేగంగా అజాగ్రత్తగా కారు నడపడం వల్ల కారు కరెంటు స్తంభాన్ని ఢీకొని బోల్తా పడింది. ఈ ఘటనలో పెద్ద ప్రమాదమే తప్పింది. కాగా శుక్రవారం సీఐ నరేష్ కుమార్ సంఘటన స్థలాన్ని పరిశీలించారు. కేసు నమోదు చేసి విచారణ చేపట్టామని వివిధ రకాల మోటర్ వాహనాలు లారీ,బస్సు, కారు, జీపు మొదలైన వాహనాలు నడిపే డ్రైవర్లు అతివేగంగా వెళ్లరాదని అన్నారు. ట్రాఫిక్ రూల్స్ పాటించాలని మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ద్విచక్ర వాహనం నడిపేవారు హెల్మెట్ ధరించాలన్నారు.

రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి చిన్న చూపు

ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి నేరెళ్ల జోసెఫ్

నవతెలంగాణ - భూపాలపల్లి టౌన్

శుక్రవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని స్థానిక రావి నారాయణరెడ్డి భవన్ లో ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో విద్యారంగాన్ని చిన్నచూపు చూసిందని ఏఐఎస్ఎఫ్ నాయకులు ప్లకార్డ్ లతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి నేరెళ్ల జోసెఫ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు విద్యారంగానికి పదిహేను శాతం బడ్జెట్ కేటాయిస్తామని చెప్పి కేవలం 7శాతం కేటాయించి విద్యారంగాన్ని చిన్నచూపు చూసిందన్నారు. ఎన్నికల లో ఆరు గ్యారెంటీ పథకంలో భాగంగా విద్యా భరోసా పథకం కింద ప్రతి విద్యార్థికి ఐదు లక్షల రుణ సహాయం చేస్తామని హామీ నిలుపుకోలేదని అన్నారు. పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలు ఎనిమిది వేల కోట్లు ను విడుదల చేయాలని ప్రతి మండలానికి ఇంటర్నేషనల్ పాఠశాలలను కట్టిస్తామని, రెండు మూడు గ్రామాలను కలుపుకొని గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చారని ఆ హామీలన్నీ నిలుపుకోవాలని అన్నారు. వెంటనే విద్యారంగా సమస్యలను పరిష్కరించాలని కోరారు. బడ్జెట్ సవరించి విద్యారంగానికి నిధులు కేటాయించాలని కోరారు. యూనివర్సిటీలకు వెయ్యి కోట్లు కేటాయిస్తామని చెప్పి తక్కువ నిధులను కేటాయించడం సరికాదన్నారు. బడ్జెట్‌లో అధిక నిధులు కేటాయించి విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని అన్నారు. లేదంటే భవిష్యత్తులో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాల నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు ఒడ్డుల సాకేత్ రెడ్డి,సంపత్,రాజేష్, దిలీప్,సాయి,లావణ్య,స్వరూప వనిత తదితరులు పాల్గొన్నారు.

బీరువాలు బహూకరణ

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికలకు శ్రీ సీతారామ సేవా సదన్ మంథని వారు శుక్రవారం రెండు బీరువాలను బహుకరించడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి సరిత, ఉపాధ్యాయులు హరిబాబు దిద్దిళ్ల గణపతి, కమిటీ సభ్యులందరికీ కూడా కృతజ్ఞతలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల శ్రేయోభిలాషి వామన్‌రావు, పాఠశాల ఉపాధ్యాయులు మడక మధు తదితరులు పాల్గొన్నారు.

డ్రైడే, వైద్య శిబిరాలు

నవతెలంగాణ-మహదేవపూర్

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అంబటిపల్లి పరిధిలోని మహదేవ్పూర్ పలిమల మండలంలోని గ్రామాలలో వైద్య సిబ్బంది, వైద్యాధికారి రామారావు క్షేత్రస్థాయి సూపర్వైజర్ల పర్యవేక్షణలో శుక్రవారం సూరారం అంబటిపల్లి ఆరోగ్య ఉపకేంద్రాల పరిధిలో డ్రైడే కార్యక్రమాలను నిర్వహించారు. పరిమెల మండల పరిధి పలిమల గ్రామంలో. వైద్య శిబిరం నిర్వహించారు. దోమల నియంత్రణ చర్యలు ఫ్రైడే కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా డాక్టర్ రామారావు మాట్లాడుతూ ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. కార్యక్రమంలో డాక్టర్ మురళీధర్ రావు సూపర్వైజర్ మసుకలి హెల్త్ అసిస్టెంట్ సత్యనారాయణ ఏ ఎన్ ఎం లు ఆశ వర్కర్లు పాల్గొన్నారు

పల్లెల్లో ముమ్మరంగా పారిశుధ్యం

నవతెలంగాణ-మల్హర్‌రావు

భూపాలపల్లి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని వల్లెంకుంట,కొయ్యూర్, దుబ్బపేట గ్రామాల్లో ప్రతి ఇంటికి తిరిగి ఫ్రై -డే డ్రై-డే కార్యక్రమంలొ భాగంగా ముమ్మరంగా పారిశుధ్య పనులు పంచాయతీ కార్యదర్శులు నరేశ్,ప్రసాద్, ప్రవీణ్ ఆధ్వర్యంలో చేపట్టారు. గ్రామ ప్రజల ఇండ్లలొ పాత టైర్లు, కూలర్లు, రోళ్లు, పగిలిన కుండలు, వాడి వదిలేసిన మద్యం సిషాలు, పూల కుండీలు మొదలైన వాటిలో నీరు నిల్వ కుండా చూడాలని, వాటిని ఎప్పటికప్పుడు బోర్లించి పెట్టాలని, నిత్యం వాడే డ్రమ్ లలో పరిశుభ్రమైన నీటిని మాత్రమే నింపుకోవాలని, తదితర జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలొ పంచాయతీ సిబ్బంది, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

భారీగా మొక్కలు నాటించిన కార్యదర్శి

నవతెలంగాణ-గణపురం

గణపురం మండలం గాంధీనగర్ పంచాయతీ కార్యదర్శి రాకేష్ ఆధ్వర్యంలో భారీగా మొక్కలు నాటారు. వనమహోత్సవంలో భాగంగా మొక్కలు నాటుతున్నట్లు ఆయన తెలిపారు. మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని అన్నారు. దీంతో సమృద్ధిగా వర్షాలు పడతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

గణపురం తహసీల్దార్ బదిలీ

నవతెలంగాణ-గణపురం

గణపురం తహసిల్దార్ గా పనిచేస్తున్న మురళీధర్ రావు శుక్రవారం బదిలీ అయ్యారు. దాదాపు సంవత్సరం కాలం పాటు పనిచేశాడు. ఆయన స్థానంలో రేగొండ తహసిల్దార్ గా పని చేస్తున్న సత్యనారాయణ స్వామిని గణపురం తహసిల్దార్ గా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ నియమించారు. మురళీధర్ రావును కలెక్టరేట్‌కు బదిలీ చేశారు.

'డబుల్ ఇండ్లు' లబ్ధిదారులకు అందించాలి

జై మహా భారత్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్పీకే సాగర్

నవతెలంగాణ - భూపాలపల్లి టౌన్

భూపాలపల్లి మున్సిపలిటీ పరిధిలోని భాస్కర్ గడ్డ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను తక్షణమే అర్హులకు కేటాయించాలని జై మహాభారత్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్పీ కే సాగర్ జిల్లా కలెక్టర్‌కు శుక్రవారం వినతి పత్రం ఇచ్చారు అనంతరం మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తొమ్మిది నెలలు గడుస్తా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళ ఊసే లేదని అన్నారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని భాస్కర్ గడ్డ సంబంధించిన డబుల్ బెడ్ రూమ్ (661) ఇండ్లను కొత్తగా 2024 సంవత్సరంలో వచ్చినా అప్లికేషన్లను తిరస్కరించి పాత అప్లికేషన్లు పరిగణంలోకి తీసుకుని వారిలో నిరుపేద కుటుంబాలకు న్యాయం చేయాలని కోరారు. పూర్తిగా నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు శిథిలావస్థకు చేరేవరకు చూడకుండా ఇండ్ల పట్టా సర్టిఫికెట్లను అర్హులకు కేటాయించాలని డిమాండ్ చేశారు.

సైలెంట్ డీహైడ్రేషన్‌తో జాగ్రత్తగా ఉండాలి

నవతెలంగాణ - హైదరాబాద్



సైలెంట్ డీహైడ్రేషన్ తో జాగ్రత్తగా ఉండాలి. ఇది తరచూ గుర్తించబడనది. ఆరోగ్యాన్ని ప్రమాదంలోకి నెట్టేసేది. భారతదేశంలో ప్రధానంగా తెలంగాణాలో వేడి, తేమతో కూడిన వాతావరణం ఉంటుంది. ఈ వాతావరణం మిలియన్ల మందిని నిశ్శబ్దంగా ప్రభావితం చేస్తోంది. డీహైడ్రేషన్ తో దాహం వలే కాకుండా గుర్తించదగిన సంకేతాలు, లక్షణాలు లేకుండా సైలెంట్ డీహైడ్రేషన్ సంభవిస్తుంది. శరీరం క్రమంగా ఫ్లూయిడ్, ఎలక్ట్రోలైట్లను కోల్పోతుంది. దీంతో శరీరం డీహైడ్రేషన్ కు గురవుతుంది. ఫ్లూయిడ్, ఎలెక్ట్రోలైట్స్ కోల్పోవడం వల్ల డీహైడ్రేషన్‌కు దారి తీస్తుందని మనకు తెలుసు. జ్వరం, వికారం, వాంతులు, శ్వాసకోశ ఇన్ఫెక్షన్లు, వేడి సంబంధిత అనారోగ్యాలతో సహా జ్వరం తదితర లేని పరిస్థితులలో కూడా డీహైడ్రేషన్ గమనించవచ్చు. హైదరాబాద్‌లో కిడ్నీ వ్యాధిగ్రస్తులలో వార్షికంగా 10 నుంచి 15 శాతం పెరుగుదల ఉంది. దీనికి కారణం సైలెంట్ డీహైడ్రేషన్. ఇది తదుపరి వచ్చే అనారోగ్య సమస్యలపై జాగ్రత్తగా ఉండమని కోరుతుంది. ఈ సందర్భంగా హైదరాబాద్ గాంధీ మెడికల్ కాలేజీ మాజీ ప్రొఫెసర్, పీడియాట్రిక్స్ హెడ్ డాక్టర్ సీ సురేష్ కుమార్ మాట్లాడుతూ సైలెంట్ డీహైడ్రేషన్ గుర్తించడం చాలా ముఖ్యమన్నారు.

జోరుగా పెరిగిన మహీంద్రా ట్రక్స్ అండ్ బసెస్ డీలర్‌షిప్‌లు

నవతెలంగాణ - హైదరాబాద్



సీఏజీఆర్ ప్రాతిపదికన 2024 ఆర్థిక సంవత్సరంలో 46 శాతం వ్యాపార పరిమాణం పెరుగుదలతో నాలుగేళ్ల పటిష్ట వృద్ధి సాధించిన మహీంద్రా ట్రక్ అండ్ బస్ డివిజన్ (ఎంటీబీడీ) జూలై నెలలో భారత్లో నాలుగు రాష్ట్రాల్లో కొత్తగా అయిదు అధునాతన డీలర్షిప్లను ప్రారంభించింది. వీటిలో రోజుకు 75 పైగా వాహనాలకు సర్వీసులు అందించేలా 37 సర్వీస్ బేలు ఉన్నాయి. అలాగే ఇవి డ్రైవర్ లాడ్జింగ్, 24 గంటల బ్రేక్ డౌన్ అసిస్టెన్స్, యాడ్ బ్లూ మొదలైనవి కూడా అందించగలవు. మహీంద్రా అండ్ మహీంద్రా బిజినెస్ హెడ్ (కమర్షియల్ వెహికల్స్) జలజ్ గుప్తా మాట్లాడుతూ, భారతీయ సీవీ మార్కెట్లో ఎంటీబీడీకి పటిష్టమైన కార్యకలాపాలు ఉన్నాయని, సంస్థ ఇప్పటికే పలు రంగాలు, మార్కెట్లలో 3వ స్థానంలో ఉందన్నారు. కొత్తగా ఈ 5 డీలర్షిప్ల తోడు కావడమనేది నెట్వర్క్ను మరింత పెంచగలదని, మా కస్టమర్ల వాహనాల సర్వీసింగ్కు, వారు తమ ఫ్లీట్లను మరింత సమర్థంగా పనిచేయడంలో తోడ్పాటు అందించేందుకు ఉపయోగపడగలవని విశ్వసిస్తున్నామన్నారు.

జూన్‌లో అత్యధికంగా రీటైల్ సేల్స్ ను సాధించిన ఎంజీ మోటర్స్

నవతెలంగాణ - హైదరాబాద్

భారతదేశపు మొదటి ప్యూర్-ఎలక్ట్రిక్ ఇంటర్నెట్ ఎస్‌యూవీ తమ జెడ్ఎస్ ఈవీ ద్వారా తమ ఎన్ఈవీ (న్యూ ఎనర్జీ వెహికల్) ప్రయాణంలో గణనీయమైన మైలురాయిని జేఎస్ డబ్ల్యూ మోటార్ ఇండియా సాధించింది. ఈ వాహనం అత్యధికంగా తమ నెలవారీ సేల్స్ ను నమోదు చేసింది. క్యూ1 '2024తో పోల్చినప్పుడు క్యూ2 '2024లో జెడ్ఎస్ ఈవీ సేల్స్ 95% పెరిగాయి, భారతదేశంలో జెడ్ఎస్ ఈవీ బయ్యర్స్ లో పెరుగుతున్న ఆకర్షణను పెంచింది. ప్రధానంగా, ఎలక్ట్రిక్ వాహనాలు జూన్ లో కంపెనీ మొత్తం సేల్స్ లో 40% వరకు ఉండి ఎంజీ ఈవీలకు పెరుగుతున్న డిమాండ్ ను మరియు గొప్ప కస్టమర్ ఆమోదాన్ని మరియు సంతృప్తిని మరియు జెడ్ఎస్ ఈవీ దిశగా మార్పును తెలియచేసింది.

డైమ్లర్ ఇండియా కమర్షియల్ వెహికల్స్ బస్ బిజినెస్ హెడ్ నియామకం

నవతెలంగాణ - హైదరాబాద్

డైమ్లెర్ ఇండియా కమర్షియల్ వెహికల్స్ (డీఐసీవీ), డైమ్లర్ ట్రక్ ఏజీ పూర్తి యాజమాన్యంలోని అనుబంధ సంస్థ కాగా, జులై 1, 2024 నుంచి జారీలోకి వచ్చేలా బస్ బిజినెస్ హెడ్గా అందముత్తు పొన్నుసామిని నియమిస్తున్నట్లు ప్రకటించింది. అందముత్తు పొన్నుస్వామి 2011లో డీఐసీవీతో తన ప్రయాణాన్ని ప్రారంభించగా, ఆటోమోటివ్ (ప్యాసింజర్ మరియు కమర్షియల్ వెహికల్) పరిశ్రమలో కార్యకలాపాల నిర్వహణలో ప్రత్యేకతలతో 35 ఏళ్లకు పైగా అనుభవాన్ని కలిగి ఉన్నారు. డైమ్లెర్ ఇండియా కమర్షియల్ వెహికల్స్ మేనేజింగ్ డైరెక్టర్ మరియు సీఈఓ సత్యకం ఆర్య మాట్లాడుతూ, "భారతదేశంలో బస్ పరిశ్రమ సుస్థిర వృద్ధిని సాధిస్తోంది. ఈ మధ్య కాలంలో వృద్ధి సాధిస్తున్న వాణిజ్య వాహనాల పరిశ్రమ పరిమాణంలో కీలక భాగం అయ్యేందుకు సిద్ధంగా ఉండగా, ఇందులో బస్సుల విభాగం ఒక కీలక పాత్రను పోషిస్తోందన్నారు.

శ్రమరహితంగా నగదును అందించే కొత్త క్రెడ్ ఉత్పత్తి

నవతెలంగాణ - హైదరాబాద్

శ్రీమంతులకు అత్యంత రివార్డులు అందించే చెల్లింపుల ప్లాట్ఫారం క్రెడ్, ఇప్పుడు నగదు నిర్వహణ అనుభవంలో మార్పులు తీసుకువచ్చేలా తీర్చిదిద్దారు. వ్యక్తిగతంగా నగదు నిర్వహణను భయపెట్టేలా కాకుండా, స్ఫూర్తిదాయకంగా క్రెడ్ చేస్తుంది. ఆర్థిక పురోగతికి విశ్వసనీయ, తెలివైన, సహాయక మార్గదర్శిగా ఇది నిలుస్తుంది. నగదు నిర్వహణకు పరిపాలనాపరమైన పర్యవేక్షణ సమయం, సంపదతో విపరీతంగా పెరుగుతుంది. కాలక్రమేణా, లావాదేవీలు పలు ఖాతాలుగా విడిపోతాయి: ఇక్కడ వార్తాపత్రిక సభ్యత్వం, మరోచోట ఎస్ఐపి చెల్లింపు, ఇతర అంశాలకు అనుగుణంగా ఆందోళన రెట్టింపు అవుతుంది. తక్కువ విశ్వాసంతో కూడిన ఆర్థిక నిర్ణయాలు - సగటు వినియోగదారుడు ప్రతి నెలా ది200 తీసుకుంటాడు- ఇది కాంపౌండింగ్ను దెబ్బతీస్తుంది. మరియు వారి లక్ష్యాల నుంచి దృష్టి మరల్చుతుంది.

వర్షాకాలంలో తినవలసిన, నివారించాల్సిన మూడు ఆహార పదార్థాలు

నవతెలంగాణ - హైదరాబాద్


వేసవి తాపం నుండి కోరుకుంటున్న ఉపశమనాన్ని వర్షాకాలం తెస్తుంది కానీ ముఖ్యమైన ఆరోగ్య సమస్యలను కూడా వెంట పెట్టుకుని వస్తుంది. వాతావరణ మార్పులు మరియు నిరంతర వర్షాల కారణంగా, ప్రజలు తరచుగా డెంగ్యూ, టైఫాయిడ్, జీర్ణకోశ ఇన్ఫెక్షన్లు, శ్వాసకోశ సమస్యలు మరియు చర్మ సమస్యలు వంటి అనేక ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటారు. రుతుపవనాలు రోగనిరోధక శక్తిని కూడా ప్రభావితం చేస్తాయి, సమతుల్య మరియు పోషకాహారాన్ని తీసుకోవడం యొక్క ప్రాముఖ్యతను సైతం నొక్కి చెబుతుంది. డాక్టర్ రోహిణి పాటిల్, ఎంబిబిఎస్ మరియు పోషకాహార నిపుణులు, రోజువారీ భోజనంలో బాదం, తాజా పండ్లు మరియు కాలానుగుణ కూరగాయలు వంటి పోషకాలు అధికంగా ఉండే ఆహారాలను చేర్చుకోవాలని సలహా ఇస్తున్నారు. ఈ ఆహారాలు అవసరమైన పోషకాలతో నిండి ఉన్నాయని ఆమె వెల్లడిస్తూ, ఇవి శక్తిని పెంచడమే కాకుండా రోగనిరోధక శక్తిని సైతం బలోపేతం చేస్తాయని చెప్పుకొచ్చారు.

బీఎండబ్ల్యూ నుంచి మొదటి ప్రీమియం ఎలక్ట్రిక్ టూ-వీలర్

నవతెలంగాణ - హైదరాబాద్

ఇండియాస్ ఫస్ట్ ప్రీమియం ఎలక్ట్రిక్ స్కూటర్-ఆల్-న్యూ బీఎండబ్ల్యూ సీఈ 04ను బీఎండబ్ల్యూ మోటోరాడ్ ఇండియా తన మొదటి ఎలక్ట్రిక్ ఆఫరింగ్‌గా విడుదల చేసింది. అర్బన్ ఎలక్ట్రిక్ స్కూటర్ భారతదేశంలోని అన్ని ప్రధాన మెట్రోపాలిటన్ కేంద్రాలలో పూర్తిగా బిల్ట్-అప్ యూనిట్ గా అందుబాటులో ఉంటుంది.. సెప్టెంబరు 2024 నుంచి డెలివరీలు ప్రారంభమవుతాయి. తన ఎలక్ట్రిక్ డ్రైవ్, ఫార్వర్డ్-లుకింగ్ డిజైన్ మరియు లేటెస్ట్ టెక్నాలజీతో, న్యూ స్కూటర్ సరికొత్త మొబిలిటీ అనుభవాన్ని అందించేందుకు తయారు చేశారు. మోటార్ బైక్ టెక్నాలజీతో అనుసంధానం చేసిన ఈ స్కూటర్ అర్బన్ ఎన్విరాన్‌మెంట్‌కు ఖచ్చితంగా సరిదూగేలా తేలికగా ఉంటుంది. మిస్టర్ విక్రమ్ పవాహ్, ప్రెసిడెంట్, సీఈఓ బీఎండబ్ల్యూ గ్రూప్ ఇండియా మాట్లాడుతూ, బీఎండబ్ల్యూ మోటోరాడ్ ఇండియాలో ఆల్-న్యూ బీఎండబ్ల్యూ సీఈ 04 తో ఎలక్ట్రో-మొబిలిటీ శకానికి నాంది పలికింది.

ఎస్సీ, ఎస్టీలపై నేరాల్లో యూపీ, ఎంపీ, రాజస్థాన్ టాప్



న్యూఢిల్లీ : దేశంలో ఎస్సీ, ఎస్టీలపై నేరాలు గణనీయంగా పెరుగుతున్నాయి. 2018 నుంచి 2022 వరకూ వివరాలను పరిశీలిస్తే.... రాజస్థాన్‌లో వీరిపై నేరాలు రెట్టింపయ్యాయి. ఎస్సీలపై నేరాల్లో ఉత్తరప్రదేశ్, ఎస్టీలపై దాష్టీకాల్లో మధ్యప్రదేశ్ అగ్రస్థానంలో ఉన్నాయి. ఈ మూడు రాష్ట్రాలు బీజేపీ ప్రభుత్వ పాలనలో ఉన్న విషయం తెలిసిందే. ఈ వివరాలను తాజాగా పార్లమెంట్ సమావేశాల్లో సామాజిక న్యాయ శాఖ సహాయ మంత్రి రాందాస్ అతవాలే వెల్లడించారు. రాజ్యసభ సభ్యులు రాఘవ చద్దా అడిగిన ప్రశ్నకు సమాధానంగా మంత్రి ఈ సమాచారం ఇచ్చారు. మంత్రి ఇచ్చిన వివరాల ప్రకారం ఉత్తరప్రదేశ్‌లో ఎస్సీలపై 2018లో 11,924 నేరాలు జరగ్గా, 2022లో 15,368 నేరాలు జరిగాయి. రాజస్థాన్‌లో ఎస్సీలపై 2018లో 4,607 నేరాలు జరగ్గా, 2022లో 8,752 నేరాలు జరగాయి. ఎస్టీలపై నేరాల విషయంలో మధ్యప్రదేశ్ ముందుంది. ఈ రాష్ట్రంలో 2018లో ఎస్టీలపై 1,868 నేరాలు జరగ్గా, 2022లో 2,979 నేరాలు జరగాయి. రాజస్థాన్‌లో 2018లో ఎస్టీలపై 1,095 నేరాలు జరగ్గా, 2,521 నేరాలు జరిగాయి. దేశమొత్తంగా ఎస్సీలపై 2018లో 42,793 నేరాలు జరగ్గా, 2022లో 57,571 నేరాలు జరిగాయి. ఎస్టీలపై 2018లో 6,528 నేరాలు జరగ్గా, 2022లో 10,064 నేరాలు జరిగాయి. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీల వంటి అణగారిన తరగతుల రక్షణతో సహా శాంతిభద్రతల బాధ్యత రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలదేనని అన్నారు. రాజ్యాంగం ప్రకారం పోలీస్, శాంతిభద్రతలు రాష్ట్ర అంశాలని చెప్పారు.

నీట్-యూజీ ఫలితాల సవరణ

- 17 మందికే టాప్ ర్యాంక్

న్యూఢిల్లీ : ఇటీవల కాలంలో అత్యంత వివాదాస్పదంగా మారిన నీట్-యుజి 2024 సవరించిన ఫలితాలను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) శుక్రవారం వెల్లడించింది. ఈ సవరించిన తుది ఫలితాల్లో 17 మందికే టాప్ ర్యాంక్ లభించింది. మే 5న నిర్వహించిన ఈ పరీక్షకు ముందుగా విడుదల చేసిన ఫలితాల్లో 67 మందికి టాప్ ర్యాంక్ లభించిన సంగతి తెలిసిందే. ఈ తరువాత గ్రేస్ మార్కులను ఉపసంహరించుకుని సవరించిన ఫలితాల్లో 61 మందికి టాప్ ర్యాంక్ లభించింది. తాజాగా శుక్రవారం విడుదల చేసిన ఫలితాల్లో కేవలం 17 మందికే టాప్ ర్యాంక్ లభించింది. ఫిజిక్స్‌లో ఒక ప్రశ్నకు రెండు సమాధానాలు వున్నాయని ఎన్‌టీఏ చెప్పిన తరువాత సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఈ తుది ఫలితాలను ప్రకటించారు. టాప్ 100 ర్యాంక్‌ల్లో 17 మంది 720 మార్కులకు 720 మార్కులు సాధించి టాప్ ర్యాంక్‌లో నిలవగా, ఆరుగురు 716 మార్కులు, 77 మంది 715 మార్కులు సాధించారు. మే 25న నిర్వహించిన నీట్ పరీక్షల్లో అక్రమాలు జరిగాయనే ఆరోపణలపై సీబీఐ విచారణ జరుపుతోంది. ఆరు ఎఫ్ఐఆర్‌లను నమోదు చేసింది. అయితే నీట్-యుజి 2024 పరీక్షను రద్దు చేసి మళ్లీ నిర్వహించాలని కోరుతూ దాఖలైన పిటీషన్‌ను సుప్రీంకోర్టు ఇటీవల తిరస్కరంచిన సంగతి తెలిసిందే.

పరువునష్టం కేసులో యూపీ కోర్టుకు రాహుల్

లక్నో /సుల్తాన్‌పూర్ : పరువునష్టం కేసులో లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సుల్తాన్‌పూర్‌లోని ఎంపీ-ఎమ్మెల్యే కోర్టు ఎదుట శుక్రవారం హాజరయ్యారు. ప్రత్యేక న్యాయమూర్తి శుభం వర్మ ఎదుట హాజరై, తన వాంగ్మూలాన్ని నమోదు చేసుకున్నారు. ఇరుపక్షాల వాదనలు విన్న అనంతరం న్యాయమూర్తి కేసు తదుపరి విచారణను ఆగస్ట్ 12కి వాయిదా వేశారు. తదుపరి విచారణకు రాహుల్ గాంధీ కోర్టుకు హాజరుకానవసరం లేదని తెలిపారు. అమిత్‌షాపై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ 2018 ఆగస్టు 4న స్థానిక బీజేపీ నేత విజయ్ మిశ్రా రాహుల్‌గాంధీపై ఈ కేసు దాఖలు చేశారు. విచారణ అనంతరం రాహుల్ తరపున న్యాయవాది కాశీ ప్రసాద్ శుక్లా మీడియాతో మాట్లాడారు. పరువు నష్టం కేసుకు దారితీసే విధంగా ఎవరిపైనా రాహుల్‌గాంధీ తప్పుడు ప్రకటన చేయలేదని అన్నారు. తేలిగ్గా ప్రచారం పొందేందుకు ఈ కేసు దాఖలు చేశారని చెప్పారు. రాహుల్‌గాంధీ ఉదయం 11 గంటలకు కోర్టుకు రావడంతో పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు అక్కడికి చేరుకున్నారు. కోర్టు ఎదుట భారీస్థాయిలో భద్రతా బలగాలను మోహరించారు. రాయ్‌బరేలీ నుండి విమానంలో లక్నో చేరుకున్న రాహుల్ గాంధీ రోడ్డు మార్గంలో సుల్తాన్‌పూర్‌లోని కోర్టుకు వచ్చారు.



చెప్పులు కుట్టే వ్యక్తితో సంభాషిస్తున్న రాహుల్ గాంధీ

పాలకవర్గంతో 'ఢీ'సీసీబీ



ఖమ్మం సహకార బ్యాంకు సీఈవో, చైర్మెన్ ఏకపక్ష ధోరణి

- డైరెక్టర్లతో సంబంధం లేకుండా టెస్కాబ్ పేరుతో నిర్ణయాలు
- పాలకవర్గం ఆమోదం లేకుండానే బదిలీలు, ఉద్యోగోన్నతులు
- 13 మందికి ఉద్యోగోన్నతిలో డిగ్రీ కొర్రీపై పాలకవర్గం విమర్శలు
- డిగ్రీ చదివినా మళ్లీ చేస్తేనే ప్రమోషన్‌పై డైరెక్టర్ల వ్యతిరేకత

నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

ఖమ్మం జిల్లా కేంద్ర సహకార బ్యాంకు (డీసీసీబీ) పాలనా వ్యవహారాలు పాలకవర్గం ప్రమేయం లేకుండానే ఏకపక్షంగా సాగుతున్నాయి. చైర్మెన్ డి.వెంకటేశ్వర్లు, సీఈవో అబిద్ ఉర్ రెహ్మాన్ వ్యవహరిస్తున్న తీరుపై విమర్శలు వస్తున్నాయి. పాలకవర్గం నిర్ణయాలకు వ్యతిరేకంగా బదిలీలు, ప్రమోషన్లు.. ఇలా ఒకదాని వెంట ఒకటి సాగుతున్నాయి. పాలకవర్గం వ్యతిరేకించినా టెస్కాబ్ నిబంధనల పేరుతో అమలు చేస్తున్నారు. మరో ఆరునెలలు మాత్రమే ఈ పాలకవర్గం పదవీకాలం ఉండటంతో సహకార మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బ్యాంకు వ్యవహారాల్లో జోక్యం చేసుకోవడం లేదని తెలుస్తోంది. పాలకవర్గం డైరెక్టర్లుగా ముగ్గురు మంత్రులు భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు అనుచరులు ఉండటంతో ఇక డీసీసీబీ వ్యవహారాల్లో ముగ్గురు మంత్రుల్లో ఎవరూ జోక్యం చేసుకోవడం లేదు. ఈ నేపథ్యంలో పాలకవర్గం ప్రమేయం లేకుండానే బ్యాంకులో నిర్ణయాలు అమలవుతున్నాయి. తమతో సంబంధం లేకుండా బ్యాంకు నిర్వహణ కొనసాగుతున్న నేపథ్యంలో మెజార్టీ డైరెక్టర్లు సమావేశాలకు దూరంగా ఉండటంతో కోరం లేక మీటింగ్‌లు వాయిదా పడుతున్నాయి.

డీసీసీబీ పాలన అస్తవ్యస్తం..

చైర్మెన్‌ది ఓ దారి.. సీఈవోది మరో దారి.. డైరెక్టర్లది ఇంకోదారిగా ఉండటంతో బ్యాంకు పాలన అస్తవ్యస్తంగా తయారవుతోందనే విమర్శలున్నాయి. కొన్నిరోజులుగా సమావేశాలు, తీర్మానాలు, ఎజెండా ఇవేవీ లేకుండా బ్యాంకు పాలన గాడి తప్పుతోంది. వందేండ్ల చరిత్ర, రూ.3వేల కోట్ల లావాదేవీలున్న ఖమ్మం డీసీసీబీ.. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, ములుగు జిల్లాల్లో విస్తరించి ఉంది. బ్యాంకు పరిధిలో వంద పీఏసీఎస్‌లు, 176 వ్యవసాయేతర సహకార సంఘాలు, 50 డీసీసీబీ బ్రాంచీలు ఉన్నాయి. పాలకవర్గం మధ్య విభేదాల కారణంగా ఇప్పుడు వీటి నిర్వహణలో రకరకాల లోపాలు తలెత్తుతున్నాయి. సహకార మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సొంత జిల్లాలోనే ఈ పరిస్థితి నెలకొనడంతో ఈ విషయంలో మంత్రి జోక్యం చేసుకోవాలనే డిమాండ్ ఊపందుకుంటున్నాయి.

13 మంది ప్రమోషన్స్‌పై డైరెక్టర్ల వ్యతిరేకత..


ఖమ్మం జిల్లా కేంద్ర సహకార బ్యాంకు పరిధిలో పనిచేస్తున్న 13 మంది ఆఫీస్ సబార్డినేట్లకు తాజాగా స్టాఫ్ అసిస్టెంట్లుగా ఉద్యోగోన్నతి కల్పించారు. వారికి సీఈవో రెహ్మాన్ చేతుల మీదుగా మంగళవారం ఉత్తర్వులు అందజేశారు. అయితే దీన్ని పాలకవర్గం వ్యతిరేకించింది. 2020 తర్వాత డిగ్రీ చేసిన వారికి మాత్రమే ప్రమోషన్లు ఇవ్వడాన్ని డైరెక్టర్లు తప్పుబట్టారు. అయినప్పటికీ టెస్కాబ్ నిబంధనల పేరుతో ఉద్యోగోన్నతి కల్పించారు.

టెస్కాబ్ పేరు చెప్పి...

టెస్కాబ్ నిబంధనల పేరుతో బ్యాంకులో బదిలీలు, ప్రమోషన్లు చేపడుతుండటాన్ని పాలకవర్గం వ్యతిరేకిస్తోంది. 2020కి పూర్వం డిగ్రీలున్నా అవి చెల్లవని, ఆ తర్వాత డిగ్రీ చేసిన వారికి మాత్రమే స్టాఫ్ అసిస్టెంట్లుగా ఉద్యోగోన్నతి కల్పించడంపై డైరెక్టర్లు సీఈవోను ప్రశ్నించారు. ఎవరైనా ఒక్కసారే డిగ్రీ చేస్తారు కానీ పదే పదే డిగ్రీలు ఎలా చేస్తారని పాలకవర్గం నిలదీసింది. ఎప్పుడో ఉద్యోగంలో జాయినయిన వాళ్లు మళ్లీ డిగ్రీ చేయాలంటే ఎలా అని ప్రశ్నించారు. దేశంలో ఏ సహకార వ్యవస్థలోనూ ఈ రకమైన నిబంధన లేదని, కేవలం తెలంగాణ సహకార రంగంలోనే ఈ రకమైన నిబంధన ఉండటం ఏంటని ప్రశ్నించారు. అయినప్పటికీ టెస్కాబ్ ఎండీ దీనిపై సానుకూలంగా లేరని, నిబంధనల ప్రకారమే ఉద్యోగోన్నతులు కల్పిస్తున్నామని సీఈవో డైరెక్టర్లకు వివరించారు.

డైరెక్టర్ల మూడు డిమాండ్లు..

సమావేశాలను కోరం లేకుండా డైరెక్టర్లు



బహిష్కరించడానికి ప్రధానంగా మూడు డిమాండ్లు ఉన్నాయి. వీటిలో ఒకటి ఎజెండాలో చైర్మెన్ ఎన్నికను పెట్టాలి. రెండోది ఇటీవల జరిగిన బదిలీల్లో హెచ్ఆర్ పాలసీని అమలు చేయకుండా అక్రమంగా ట్రాన్స్‌ఫర్లు చేశారని, దీనివల్ల కొందరికి అన్యాయం జరిగిందని అంటున్నారు. కాబట్టి ఈ బదిలీలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఇక మూడో అంశానికొస్తే కొద్దిరోజుల క్రితం 22 మంది ఖాతాదారులకు రూ.20లక్షలకు పైగా మార్టిగేజ్ రుణాలు మంజూరు చేశారు. వాస్తవానికి రూ.10 లక్షలకు పైగా రుణాలు ఇస్తే డీజీఎం అనుమతి తప్పనిసరి. కానీ డీజీఎంను వదిలేసి ఆ లోన్లు మంజూరు చేశారనే సాకుతో మేనేజర్లపై చర్యలు తీసుకునేందుకు పూనుకుంటున్నట్టు తెలుస్తోంది. ఇదీ కరెక్టు కాదు.. తమకు అనుకూలంగా వ్యవహరిస్తున్నాడని డీజీఎంపై చర్యలు తీసుకోవడంలో చైర్మెన్, సీఈవో వెనుకాడుతున్నారని సభ్యులు ఆరోపిస్తున్నారు. ఈ మూడు అంశాలు తేలకుండా సమావేశాలకు వచ్చేది లేదని తెగేసి చెబుతున్నారు. ఈనెల 6వ తేదీన జరిగిన సమావేశాన్ని సైతం బహిష్కరించారు. అంతకుముందు రెండు, మూడు సమావేశాలకు కూడా గైర్హాజరయ్యారు. వీటిలో చైర్మెన్, డైరెక్టర్ల ఎన్నికకు సంబంధించిన అంశాన్ని మంత్రితో మాట్లాడి పరిష్కరిస్తామని చైర్మెన్ తెలిపినట్టు విశ్వసనీయ సమాచారం. డైరెక్టర్ల డిమాండ్లకు సంబంధించిన మినిట్స్ కాపీ సైతం 'నవతెలంగాణ'కు అందడం గమనార్హం.

మా విన్నపం స్వీకరించారు

- ఆర్టీసీ యాజమాన్యానికి ఎస్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర కమిటీ ధన్యవాదాలు

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

జూనియర్ అసిస్టెంట్ (మెటీరియల్) పోస్టుల్ని మెకానికల్ సిబ్బందితో నింపాలని కోరుతూ టీజీఎస్ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (ఎస్‌డబ్ల్యూఎఫ్) చేసిన విజ్ఞప్తిని ఆర్టీసీ యాజమాన్యం స్వీకరించి, అమల్లోకి తెచ్చినందుకు ఆ సంఘం రాష్ట్ర కమిటీ ధన్యవాదాలు తెలిపింది. గతంలో జూనియర్ అసిస్టెంట్ పోస్టులకు కండక్టర్లకు మాత్రమే ఇచ్చిన సర్క్యులర్ పైన ఎస్‌డబ్ల్యూఎఫ్ గతంలో వినతిపత్రం ఇచ్చిందనీ, డ్రైవర్లకు కూడా దానిలో అవకాశం ఇవ్వాలని కోరామని ఫెడరేషన్ నాయకులు తెలిపారు. దానితో అప్పుడు వాటిని వాయిదా వేసిన యాజమాన్యం జూనియర్ అసిస్టెంట్ పరీక్షలకు డ్రైవర్లను కూడా అనుమతిస్తూ ఇటీవల సర్క్యులర్ ఇచ్చిందని వివరించారు. తాజాగా జూనియర్ అసిస్టెంట్ (మెటీరియల్) పోస్టుల్లో మెకానికల్ సిబ్బందికి కూడా అవకాశం ఇవ్వాలని కోరామనీ, ఆ మేరకే ఆర్టీసీ యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసిందని తెలిపారు. తమ విజ్ఞప్తుల్ని పరిగణనలోకి తీసుకొని, ఉత్తర్వులు ఇచ్చిన యాజమాన్యానికి రాష్ట్ర కమిటీ శుక్రవారంనాడొక ప్రకటనలో ధన్యవాదాలు తెలిపింది. పరీక్షలు రాయబోయే అభ్యర్థుల కోసం ఇప్పటికే కరీంనగర్, ఖమ్మం, వనపర్తిలో ట్రైనింగ్ క్లాస్‌లు పెట్టామనీ, మిగతా ముఖ్యమైన చోట్ల కూడా వీటిని ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్టు రాష్ట్ర కమిటి ఆ ప్రకటనలో పేర్కొంది. కార్మికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఏడు నెలల వడ్డీని ప్రభుత్వమే భరించాలి

- రుణమాఫీపై స్పష్టమైన ఆదేశాలివ్వాలి : మాజీ మంత్రి హరీశ్ రావు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రైతుల రుణాలకు సంబంధించి గతేడాది డిసెంబర్ నుంచి 7 నెలల వడ్డీని ప్రభుత్వమే భరించాలని మాజీ మంత్రి హరీశ్ రావు డిమాండ్ చేశారు. ఈ మేరకు స్పష్టమైన ఆదేశాలివ్వాలని కోరారు. శుక్రవారం ఎక్స్ వేదికగా హరీశ్‌రావు స్పందించారు. ఏడు నెలల వడ్డీ చెల్లించాకే రుణమాఫీ చేస్తామని బ్యాంకర్లు వేధిస్తుండటంతో రైతులు కొత్త అప్పులు చేయాల్సి వస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బ్యాంకర్ల వేధింపులను ఎదుర్కొన్న ఉమ్మడి మెదక్ జిల్లా, ఉమ్మడి కరీం నగర్ జిల్లాలకు చెందిన రైతులు తనకు చేసిన విజ్ఞప్తులను గుర్తుచేశారు. వారి సమస్యలను పరిష్కరించాలని కోరారు.

ఢిల్లీ కాంగ్రెస్ నిజమా? లేక గల్లీ కాంగ్రెస్ నిజమా?

కాంగ్రెస్ సీనియర్ నేత, ఎంపీ జైరామ్ రమేశ్ విమర్శించిన పీఎం ఫసల్ బీమా యోజనకు సీఎం రేవంత్ రెడ్డి రెడ్ కార్పెట్ పరిచి అమలు చేశారని హరీశ్ రావు విమర్శించారు.ఆదానీకి బీజేపీ దోచిపెడుతున్నదని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపిస్తుంటే, అదే అదానీతో సీఎం రేవంత్ రెడ్డి సర్కారు వేల కోట్ల రూపాయల ఒప్పందాలు చేసుకుందని తెలిపారు. ఢిల్లీ కాంగ్రెస్ చెబుతున్నది నిజమా? తెలంగాణ గల్లీ కాంగ్రెస్ చెబుతున్నది నిజమా? స్పష్టతనివ్వాలని కోరారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు హైకోర్టు నోటీసులు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

నకిలీ పురుగు మందుల అమ్మకాలను అంతం చేసేందుకు తీసుకున్న చర్యలేంటో తెలపాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు హైకోర్టు నోటీసులిచ్చింది. కౌంటర్ పిటిషన్ దాఖలు చేయాలని కేంద్ర వ్యవసాయ శాఖ కార్యదర్శి, ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా(ఎఫ్ఎస్ఎస్ఏఐ)లను ఆదేశించింది. నకిలీ, కల్తీ మందుల అమ్మకాలు అరికట్టడంలో అధికారులు విఫలమయ్యారంటూ సంగారెడ్డిలోని లాయర్ రవికృష్ణ వేసిన పిల్‌ను చీఫ్ జస్టిస్ అలోక్ అరాధే ఆధ్వర్యంలోని డివిజన్ బెంచ్ విచారించింది. విచారణను 4 వారాలకు వాయిదా వేసింది.

కేంద్ర ఆరోగ్యశాఖకు, రాష్ట్ర ప్రభుత్వానికి..

మానసిక ఆరోగ్య సంరక్షణ చట్టం నిబంధనల మేరకు రాష్ట్ర అథారిటీ, జిల్లా కమిటీలను ఏర్పాటు చేయలేదంటూ దాఖలైన పిల్‌పై హైకోర్టు స్పందించింది. కౌంటర్ దాఖలు చేయాలని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కార్యదర్శి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి, కమిషనర్, రాష్ట్ర వైద్య విధాన పరిషత్ కమిషనర్, డైరెక్టర్ అండ్ పబ్లిక్ హెల్త్, ప్రభుత్వ మానసిక వైద్యశాఖ సూపరింటిండెంట్‌కు నోటీసులిచ్చింది. మానసిక ఆరోగ్య సంరక్షణ చట్టం 2017 నిబంధనలను అమలు చేసేలా చర్యలు తీసుకోవాలనీ, ఎనిమిది లక్షల మంది మానసిక ఆరోగ్య బాధితుల్లో అత్యధికులు దళిత, బడుగు,బలహీన వర్గాలకు చెందిన వారేననీ, దేశవ్యాప్తంగా బాధితుల సంఖ్య 6 కోట్లకుపైనేనంటూ లాయర్ రాపోలు భాస్కర్ రాసిన లేఖను హైకోర్టు పిల్‌గా మార్చింది. చీఫ్ జస్టిస్ అలోక్ అరాథే ఆధ్వర్యంలోని డివిజన్ బెంచ్ ప్రభుత్వానికి నోటీసులిచ్చి విచారణను వాయిదా వేసింది.

స్మితా సబర్వాల్ వ్యాఖ్యలు సమంజసం కాదు

- ప్రొఫెసర్ కోదండరాం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

వికలాంగులు కొన్ని రకాల ఉద్యోగాలకు పనికి రారని ఐఏఎస్ అధికారి స్మితా సబర్వాల్ చేసిన వ్యాఖ్యలు సమంజసం కాదని టీజేఎస్ అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం ఖండించారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. వైకల్యం పేరుతో హక్కులను హరించడం సరి కాదని హితవు పలికారు. స్మితా సబర్వాల్ వ్యాఖ్యలను వెనక్కి తీసుకోకపోగా సమర్థించుకోవడం శోచనీయమని ఆవేదన వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఎవరూ ఇలాంటి వ్యాఖ్యలు చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలని కోరారు.

గురుగ్రామ్ కాల్ సెంటర్ కేసును ఛేధించిన సీబీఐ

- 43 మంది అరెస్టు



న్యూఢిల్లీ : కంప్యూటర్లలో సాంకేతిక సమస్యలను పరిష్కరిస్తామనే పేరుతో విదేశీయుల్ని మోసగించిన గురుగ్రామ్ కాల్ సెంటర్ కేసును సీబీఐ ఛేధించింది. 43 మంది అనుమానిత సైబర్ నేరస్థులను అరెస్టు చేసింది. ఈ వివరాలను సీబీఐ అధికారులు శుక్రవారం వెల్లడించారు. ఈ కేసు విచారణలో భాగంగా గురుగ్రామ్‌లోని డిఎల్ఎఫ్ సైబర్ సిటిలో ఉన్న ఇన్నోసెంట్ టెక్నాలజీ (ఒపిసి) ప్రైవేట్ లిమిటెడ్ కార్యాలయంపై సీబీఐ దాడులు నిర్వహించింది. ఈ సమయంలో విదేశీయుల్ని మోసం చేయడానికి ఉద్దేశించి లైవ్ కాల్స్ చేస్తున్న అనేక మంది ఏజెంట్లను సిబిఐ గుర్తించింది. ఢిల్లీ, గుర్గావ్, నోయిడాతో సహా ఏడు ప్రాంతాల్లో దాడులు చేసినట్లు సీబీఐ తెలిపింది. ఈ అంతర్జాతీ సైబర్ నేరాల కోసం ఉద్దేశించిన కేంద్రాలను గురుగ్రామ్‌లోని కాల్ సెంటర్ సమన్వయం చేస్తుందని తమ సోదాల్లో వెల్లడయిందని సీబీఐ అధికారులు తెలిపారు. ఈ సైబర్ నేరంలో బాధితుల్ని తమ కంప్యూటర్లలో హానికరమైన సాఫ్ట్‌వేర్లను డౌన్‌లోడ్ చేసుకునేలా ప్రేరేపించేవారని సీబీఐ పేర్కొంది. ఈ తరువాత బాధితుల కంప్యూటర్లలో సాంకేతిక సమస్యలు పరిష్కారం, నెట్‌వర్క్ పునరుద్దరణ కోసం వారి వద్ద నుంచి కాల్ సెంటర్ భారీ మొత్తంలో చెల్లింపులు వసూలు చేసేదని సీబీఐ తెలిపింది. ఈ స్కామ్ ద్వారా వివిధ దేశాల నుంచి వచ్చిన ఆదాయాన్ని హాంకాంగ్‌కు తరలించినట్లు వెల్లడైనట్లు తెలిపింది.

ఈ కేసు విచారణ కోసం ఇంటర్‌పోల్, ఎఫ్‌బీఐ వంటి సంస్థలతో సీబీఐ సంప్రదింపులు జరుపుతోంది.